సాక్షి 24|7


కామారెడ్డి

గురువారం 31-8-2017

మినీ FOCUS గంజాయ్ ఎక్స్‌ప్రెస్

- వివరాలు 11లో▸

గులాబీ సమితి!



రేపటినుంచి రైతు సమన్వయ సమితుల ఏర్పాటు

విధివిధానాలు ఖరారు కావడంతో రైతు సమన్వయ సమితుల ఏర్పాటు దిశగా వ్యవసాయ శాఖ అడుగులు వేస్తోంది. ఎమ్మెల్యేల పర్యవేక్షణలో కమిటీలు ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రక్రియ శుక్రవారం ప్రారంభం కానుంది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదంతో కమిటీలు ఖరారవుతాయి. అయితే ఎమ్మెల్యే పర్యవేక్షణలో కమిటీలు ఏర్పాటవుతుండడంతో టీఆర్‌ఎస్ నాయకులకే స్థానం దక్కుతుందని భావిస్తున్నారు. పలు పథకాలకు ఈ కమిటీలు కీలకం కానుండడంతో అధికార పార్టీ నేతలు ఆసక్తి చూపుతున్నారు.

- ఎమ్మెల్యేల పర్యవేక్షణలోనే కమిటీల ఎంపిక
- మంత్రి ఆమోదం తప్పనిసరి
- అధికార పార్టీ నాయకులకే చాన్స్!
- కమిటీ పదవులపై ఆసక్తి చూపుతున్న టీఆర్‌ఎస్ శ్రేణులు

సాక్షి, కామారెడ్డి:

వ్యవసాయ రంగంలో తెలంగాణ సర్కారు కొత్త ఒరవడికి శ్రీకారం చుడుతోంది. రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన సర్కారు.. ఆ దిశగా చర్యలు చేపట్టింది. గ్రామ , మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో సమితులను ఏర్పాటు చేయనున్నారు. శుక్రవారంనుంచి ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. సమన్వయ కమిటీల ఏర్పాటు వ్యవహారాన్ని స్థానిక ఎమ్మెల్యేలు

- మిగతా 2లో.. ▸

మండలాలు :	22
రెవెన్యూ గ్రామాలు :	473

గ్రామస్థాయి కమిటీలో

సభ్యుల సంఖ్య :	15
మహిళలకు రిజర్వ్ :	5

మండల స్థాయి కమిటీలో

సభ్యుల సంఖ్య :	24
మహిళలకు రిజర్వ్ :	08

జిల్లా స్థాయి కమిటీలో

సభ్యుల సంఖ్య :	24
మహిళలకు రిజర్వ్ :	08

సమితి స్వరూపం ఇలా...

రైతు సమన్వయ కమిటీలకు సంబంధించి ప్రభుత్వం విధివిధానాలను ప్రకటించింది. అన్ని స్థాయిలలో మూడో వంతు మహిళా రైతులకు అవకాశం కల్పించాల్సి ఉంటుంది. గ్రామ సమన్వయ కమిటీలో 15 మంది రైతులకు అవకాశం ఇస్తారు. ఇందులో ఒకరిని కన్వీనర్‌గా నియమిస్తారు. మండల, జిల్లా స్థాయి కమిటీలలో 24 మంది సభ్యులతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేస్తారు. జిల్లా కమిటీల ఏర్పాటు తర్వాత రాష్ట్ర సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తారు.

'ప్రక్షాళన'పై సమీక్ష!

- నేడు రాజధానిలో కలెక్టర్లతో సీఎం సమావేశం
- భూరికార్డుల ప్రక్షాళనపై సమీక్షించే అవకాశం
- పాల్గొననున్న కలెక్టర్లు, జేసీలు, ఆర్డీవోలు
- నివేదికలతో సిద్ధమైన అధికారులు

సాక్షి, కామారెడ్డి:

భూముల రికార్డులను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సమస్యలపై ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్షించనున్నారు. ఈ విషయమై గురువారం రాష్ట్ర రాజధానిలోని ప్రగతి భవన్‌లో కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో పాటు ఆర్డీవోలతో సమావేశం నిర్వహించనున్నారు. ఇప్పటికే భూముల రికార్డుల ప్రక్షాళన మొదలుపెట్టిన ప్రభుత్వం.. భూముల సమస్యలు తిరిగి తలెత్తకుండా చూడాలన్న ఉద్దేశంతో మరింత లోతుగా అధ్యయనం చేస్తోంది. అందులో భాగంగా భూములు, రెవెన్యూ రికార్డులు,

- మిగతా 2లో.. ▸

ఆరో తరగతి విద్యార్థిని ఆత్మహత్య

అచ్చంపేట గ్రామానికి చెందిన శెట్టి షాలిని(11) అనే ఆరో తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. అనారోగ్యంతో బలవన్మరణానికి పాల్పడిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా హోంవర్క్ చేయకపోవడంతో ఉపాధ్యాయుడు మందలించారని, ఇంట్లో సోదరుడు కొడుతున్నాడని పేర్కొంటూ రాసిన సూసైడ్ నోట్ సంఘటన స్థలంలో లభించింది.

- నిజాంసాగర్(జుక్కల్)

- వివరాలు మెయిన్‌లో▸

టెట్ టెన్షన్



- ప్రైవేట్ పాఠశాలల్లోనూ టెట్ తప్పనిసరి
- 2019 నుంచి అమలు
- కసరత్తు ప్రారంభించిన విద్యాశాఖ
- ఆందోళనలో 'ప్రైవేట్' ఉపాధ్యాయులు

టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్(టెట్)లో ఉత్తీర్ణులైతేనే డీఎస్సీకి అర్హులవుతారు. ఈ విషయం తెలిసిందే.. అయితే ప్రైవేట్ పాఠశాలల్లోనూ టెట్ ఉత్తీర్ణులైనవారినే ఉపాధ్యాయులుగా తీసుకోవాలని కేంద్రం నిబంధన తీసుకొస్తోంది. 2019 విద్యాసంవత్సరంనుంచి ఇది అమలులోకి రానుంది. దీంతో ప్రైవేట్ పాఠశాలల్లో సేవలందిస్తున్న టెట్ ఉత్తీర్ణులు కాని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు.

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి):

ఉపాధ్యాయ వృత్తిని చేపట్టేవారు తప్పనిసరిగా టెట్ ఉత్తీర్ణత సాధించి ఉండాలన్న నిబంధనను తీసుకువస్తుండడంతో ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులతోపాటు యాజమాన్యాల్లోనూ ఆందోళన మొదలైంది. చాలా పాఠశాలల్లో నిబంధనలకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేరు. అధికారిక లెక్కల ప్రకారమే జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో సగం మంది టెట్ క్వాలిఫై కాని వారే కావడం గమనార్హం. జిల్లాలో 192 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. ఇందులో వీటిలో 74 ఉన్నత పాఠశాలలు కాగా 118 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు. ఈ పాఠశాలల్లో సుమారు 82 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. కాగా 3,876 మంది

- మిగతా 2లో.. ▸

జిల్లాలో ప్రైవేటు పాఠశాలలు	విద్యార్థుల సంఖ్య	ఉపాధ్యాయుల సంఖ్య	టెట్ అర్హత సాధించినవారు
192	82 వేలు	3,876	1,952

టెట్ టెన్షన్

▶మొదటిపేజీ తరువాయి

ఉపాధ్యాయులుగా పనిచేస్తుండగా.. ఇందులో 1,952 మంది మాత్రమే టెట్ ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ నిబంధనలతో ప్రైవేట్ స్కూళ్ల టీచర్లు ఆందోళన చెందుతున్నారు. సర్కారు నిబంధన ప్రైవేట్ స్కూళ్ల మనుగడను దెబ్బతీసే విధంగా ఉందన్న ఆరోపణలూ వినిపిస్తున్నాయి.

2019 వరకు అవకాశం

ప్రైవేటు పాఠశాలల్లో బోధించేవారు టెట్ ఉత్తీర్ణులు కావాలన్న నిబంధన 2019 విద్యాసంవత్సరం నుంచి అమలు కానుంది. ప్రస్తుతం ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్నవారు ఆలోపు టెట్ అర్హత సాధించాల్సి ఉంటుంది.

మెరుగైన విద్య అందించేందుకే..

ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు సైతం ప్రభుత్వం టెట్ ఉత్తీర్ణతను తప్పనిసరి చేసింది. విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకే ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిబంధన అమలు చేయడానికి రెండేళ్ల గడువు వచ్చింది. – మదన్‌మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి

అనధికార అడ్మిషన్లు చెల్లవు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో అందించే వివిధ కోర్సుల్లో ఓయూ సెట్, లా సెట్, ఐసెట్, ఎడ్‌సెట్ ద్వారా వచ్చే అభ్యర్థులు మాత్రమే అర్హులని తెయూ అడ్మిషన్స్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పైన తెలిపిన కామన్ ఎంట్రెన్స్ టెస్టుల ద్వారా కాకుండా ఇతరత్రా నుంచి వచ్చేవారి అడ్మిషన్లు చెల్లవని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు సరైన పద్ధతిలోనే అడ్మిషన్లు పొందాలన్నారు.

‘ప్రక్షాళన’పై సమీక్ష!

▶మొదటిపేజీ తరువాయి

సమస్యలపై చర్చించనున్నారు. మొదట కలెక్టర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. జాయింట్ కలెక్టర్లు, ఆర్డీవోలను కూడా భాగస్వాములను చేయాలని భావించిన ప్రభుత్వం బుధవారం జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించింది. కలెక్టర్ సత్యనారాయణ భూములు, రెవెన్యూ రికార్డుల వివరాలతో కూడిన నివేదికను సిద్ధం చేసుకున్నారు. సీఎంతో సమావేశానికి కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ సత్తయ్య, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ ఆర్డీవోలు శ్రీను, దేవేందర్‌రెడ్డి, రాజేశ్వర్ హాజరుకానున్నారు.

గురువారం ఉదయం 11 గంటలకు ప్రగతిభవన్ వేదికగా సమావేశం జరుగనుంది. ప్రభుత్వం రైతులకు పంటలసాగు కోసం పెట్టుబడుల నిమిత్తం ఎకరాకు రూ. 4 వేల చొప్పున, ఖరీఫ్, రబీ పంటలకు కలిపి రూ. 8 వేలు అందించనుంది. వచ్చే ఏడాది నుంచి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. అయితే భూముల రికార్డులు అస్తవ్యస్తంగా ఉండడం వల్ల అర్హులకు బదులు అనర్హుల చేతికి డబ్బులు వెళ్లే అవకాశాలున్నాయి. దీనిని నివారించేందుకు ప్రభుత్వం భూముల రికార్డులను సరిచేసే ప్రయత్నం మొదలుపెట్టింది. చాలా చోట్ల ప్రభుత్వ భూములు, అసైన్డ్, అటవీ భూములు ఆక్రమణలకు గురయ్యాయి. రెవెన్యూ రికార్డుల్లో కూడా మార్పిడీలు జరిగాయి. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన రికార్డుల మార్పిడీ విషయంలో ప్రభుత్వం సీరియస్‌గానే వ్యవహరిస్తోంది. అందులో భాగంగా రికార్డులను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయడానికి నడుం బిగించింది. రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన జరిగితే భూముల లెక్కలు కొలిక్కి వస్తాయి. అందుకు అనుగుణంగా రైతులకు పెట్టుబడి సొమ్ము అందించడం, రుణాలు ఇవ్వడానికి మార్గం సులువు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

ఈ నేపథ్యంలో అధికారులతో మరింత లోతుగా చర్చించి పూర్తి స్థాయిలో రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం కలెక్టర్లు, జేసీలు, ఆర్డీవోలతో ఏర్పాటు చేసిన సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇదే సందర్భంలో రైతుల సమన్వయ సమితుల ఏర్పాటు, డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం, మిషన్ భగీరథ వంటి పథకాలపై కూడా సీఎం సమీక్షించే అవకాశం ఉందని తెలుస్తోంది.

వ్యవసాయశాఖ అధికారులతోనూ..

ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న రైతు సమన్వయ సమితులపై దిశానిర్దేశం చేయడానికిగాను గురువారం వ్యవసాయ శాఖ అధికారులకు కూడా సమావేశం ఏర్పాటు చేశారు. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వ్యవసాయ అధికారులతో జరిగే సమావేశంలో సీఎం కేసీఆర్ పాల్గొంటారు. రైతు సమన్వయ సమితుల ఏర్పాటు, వ్యవసాయ శాఖ అధికారులు పోషించాల్సిన పాత్ర, రైతులకు అందించే పెట్టుబడులు తదితర అంశాలపై అధికారులకు వివరిస్తారు. సమావేశంలో పాల్గొనడానికి జిల్లాకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలను సిద్ధం చేసుకున్నారు.

రేషన్ షాపుల్లో ఈ-పాస్ విధానం

రేషన్ పంపిణీ వ్యవస్థను ప్రక్షాళన చేసే దిశగా పౌరసరఫరాల శాఖ వేగంగా అడుగులు వేస్తోంది. అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ-పాస్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించిన అధికారులు.. అందుకు సన్నాహాలు చేస్తున్నారు. రేషన్ డీలర్ల కుటుంబ సభ్యుల వేలిముద్రలు సేకరించారు. అక్టోబర్‌నుంచి కొత్త విధానంలోనే సరుకులు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

- అక్టోబర్‌నుంచి అమలు
- డీలర్ల వేలిముద్రలు సేకరిస్తున్న అధికారులు
- 80 శాతం సేకరణ పూర్తి
- వచ్చేనెలలో రేషన్ డీలర్లకు శిక్షణ

కామారెడ్డి క్రైం(కామారెడ్డి): జిల్లాలో 577 రేషన్ దుకాణాలున్నాయి. ఆయా దుకాణాల పరిధిలో 2,46,280 కార్డులున్నాయి. లబ్ధిదారులకు ప్రతినెల 5,463 మెట్రిక్ టన్నుల బియ్యం, 3.24 లక్షల లీటర్ల కిరోసిన్ పంపిణీ చేస్తున్నారు. రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయని, డీలర్లు సమయపాలన పాటించడం లేదని, బినామీ పేర్లతో దుకాణాలు నిర్వహిస్తున్నారని ఆరోపణలున్నాయి. వీటికి చెక్ పెట్టేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నా.. అక్రమాలు ఆగడం లేదు. రేషన్ పంపిణీలో వ్యవస్థాగత లోపాలకు చెక్ పెట్టేందుకే ప్రభుత్వం ఈ-పాస్ మిషన్లను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. అక్టోబర్ నెలనుంచి ఈ విధానంలోనే సరుకులను పంపిణీ చేయనున్నారు.

వేలిముద్రలు సరిపోలితేనే..

రేషన్ డీలర్ల వేలిముద్రలు, ఆధార్ నంబర్లను ఇప్పటికే 80 శాతం సేకరించారు. మిగిలిన వారి వివరాలను నెలాఖరు వరకు సేకరించనున్నట్లు అధికారులు తెలిపారు. వినియోగదారుల వేలిముద్రలు ఆధార్ ద్వారా అనుసంధానమై ఉన్నాయి. ఈ పాస్ మిషన్లను ఏర్పాటు చేస్తే డీలర్ తప్పనిసరిగా దుకాణాన్ని వేళకు తెరవాల్సి ఉంటుంది. అంతేకాకుండా సరుకుల పంపిణీలో వినియోగదారుడితో పాటు డీలర్ వేలిముద్ర తప్పనిసరి. ఒకవేళ ఏదైనా సందర్భంలో డీలర్ అందుబాటులో లేనట్లయితే ఆ సమయంలో రేషన్ సరుకుల పంపిణీ నిలిచిపోకుండా ఉండేందుకు అతని కుటుంబ సభ్యుల వేలిముద్రలను సేకరిస్తున్నారు. డీలర్ స్థానంలో నమోదు చేసుకున్న వారు రేషన్ పంపిణీ కొనసాగించవచ్చు. ఈ విధానంలో బియ్యం పక్కదారి పట్టించేందుకు అవకాశం ఉండదని భావిస్తున్నారు. బినామీ పేర్లతో నడుస్తున్న రేషన్ దుకాణాలు తెలిసిపోతాయి. దీంతో పౌరసరఫరాల వ్యవస్థ బాగుపడుతుందని భావిస్తున్నారు.

త్వరలోనే పూర్తి చేస్తాం

అక్టోబర్ నుంచి నూతన విధానంలోనే సరుకులను పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. జిల్లాలోని డీలర్లకు త్వరలోనే ఈ-పాస్ మిషన్లను పంపిణీ చేస్తాం. ఈ విధానాన్ని అమలు చేయడానికి రేషన్‌డీలర్ల కుటుంబ సభ్యుల వేలి ముద్రలు తీసుకుంటున్నాం. ఇప్పటికే 80 శాతం పూర్తయ్యింది. త్వరలోనే అందరి వేలిముద్రలు సేకరిస్తాం.

– రమేశ్, జిల్లా పౌరసరఫరాల అధికారి

మిషన్‌తో అనుసంధానం

రేషన్ దుకాణాలకు కేటాయించే ఈ-పాస్ మిషన్‌తోనే సరుకులను తూకం వేసి మిషన్ అనుసంధానం చేసి ఉంటుంది. డీలర్ వేలిముద్రలు వేసి రేషన్ సరుకులను తూకం చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు అవుతుంది. ఈపాస్ యంత్రం, తూకం యంత్రం వేరువేరుగా ఉంటే అక్రమాలకు అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో ఒకే చోట అనుసంధానం చేశారు.

డీలర్లకు త్వరలో శిక్షణ

ఈ పాస్ యంత్రాల వినియోగం, సరుకుల పంపిణీపై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని రేషన్ డీలర్లు, రెవెన్యూ సిబ్బందికి పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో త్వరలో శిక్షణ ఇవ్వనున్నారు. డివిజన్ల వారీగా ఒకరోజు శిక్షణ ఇస్తారు. సెప్టెంబర్‌లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కామారెడ్డి జిల్లాలో శిక్షణ కార్యక్రమానికి పౌరసరఫరాలశాఖ కమిషన్ సీవీ ఆనంద్ హాజరవుతారని తెలిసింది.

గులాబీ ‘సమితి’!

▶మొదటిపేజీ తరువాయి

పర్యవేక్షించనుండగా, జిల్లాకు చెందిన మంత్రి ఆమోదముద్ర వేయనున్నారు. అయితే ప్రభుత్వం ఏర్పాటు చేసే ఈ సమన్వయ కమిటీల్లో అధికార పార్టీ కార్యకర్తలకే అవకాశం దక్కుతుందని భావిస్తున్నారు. వచ్చే ఖరీఫ్‌నుంచి రైతులకు ఎకరాకు రూ. 4 వేల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రైతు సమన్వయ సమితులకు ప్రాధాన్యత పెరిగింది.

జిల్లాలో 22 మండలాల పరిధిలో 473 రెవెన్యూ గ్రామాలున్నాయి. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే ఉన్నారు. అలాగే స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కూడా దాదాపు అన్ని మండలాల్లో ఆ పార్టీకి చెందిన వారే ఉండడంతో రైతు సమన్వయ కమిటీల ఏర్పాటులో గులాబీ ముద్ర పడనుంది. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆదర్శ రైతుల వ్యవస్థను తీసుకువచ్చింది. అప్పుడు అధికార పార్టీకి చెందిన వారినే నియమించారన్న ఆరోపణలు వచ్చాయి. దాదాపు ఇప్పుడు కూడా అదేరకంగా రైతు కమిటీలు ఉంటాయని భావిస్తున్నారు.

నియోజక వర్గాల్లో సమావేశాలు

రైతు సమన్వయ సమితులపై టీఆర్ఎస్ శ్రేణులకు అవగాహన కల్పించేందుకు ఆ పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాలను నిర్వహించారు. బుధవారం కామారెడ్డి జిల్లాలో కామారెడ్డి, బాన్సువాడ నియోజకవర్గాలలో కార్యకర్తల సమావేశాలు జరిగాయి. గ్రామ, మండల సమన్వయ సమితుల ఏర్పాటు గురించి కార్యకర్తలకు మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌లు అవగాహన కల్పించారు. సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతల గురించి వారు పార్టీ నేతలు, కార్యకర్తలకు వివరించారు. సమన్వయ కమిటీలన్నింటినీ నియమించుకోవడానికి ఓ రకంగా దిశానిర్దేశం చేశారని చెప్పుకోవచ్చు. గ్రామాల్లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు దాదాపు అధికార పార్టీలోనే కొనసాగుతున్నారు. రైతు సమన్వయ సమితులలోనూ పార్టీకి చెందిన వారినే నామినేట్ చేసుకోవడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసుకోవడానికి ఎమ్మెల్యేలు యత్నిస్తున్నారు.

టీఆర్ఎస్ శ్రేణుల్లో ఆసక్తి...

రాష్ట్ర ప్రభుత్వం రైతు సమన్వయ సమితులకు ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో టీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు కమిటీలపై ఉత్సాహంతో ఉన్నారు. రైతులకు పంటల సాగుకు అవసరమైన పెట్టుబడిని అందించడం, పండించిన పంట కొనుగోలు దాకా రైతు సమన్వయ కమిటీలే చూసుకోవాల్సి ఉంటుందన్న ముఖ్యమంత్రి మాటలతో పలువురు నాయకులు కమిటీల పదవులపై ఆశలు పెంచుకున్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో పదవులు పొందడానికి ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఎమ్మెల్యేల పర్యవేక్షణ, మంత్రి ఆమోదంతోనే రైతు సమన్వయ కమిటీలు ఏర్పాటు కానుండడంతో దాదాపు అన్ని కమిటీల్లోనూ టీఆర్ఎస్ నాయకులే ఉండే అవకాశాలున్నాయి.

సౌదీ నుంచి ఇంటికి చేరిన జిల్లావాసులు

మోర్తాడ్ (బాల్కొండ): నాలుగు నెలలుగా నరకయాతన అని 'సాక్షి' మెయిన్‌లో సోమవారం ప్రచురితమైన కథనానికి స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం సౌదీలో ఇరుక్కుపోయిన ముగ్గురు జిల్లావాసులను బుధవారం ఇంటికి చేర్చింది. సాక్షిలో వచ్చిన కథనానికి ఎంపీ కవిత స్పందించి ఎన్ఆర్ఐ మంత్రి కేటీఆర్, విదేశాంగ శాఖ ఉన్నతాధికారులను సంప్రదించి నిజామాబాద్ జిల్లావాసులు క్షేమంగా ఇంటికి చేరుకునేలా చేశారు. డిచ్‌పల్లి మండలం రాంపూర్‌కు చెందిన నడ్పి భూమన్న, ఇందల్వాయి మండలం మంగళ్‌పాండ్ తండాకు చెందిన బలరాం, ధర్పల్లి మండలం గోవింద్‌పల్లికి చెందిన బాల్‌రెడ్డిలు బుధవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. గల్ఫ్ తెలంగాణ కల్చరల్ అసోషియేషన్ సంస్థ అధికార ప్రతినిధి బసంత్‌రెడ్డి బాధితులను ఇళ్లకు చేర్పించారు. సాక్షిలో వచ్చిన కథనానికి స్పందన లభించడంతోనే బాధితులు ఇళ్లకు చేరుకున్నారని ఆయన పేర్కొన్నారు. సౌదీలో ఇంకా తెలంగాణకు చెందిన మరో 42 మంది అక్రమ కేసుల్లో ఇరుక్కుని ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారిని కూడా క్షేమంగా రప్పిస్తామన్నారు.

జిల్లాలో త్వరలో ఐటీ టవర్ ఏర్పాటు!

నిజామాబాద్‌బిజినెస్ (నిజామాబాద్‌అర్బన్):

జిల్లాలో త్వరలో ఐటీ టవర్ ఏర్పాటుకు కృషి చేస్తానని, జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు శాయశక్తుల పాటు పడుతానని ఎంపీ కల్వకుంట్ల కవిత తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్‌లో గల నిఖిల్‌సాయి హోటల్‌లో చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎంపీ మాట్లాడారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన విద్యుత్, స్థలాలను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. జిల్లాలో త్వరలోనే ఐదారు పరిశ్రమలను ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలతో చర్చిస్తున్నామన్నారు. రాష్ట్రాలకు రోడ్డు కనెక్టివిటీ సౌకర్యం బాగుందని, రూ.1200 కోట్ల వ్యయంతో రోడ్లను అభివృద్ధి పరిచినట్లు కవిత తెలిపారు. ఖమ్మంలో ఐటీ టవర్‌ను రూ.25 కోట్లతో నిర్మిస్తున్నారని, అదే తరహాలో నిజామాబాద్‌లోనూ రూ.25 కోట్లతో ఐటీ టవర్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగాలు లభిస్తాయని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌ను కోరినట్లు కవిత తెలిపారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ఐటీరంగ నిపుణులు ఎంవోయూ కుదుర్చుకునేందుకు ముందుకు రావాలని కోరారు. వ్యవసాయ అధారిత జిల్లా నిజామాబాద్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీని అభివృద్ధి చేయాలని ఆలోచన చేసి లక్కంపల్లిలో పెండింగ్‌లోని సెజ్ పనులకు కేంద్ర మంత్రి హరిసిమ్రత్ కౌర్ బాదల్‌తో ప్రారంభించిన విషయం గుర్తు చేశారు. పతంజలి సీఈవో బాలకృష్ణను కూడా సెజ్‌ను చూపించామన్నారు. రూ.100 కోట్లతో పతంజలి యూనిట్‌ను 200 ఎకరాల్లో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారన్నారు. జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు కోసం మద్దతు కూడగడుతున్నానమని, ప్రధానికి కూడా కలసిన విషయం తెలిసిందేనన్నారు. స్పైస్ పార్క్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 42 ఎకరాలను సేకరించిందన్నారు. రూరల్‌లో 800 ఎకరాల భూమిని ఏయిర్‌పోర్ట్ కోసం సేకరించారని, విమానయాన మంత్రిత్వ శాఖను సంప్రదిస్తే కాదని చెప్పారని ఎంపీ తెలిపారు. అక్కడే డ్రైపోర్టు ఏర్పాటు చేయాలని మంత్రిని కోరామన్నారు. దేశంలోనే నిజామాబాద్ పారిశ్రామికంగా నంబర్ వన్ కావాలనేది తమ లక్ష్యమన్నారు. నగర సర్వతోముఖాభివృద్ధికి మరో రూ. 200 కోట్లు కావాలని సీఎంను అడుగుతానని చెప్పారు. ఎమ్మెల్సీలు వీజీగౌడ్, డి.రాజేశ్వర్‌రావు, అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా, నగర మేయర్ ఆకుల సుజాత, చాంబర్ ఆఫ్ కామర్స్ కొత్త అధ్యక్షుడు శ్యాంసుందర్ అగర్వాల్, కార్యదర్శి రాజ్‌కుమార్ సుబేదార్, ఉపాధ్యక్షుడు వెంకటనర్సాగౌడ్, కోశాధికారి కమల్ కిషోర్ ఇనాని, జాయింట్ సెక్రెటరీ బి.గంగాధర్ రావు, వి.శ్రీనివాస్‌రావు, సభ్యులు, మాజీ అధ్యక్షుడు గురుప్రసాద్, సోమానీ, గౌతం, పలువురు వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.



మోపాల్ సొసైటీ వాణిజ్య సముదాయాల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎంపీ కవిత

- జిల్లా పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తా
- ఎంవోయూకు ముందుకు రావాలి
- పారిశ్రామికవేత్తలకు ఎంపీ కవిత పిలుపు

మహిళలకు '102' ప్రత్యేక వాహనం

మోపాల్(నిజామాబాద్ రూరల్): రాష్ట్రం అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని నిజామాబాద్ ఎంపీ కవిత అన్నారు. బుధవారం మండలంలోని సిర్‌పూర్‌లో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను ఆమె ప్రారంభించారు. సీఎం కేసీఆర్ బోళా శంకరుడని, సమస్యలను పరిష్కరించాలని వెళ్తే ఏదో సాకు చెప్పి వెనక్కి పంపించే అలవాటు లేదన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో రూ.వెయ్యి కోట్లతో గోదాములను నిర్మించేందుకు నిధులు కేటాయించారని ఎంపీ కవిత అన్నారు. గర్భిణులను నెలవారీ చికిత్సల కోసం ఆస్పత్రులకు తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా 102 వాహనాన్ని త్వరలో ప్రారంభించనున్నామన్నారు.

చారిత్రక ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా : ఎంపీ

నిజామాబాద్‌కల్చరల్(నిజామాబాద్‌అర్బన్): జిల్లా కేంద్రంలోని చారిత్రక శ్రీ నీలకంఠేశ్వరాలయం, ఖిల్లా ఆలయాలను రూ.నాలుగైదు కోట్లతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎంపీ కవిత తెలిపారు. జిల్లా కేంద్రంలోని శ్రీనీలకంఠేశ్వరాలయంలో ఆలయ నూతన ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవానికి ఆమె హాజరయ్యారు. ఎంపీ మాట్లాడుతూ గతంలో శ్రీనీలకంఠేశ్వరాలయం ఆక్రమణకు గురైందని, ఏమైనా ఇప్పుడు ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామన్నారు. ఇందూరు కంఠాభరణంగా రూపు దిద్దుకున్న ఈ ఆలయాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేయాలని నూతన పాలకవర్గానికి ఆమె సూచించారు. ఆధ్యాత్మికతను కలిగివున్న ఆలయ చైర్మెన్ కోవురు జగన్ ఆలయాన్ని అభివృద్ధి చేస్తారన్న విశ్వాసం తనకుందన్నారు. కార్తీక మాసంలో తాను శ్రీనీలకంఠేశ్వరాలయానికి వచ్చి శివార్చనలు చేస్తానన్నారు. అనంతరం ధర్మకర్తలు ఎంపీని ఘనంగా సన్మానించారు. టీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ ఎనుగందుల మురళి, కార్పొరేటర్‌లు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జిల్లా, పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, ఆలయ వైస్ చైర్మన్ గంగామణి, ధర్మకర్తలు ఈర్ల శేఖర్, సుభాష్ షాకాయ్, కమిషనర్ టి. సోమయ్య, ఆలయ ఈవో మహేందర్‌గౌడ్, నాయకులు రాజేంద్రప్రసాద్, అంబదాస్‌రావు ఉన్నారు.

నీలకంఠేశ్వరునికి అరకిలో వెండి విరాళం

నిజామాబాద్‌కల్చరల్(నిజామాబాద్‌అర్బన్): నగరానికి చెందిన చిదుర శ్రీనివాస్ నగరంలోని నీలకంఠేశ్వరునికి అరకిలో వెండి బహూకరించారు. బుధవారం నీలకంఠేశ్వరాయలంలో ఆలయ కమిటీ చైర్మన్ కె. జగన్‌కు అందజేశారు.

కలప రవాణా చేస్తున్న లారీ సీజ్



అటవీ అధికారులు సీజ్ చేసిన కలప లారీ

ఎల్లారెడ్డి: అక్రమంగా కలపను రవాణా చేస్తున్న లారీని సీజ్ చేసి అటవీశాఖ కార్యాలయానికి తరలించినట్లు ఎల్లారెడ్డి ఫారెస్ట్ రేంజ్ అధికారి రాధాకిషన్ బుధవారం తెలిపారు. మంగళవారం రాత్రి నాగిరెడ్డిపేట మండలం జలాల్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న కలప లారీని అటవీశాఖ సిబ్బంది ఓంకార్, వేణుమాధవ్, బేస్ క్యాంపు సిబ్బంది పట్టుకుని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

ఎంపీటీసీ సభ్యుడిపై ఫిర్యాదు

వేల్పూర్: మండలంలోని పడగల్ గ్రామ ఎంపీటీసీ సభ్యుడు వెల్మల హన్మంత్‌రావు దాడి చేశాడని అదే గ్రామానికి చెందిన మాడవేడి సత్యగంగు అనే మహిళ ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ ఆర్.కృష్ణ తెలిపారు. ఎంపీటీసీ 23 ఏళ్ల కింద తనకు ఇంటిస్థలం ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకొని ఇవ్వలేదన్నారు. దానిపై ప్రజా భవనంలో బుధవారం మాట్లాడుకుందామని చెప్పగా వెళ్లానని, దాంతో ఎంపీటీసీ, అతడి కొడుకు విక్రమ్ కలిసి దాడి చేసినట్లు ఫిర్యాదులో తెలిపినట్లు ఎస్‌ఐ వివరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

స్వగ్రామానికి చేరిన మృత దేహం

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): బతుకు దెరువుకు దుబాయ్ పోయిన నెల క్రితం కొడుకు మృతి చెంది, శవం మంగళవారం రాత్రి స్వగ్రామానికి చేరుకుంది. దీంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మండలంలోని వెల్లుట్లకు చెందిన నర్వ అశోక్(27) ఏడాది క్రితం దుబాయ్‌కు వెళ్లాడని, అక్కడ ఆర్థిక పరిస్థితులు బాగా లేక గత నెల 31న తాను నివసిస్తున్న గదిలోనే ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా గ్రామంలో విశాదఛాయలు నెలకొన్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కలిచి వేశాయి. అశోక్ మృతిపై ఎంపీపీ నక్క గంగాధర్ తదితరులు సంతాపం తెలిపారు. అంత్యక్రియలను బుధవారం నిర్వహించారు.



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

మొక్కజొన్న పంట ధ్వంసం

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని ఒంటర్‌పల్లి, ఒంటర్‌పల్లితండా, సురాయిపల్లితండా శివారులో మంగళవారం రాత్రి అడవి పందులు మొక్కజొన్న పంటను ధ్వంసం చేసినట్లు రైతులు తెలిపారు. ఆయా తండాలకు చెందిన బన్సీ, గణేష్, గంగాధర్, వస్రాంకు చెందిన మొక్కజొన్న పంటలో అడవి పందులు రాత్రి వేళలో గుంపులుగా వచ్చి పంటలపై దాడి చేసి నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు ఆరుకాలం శ్రమించి పండించిన పంట చేతికందే సమయంలో అడవి పందులు స్వైర విహారం చేసి నాశనం చేస్తున్నాయన్నారు. వేలాదిగా నష్టం వాటిల్లుతుందని రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించి పంటలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు.



అడవి పందులు ధ్వంసం చేసిన పంట

విద్యుదాఘాతంతో రైతు మృతి

రామారెడ్డి(ఎల్లారెడ్డి): విద్యుదాఘాతానికి గురై ఓ రైతు మృత్యువాతపడ్డాడు. ఈ ఘటన రామారెడ్డి మండలం సింగరాయిపల్లిలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ వినయ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సింగరాయిపల్లికి చెందిన తోట కిష్టయ్య(55) మంగళవారం రాత్రి పొలానికి నీరు పారించేందుకు వెళ్లాడు. బుధవారం ఉదయం వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా.. విగతజీవియై కనిపించాడు. మోటారుకు విద్యుత్ సరఫరా చేసే వైరు తగలడంతో విద్యుదాఘాతానికి గురై మరణించి ఉంటాడని భావిస్తున్నారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. కుంటుబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని ఎస్‌ఐ తెలిపారు.



కిష్టయ్య మృతదేహం

పంట కాలువలో పడి రైతు మృతి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని చీనూర్ గ్రామానికి చెందిన గంపల సాయిలు(32) అనే రైతు బుధవారం ప్రమాదవశాత్తు పంట కాలువలో పడి మృతిచెందాడు. సాయిలుకు మండలంలోని మాల్తుమ్మెద గ్రామ శివారులో కొంత భూమి ఉంది. దానిలో వ్యవసాయ పనులు చేసేందుకు వెళ్తుండగా కాలు జారి పక్కనే ఉన్న పంట కాలువలో పడిపోయాడు. దీంతో ఊపిరాడక అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య ఈరమణి, కొడుకు అరవింద్, కూతుళ్లు పల్లవి, గట్టవ్వ ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ నర్సయ్య తెలిపారు.



సాయిలు మృతదేహం

చికిత్స పొందుతూ మహిళ..

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం పడి ఉన్న గుర్తు తెలియని మహిళ బుధవారం నిజామాబాద్‌లో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ముప్కాల్ ఏఎస్‌ఐ ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రెండు రోజుల క్రితం ముప్కాల్‌లోని గాంధీ విగ్రహం వద్ద సుమారు 40–45 ఏళ్ల మహిళ స్పృహ తప్పి పడిపోయి ఉండటంతో స్థానికులు 108కు ఫోన్ చేసి నిజామాబాద్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వాహనం ఢీకొని గేదె..

పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం వద్ద బుధవారం ఉదయం గుర్తు తెలియని వాహనం ఢీకొని గేదె మృతి చెందింది. ఈ గేదె మండల కేంద్రానికి చెందిన గోడకాడి లాలయ్య రైతుకు చెందిందని స్థానికులు గుర్తించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గేదె విలువ రూ.60 వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గేదె

వాతావరణం

రానున్న 24 గంటల్లో సౌరాష్ట్ర, కచ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర పశ్చిమ బెంగాల్, పశ్చిమ తీర ప్రాంతాల్లో మధ్యస్థం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో మిగిలిన ప్రాంతాల్లో, జార్ఖండ్, బిహార్, ఉత్తర ప్రదేశ్ పర్వతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో, ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణా, పంజాబ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయి.

గుంటూరు / నిజామాబాద్ వాతావరణం
వాతావరణం
గరిష్ఠం కనిష్ఠం
34.8/24.0

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.5	27.6
కోల్‌కతా	35.2	26.0
బెంగళూరు	28.5	31.1
ముంబై	30.5	23.1
చెన్నై	36.1	25.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.8/27.0	కాకినాడ	33.8/24.0
ఒంగోలు	36.6/26.0	ఖమ్మం	33.0/20.0
చిత్తూరు	36.5/26.0	విశాఖపట్నం	32.7/24.6
తిరుపతి	36.5/26.0	శ్రీకాకుళం	32.6/26.5
అనంతపురం	35.0/25.0	విజయనగరం	32.6/26.5
విజయవాడ	35.0/24.6	నల్లగొండ	32.6/24.0
కడప	34.8/26.0	ఆదిలాబాద్	32.6/21.0
గుంటూరు	34.8/24.0	హైదరాబాద్	32.0/22.3
కర్నూలు	34.6/25.0	రంగారెడ్డి	32.0/22.3
కరీంనగర్	34.2/25.2	నిజామాబాద్	31.9/24.0
ఏలూరు	34.0/25.6	మెదక్	31.7/21.6
రాజమండ్రి	34.0/25.6	వరంగల్	31.6/24.5
తాడేపల్లిగూడెం	34.0/25.6	మహబూబ్‌నగర్	31.4/23.0

బుల్లితెర


www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతీ వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు



మూవీస్ నౌ
ఉ.08.20 స్పిసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ




హెచ్‌బీవో
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐపీ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్



సోనీ పిక్స్
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



మా మూవీస్
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



జీ సినిమా
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

జిల్లా అధికారుల పేర్లు, ఫోన్ నెంబర్లు

శాఖ పేరు	అధికారి పేరు		ఫోన్ నెంబర్
జిల్లా రెవెన్యూ కార్యాలయం	రమేష్	(డీఆర్వో)	9491036911
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ	వెంకట్	(డీఎంఅండ్‌హెచ్)	9849902469
జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ	వెంకటేశ్వర్లు	(డీఆర్‌డీఓ)	7095510001
గృహ నిర్మాణ శాఖ	చైతన్య కుమార్	(పీడీ)	7799721162
మహిళా, శిశు సంక్షేమ శాఖ	స్రవంతి	(పీడీ)	9440814550
జాతీయ బాల కార్మిక నిర్మూలన సంస్థ	సుధాకర్	(పీడీ)	8790144111
జిల్లా బాలల సంరక్షణ విభాగం	చైతన్య కుమార్	(డీసీపీఓ)	8332984789
జిల్లా కార్మిక శాఖ	చతుర్వేది	(డీసీఎల్)	9492555343
ఎస్సీ సంక్షేమ శాఖ	మోహన్‌రెడ్డి	(డీఎస్‌డబ్ల్యూఓ)	9849903697
బీసీ, ఎస్టీ సంక్షేమ శాఖ	విమలాదేవి	(డీబీసీడబ్ల్యూఓ)	9492207072
జిల్లా ట్రెజరీ శాఖ	సదాశివ్	(డీడీ)	7995569780
జిల్లా పౌరసరఫరాల శాఖ	కృష్ణ ప్రసాద్	(డీఎస్ఓ)	8008301506
పౌర సరఫరాల కార్పొరేషన్	హరికృష్ణ	(డీఎం)	7995050768
ఎస్సీ కార్పొరేషన్	రమేష్	(ఈడీ)	7989780801
జిల్లా పరిషత్	గోవింద్	(సీఈఓ)	9849900106
జిల్లా విద్య శాఖ	రాజేష్	(డీఈఓ)	9849909118
జిల్లా పంచాయతీ శాఖ	కృష్ణమూర్తి	(డీపీఓ)	9849900112
ఇరిగేషన్ శాఖ	గంగాధర్	(ఎస్ఈ)	9701375980
ముఖ్య ప్రణాళిక శాఖ	రాములు	(సీపీఓ)	9849901395
పశుసంవర్ధక శాఖ	ఎల్లన్న	(జేడీ)	9989997573
ఉద్యాన శాఖ	సునంద రాణి	(డీడీ)	8374449878
జిల్లా మార్కెటింగ్ శాఖ	రియాజ్		7330733145
మైనింగ్ శాఖ	సత్యనారాయణ	(ఏడీ)	9440817741
జిల్లా మత్స్య శాఖ	మహిపాల్	(ఎఫ్ఏఓ)	9440814759
మిషన్ భగీరథ శాఖ	చక్రవర్తి	(ఎస్ఈ)	9100122211
గ్రామీణా నీటి సరఫరా శాఖ	శ్రీనివాస్ రెడ్డి	(ఎస్ఈ)	9100122209
పంచాయత్ రాజ్ శాఖ	ప్రేమ్ కుమార్	(ఎస్ఈ)	9949992188
జిల్లా వ్యవసాయ శాఖ	వాజీద్ హుస్సేన్	(డీఏఓ)	7288894567
విద్యుత్ శాఖ	ప్రభాకర్	(ఎస్ఈ)	9440811579
ఆర్‌టీసీ	కె.ఎస్. ఖాన్	(ఆర్ఎం)	9959226011
జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం	రమేష్	(రిజిస్ట్రార్)	9908195526
జిల్లా క్రీడల శాఖ	ముత్తెన్న	(డీఎస్‌డీఓ)	9701177144
ల్యాండ్ అండ్ సర్వే శాఖ	కిషన్‌రావు	(ఏడీ)	9440370094
జిల్లా మలేరియ శాఖ	వెంకట్		9849902469
ఫారెస్టు శాఖ	ప్రసాద్	(డీఎఫ్ఓ)	9440810117
జిల్లా అగ్నిమాపక శాఖ	మధుసూదన్	(డీఎఫ్ఓ)	9949991082
రాజీవ్ విద్యా మిషన్	రాజేష్	(పీఓ)	9849909118
జిల్లా ఇంటర్ విద్య శాఖ	ఒడ్డెన్న	(ఆర్ఐఓ)	9848309005
రోడ్లు,భవనాల శాఖ	మధుసూదన్ రెడ్డి	(ఎస్ఈ)	9440818037
ఎక్సైజ్ శాఖ	గంగారాం	(సూపరింటెండెంట్)	9440902726
జిల్లా పౌర సంబంధాల శాఖ	మూర్తుజా	(డీడీఆర్ఓ)	9490140565
ఈ-డిస్ట్రిక్ మేనేజర్	కార్తీక్		9542416343
మీ- సేవల అధికారి	రమణ్‌రెడ్డి		9848959595
మైనారిటీ సంక్షేమ శాఖ	కిషన్	(ఈడీ)	8331043661
యువజన సంక్షేమ శాఖ	ముత్తెన్న		9701177144
సైనిక సంక్షేమ శాఖ	శ్రీనివాస్		9133355851
నెహ్రూ యువ కేంద్రం	రాంచందర్‌రావు		9440743710
జిల్లా పరిశ్రమల శాఖ	శాంతి కుమార్	(జీఎం)	9133105666

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు..

దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు


సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా- హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు

అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు
శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....

గదుల కొరకు 08752–255503
ఈవో కార్యాలయం 255550
కార్యనిర్వహణాధికారి 255903
రైల్వేస్టేషన్ 255504
పోలీస్ స్టేషన్ 255120
వైశ్యసత్రం 255521
బ్రాహ్మణ సత్రం 255522



భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

వృషభం: శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



మిథునం: చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

సింహం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

కన్య: కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

తుల: పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

వృశ్చికం: కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

ధనుస్సు: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మకరం: శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

కుంభం: పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

మీనం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు



దోమకొండ: మండల కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద ఇటీవల బీఎస్ఎన్ఎల్ సిబ్బంది గుంత తీసి, అలాగే వదిలేశారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గుంతను వెంటనే పూడ్చి వేయాలని వారు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 94942 60200

ఉద్యోగ భద్రత కల్పించాలి

కామారెడ్డి రూరల్:

డిమాండ్ల సాధన కోసం మండల సమాఖ్య సిబ్బంది చేపట్టిన సమ్మె బుధవారం 15వ రోజుకు చేరింది. సిబ్బంది బుధవారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. మోకాళ్లపై నిలబడి, గుంజీలు తీస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సమ్మెకు 22 మండల సమాఖ్యల అధ్యక్షురాళ్లు పూర్తి మద్దతు తెలిపారు. న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.18,500 చెల్లించాలని, హెచ్ఆర్ పాలసీ కల్పించాలని, ఆరోగ్య బీమా కల్పించాలని వారు కోరారు. మండల సమాఖ్య సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, లత, అనిల, స్వాతి, రమ, నవనీత, స్వరూప, రాజేందర్, నరేశ్, రమేశ్, దత్తు, వెంకట్‌రెడ్డి, నర్సింహులు, స్వామి, రాజారాం, బాల్‌చంద్రం, రాము తదితరులు పాల్గొన్నారు.



మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న మండల సమాఖ్య సిబ్బంది

అయ్యప్ప ఆలయంలో అన్నదానం



కామారెడ్డి క్రైం: అయ్యప్ప దేవాలయంలో బుధవారం పేదలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి బుధవారం 12 గంటలకు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్షుడు చీల ప్రభాకర్ తెలిపారు. కమిటీ సభ్యులు ముప్పారపు ఆనంద్, నూకల ఉదయ్, కుంభాల రవి, శ్రీనివాస్, యాదశంకర్, నక్క శ్రీనివాస్, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయి వ్రతం

భిక్కనూరు: మండల కేంద్రంలో బుధవారం సాయి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. సామల భరత్‌కుమార్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో సాయి భజన మండలి ఆధ్వర్యంలో భజన చేశారు. భక్తులు ఆలపించిన గీతాలు అలరించాయి.

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి

మాచారెడ్డి: మండలంలోని యెల్పుగొండలో పోలీసులు మంగళవారం రాత్రి పల్లె నిద్ర చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో ఎస్సై నరేశ్ మాట్లాడుతూ.. వినాయక నవరాత్రులతో పాటు బక్రీద్ పర్వదినాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. గణేశ్ మండపాల నిర్వాహకులు నిమజ్జనం సందర్భంగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మద్యం సేవించడంతో పాటు డీజేలు పెట్టి స్థానికులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. సర్పంచ్ నర్సింహులు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై

న్యూస్ బాక్స్

రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి



మాట్లాడుతున్న వీడీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి

భిక్కనూరు: రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని రామేశ్వర్‌పల్లి గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కళ్ల నర్సారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పోచమ్మ ఆలయం వద్ద జరిగిన వీడీసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, శాసనమండలి విపక్ష నేత షబ్బీర్ అలీ ఎంతగానో సహకరిస్తున్నారని తెలిపారు. దాతల సహకారంతో రూ.15 లక్షలతో గ్రామ దేవతల ఆలయాలను నిర్మించామని, రానున్న రోజుల్లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. వీడీసీ ఉపాధ్యక్షులు పెద్దోళ్ల రమేశ్‌రెడ్డి, ఏలేటి రమేశ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగార్తి మధుసూధన్‌రెడ్డి, కోషాధికారి లక్ష్మారెడ్డి, సహాయ కార్యదర్శులు రాజిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎక్‌నాథ్, సలహాదారులు సాయిరెడ్డి, అమర్‌సేనారెడ్డి, భూపతిరెడ్డి, సిద్ధరాములు, రమేశ్ పాల్గొన్నారు.

చదువుకున్న వయోజనులకు సత్కారం



మాట్లాడుతున్న చంద్రశేఖర్

దోమకొండ: చదువుకున్న వయోజనులను అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం రోజున సన్మానించాలని మండల సాక్షరభారత్ కో–ఆర్డినేటర్ చంద్రశేఖర్ సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ కో–ఆర్డినేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వయోజన విద్య గురించి గ్రామాల్లో అవగాహన కల్పించాలని వారికి సూచించారు. గ్రామ కో–ఆర్డినేటర్లు లత, శంకర్, శ్రీనివాస్, భార్గవి, జమున, రాణి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

బస్టాండ్‌లో టాయిలెట్లు అందుబాటులోకి తేవాలి



దోమకొండ: మండల కేంద్రంలోని బస్టాండ్‌లో టాయిలెట్లు అందుబాటులో లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం. బస్సుల కోసం వేచి చూస్తున్న వారు మూత్రశాలలు లేక ముఖ్యంగా మహిళలు చాలా అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి టాయిలెట్లను అందుబాటులోకి తీసుకు రావాలి.

– జొన్నల రవి, దోమకొండ

కామారెడ్డి ఆర్ఐగా నవీన్



కామారెడ్డి రూరల్: కామారెడ్డి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా ముస్త్యాల నవీన్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన దేవునిపల్లి వీఆర్వోగా పని చేశారు. పదోన్నతిపై ఆయన కామారెడ్డి ఆర్ఐగా నియమితులయ్యారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

పప్పు దినుసులు పండించాలి

మాచారెడ్డి: రైతులు పప్పు దినుసులను అధికంగా పండించాలని ఏడీఏ మహేశ్వరి సూచించారు. బుధవారం మండలంలోని రత్నగిరిపల్లిలో పెసర పంటను ఆమె పరిశీలించారు. పప్పు దినుసుల దిగుబడి రోజురోజుకు తగ్గిపోతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులు పప్పు దినుసులను ఎక్కువగా సాగు చేయాలని సూచించారు. ఏఈవోలు లావణ్య, సురేశ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



రత్నగిరిపల్లిలో పెసర పంటను పరిశీలిస్తున్న ఏడీఏ

నేడు జామతోట వేలం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తుమ్మెద ఉద్యాన్షక్షేత్రంలోని జామ, ఉసిరి తోటలకు గురువారం వేలంపాట నిర్వహించనున్నట్లు హెచ్‌వో మురళి తెలిపారు. ఆసక్తిగలవారు వేలంపాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

దళారులను ఆశ్రయించొద్దు

- రవాణా శాఖ సేవలను పారదర్శకంగా నిర్వహించాలి
- డీటీసీ వెంకటేశ్వర్ రెడ్డి


మొక్కకు నీళ్లు పోస్తున్న వెంకటేశ్వర్ రెడ్డి

బోధన్: వినియోగదారులు రవాణా శాఖలో సేవల కోసం దళారులను ఆశ్రయించవద్దని నిజామాబాద్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ కాలనీలోగల ఆర్టీఏ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రికార్డులను పరిశీలించి, వాహనాల రిజిస్ట్రేషన్లు, లైసెన్స్‌లు సేవలను వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్టీఏ కార్యాలయాల్లో రవాణా శాఖ సేవలను పారదర్శకంగా నిర్వహించాలని పేర్కొన్నారు. దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ఆన్‌లైన్ సేవలను నిర్వహిస్తున్నామని, ప్రజలు వాహనాల రిజిస్ట్రేషన్, లైసెన్స్‌లు తదితర సేవల కోసం ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేయాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు వాహనాలను నడిపేటప్పుడు సంబంధిత పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనంతరం కార్యాలయం ఆవరణంలో ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో బోధన్ ఎంవీఐ రాజు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఎంవీఐ శివలింగం, ఆర్టీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

73 ప్రైవేట్ పాఠశాలలకు నోటీసులు

నిజామాబాద్ అర్బన్: నగరంలోని 73 ప్రైవేట్ పాఠశాలలకు ఎంఈవో రాజగంగారెడ్డి బుధవారం నోటీసులు జారీ చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు నెల రోజుల కిందట సంబంధిత పాఠశాలల్లో బీసీ విద్యార్థులు, బీసీ టీచర్ల వివరాలను అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ ఇప్పటి వరకు ప్రైవేట్ పాఠశాలలు ఎంఈవో ఆదేశాలను పట్టించుకోలేదు. 73 పాఠశాలలు స్పందించలేదని, అందుకు పాఠశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని తెలిపారు. తదనంతరం పాఠశాలలపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యాశాఖ ఆదేశానుసారం సంబంధిత పాఠశాలల్లో బీసీ విద్యార్థులు, బీసీ టీచర్ల వివరాలను సవివరంగా అందించాలన్నారు. నోటీసుల అనంతరం స్పందించకుంటే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇదివరకే ఆదేశాలకు స్పందించని పాఠశాలలపై ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. గతంలోను విద్యార్థుల ఆధార్ కార్డుల అనుసంధానంలో ప్రైవేట్ పాఠశాలలు మూడు సార్లు నిర్లక్ష్యవైఖరి అవలంబించాయి. దీనికి జిల్లా విద్యాశాఖ నోటీసులు అందజేసింది. ప్రస్తుతం బీసీ విద్యార్థుల వివరాలు అందించడంలో మళ్లీ ఇదే ధోరణి అవలంబిస్తోంది. దీంతో అధికారులు ప్రైవేట్ పాఠశాలలపై మండిపడుతున్నారు.

అర్చరీ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక


దోమకొండ: అర్చరీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు


ఎడపల్లి: ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

దోమకొండ(కామారెడ్డి): మండల కేంద్రంలోని గడీకోటలో బుధవారం ఉమ్మడి జిల్లా అర్చరీ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు ఎస్‌జీఎఫ్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి వెంకన్న, నిజామాబాద్ జిల్లా కార్యదర్శి శ్రీపవన్‌లు తెలిపారు. ఇండియా రౌండ్ అండర్–14లో బాలికల విభాగంలో రోషిణి, నందిని, బాలుర విభాగంలో నవీన్‌కుమార్, సుప్రీత్‌దాస్, నవీన్, నితేష్‌గౌడ్ ఎంపికయ్యారు. అండర్–17 బాలికల వి భాగంలో భవాని, నిఖిత, శివాని, బాలుర విభాగంలో రాకేష్, అర విండ్ ఎంపికయ్యారు. అండర్–19 బాలికల విభాగంలో బి. అఖిల, రికర్వు రౌండ్‌లో సింధూజ, నిఖిత, ఐశ్వర్య ఎంపికయ్యారు. వీరిని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శులు వెంకన్న, శ్రీపవన్, అధికారులు సన్మానించారు.

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ జూడో పోటీలకు..

ఎడపల్లి(బోధన్): మండలంలోని ఠాణాకలాన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జూనియర్ జూడో స్టేట్ లెవల్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యారు. కరీంనగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ జూడో పోటీలో వీరు పాల్గొననున్నారు. పాఠశాలకు చెందిన మౌనిక, దివ్య, హారిక, శివకుమార్, కరుణాకర్‌లు విద్యార్థులతో ఈ పోటీలు పాల్గొననున్నట్లు పీఈటీ అనిత తెలిపారు.

ఖేల్

జూడో పోటీలకు క్రీడాకారుల ఎంపిక


పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

నందిపేట్(ఆర్మూర్): స్థానిక గీతా కాన్వెంట్ పాఠశాల ప్రాంగణంలో బుధవారం రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ (10 నుంచి 15ఏళ్లలోపు) జూడో పోటీలకు బాలబాలికల జిల్లా జట్లను ఎంపిక చేశారు. జిల్లా జూడో అసోసియేషన్ కార్యదర్శి ఆధ్వర్యంలో ఎంపికలు నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులు కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో సెప్టెంబర్ 1, 2, 3వ తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారు.

ఎంపికైన క్రీడాకారులు:

బాలికల జట్టు: వైష్ణవి, ముక్తావల్లి, మైత్రి, కీర్తి, రిచా, దీక్షిత, రక్షిత, పూజిత, దీపిక, కవిత, సాత్విక, నాజియా(గీతా కాన్వెంట్ స్కూల్, నందిపేట్), తనుశ్రీ, సుదీక్ష, వైష్ణవి, కావ్య, ఆర్తి, రుచిత (రవి పబ్లిక్ స్కూల్, నిజామాబాద్), మౌనిక, హారిక, కరుణ, దివ్య(జెడ్పీహెచ్‌ఎస్, ఠాణా కలాన్), మల్లీశ్వరి, ప్రజ్ఞ, ఖుషి (నియో లిటిల్ ఫ్లవర్, నందిపేట్) ఎంపికయ్యారు.

బాలుర జట్టు: ముకుల్, కౌశిక్, శివకుమార్, నితిన్, ఇస్మాయిల్ (గీతా హై స్కూల్, నందిపేట్), సాయి తన్వేష్, దౌలత్‌రామ్, గోపిచందు (జ్యోతి బాపులే స్కూల్, నూత్‌పల్లి), ప్రజ్వాల్, రాకేశ్, శ్రీ కాంత్, చందు, మధు, కళ్యాణ్, మనోహర్, శ్రావణ్, మారుతి, విశ్వంత్ (రవి పబ్లిక్ స్కూల్, నిజామాబాద్), శివకుమార్ (ఠాణాకలాన్), సుశ్రీత్, సాయిచరణ్ (జెడ్పీహెచ్, బాద్గుణ)ను ఎంపిక చేశారు.

జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

పెర్కిట్(ఆర్మూర్): మండలంలోని పెర్కిట్ శ్రీ భూపతి హైస్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో రాణించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సుందర్ బుధవారం తెలిపారు. రూరల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25 నుంచి 27 వరకు బెంగుళూర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాఠశాలకు చెందిన చంద్ర భూపతి, రాహుల్ పాల్గొన్నట్లు ఆయన వెల్లడించారు.

నేడు చెస్, తైక్వాండో పోటీలు

కామారెడ్డి అర్బన్: ఈనెల 31వ తేదీన నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల చెస్, తైక్వాండో టోర్నీ కమ్ సెలక్షన్స్ నిజామాబాద్ నిర్వహించనున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రెండు జిల్లాల కార్యదర్శులు పి.వెంకట్, పవన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెస్‌పోటీలు అండర్–14, అండర్–17 నిజామాబాద్ బాలభవన్‌లో, తైక్వాండో అండర్– 14, అండర్ –17లకు నిజామాబాద్ శ్రీ చంద్ర పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా నుంచి పాల్గొనే వారు చెస్ పోటీలకు ప్రతి పాఠశాల నుంచి ఇద్దరిని మాత్రమే పంపాల్సి ఉంటుందని, సొంతగా చెస్ బోర్డును వెంట తీసుకుపోవాలని సూచించారు. బోనోఫైడ్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలన్నారు. ఉదయం 10 గంటలకు రిపోర్టు చేయాలన్నారు.

లైటింగ్ ఏర్పాట్లు పూర్తి చేయించండి

- సబ్ కలెక్టర్ సిక్తా పట్నాయక్


అధికారులతో మాట్లాడుతున్న సిక్తా

రెంజల్(బోధన్): కందకుర్తి పుష్కర క్షేత్రంలో లైటింగ్ ఏర్పాట్లను పూర్తి చేయించాలని బోధన్ సబ్ కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మండలంలోని కందకుర్తి గోదావరి నదిలో నిమజ్జన రూట్ మ్యాప్‌ను బుధవారం ఆమె పరిశీలించారు. ఘాట్లపై ఉన్న చెత్తను తొలగించాలని, గజ ఈతగాళ్లు ఏర్పాటు చేయించాలని తహసీల్దార్ వినయ్‌సాగర్‌కు సూచించారు. కందకుర్తి గ్రామం నుంచి పుష్కరక్షేత్రం వరకు లైటింగ్ సదుపాయం కల్పించాలని ఆదేశించారు. బైపాస్ రోడ్డు ద్వారా వినాయక విగ్రహాలను తరలించుకునేలా చర్యలు తీసుకునాలని సూచించారు. గోదావరి నదిలో వరద నీటి ప్రవాహం అధికంగా ఉన్నందున రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్సై ప్రభాకర్, సర్పంచ్ యాదవరావు పాల్గొన్నారు.

కామన్ ఎగ్జామినేషన్ ఫీజు చెల్లించాలి

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి): జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు సెప్టెంబర్ 12లోగా డిస్ట్రిక్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు పరీక్ష ఫీజును చెల్లించాలని జిల్లా విద్యాశాఖాధికారి మదన్‌మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ 9, 10 తరగతులకు రూ.60, ప్రైవేట్ పాఠశాలలు 6 నుంచి 8వ తరగతి వరకు రూ.60, అలాగే తొమ్మిది, పది తరగతులకు రూ.80ల చొప్పున చెల్లించాలన్నారు. డీ సెక్రటరీ, డీసీఈబీ కామారెడ్డి పేర డీడీతీసి విద్యార్థుల వివరాలతో డీఈఓ కార్యాలయంలో అందజేయాలన్నారు.

రైతు సంక్షేమం కోసమే కమిటీలు

- గ్రామ రైతు సమన్వయ కమిటీలు ఆదర్శంగా ఉండాలి
- వీటివల్ల రైతుకు గిట్టుబాటు ధర లభిస్తుంది
- ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్


మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్

కామారెడ్డి క్రైం: రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసమే గ్రామ రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తుందని ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ తెలిపారు. వచ్చేనెల 1 నుంచి గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న గ్రామ రైతు సమన్వయ కమిటీలు ఆదర్శవంతంగా ఉండాలని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని రేణుకాదేవి ఫంక్షన్‌హాల్‌లో బుధవారం నియోజకవర్గస్థాయి టీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలతో సంబంధం లేని ఆదర్శ రైతులను కమిటీల్లో సభ్యులుగా తీసుకోవాలని సూచించారు. సీఎం కేసీఆర్ రైతు సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనకు సీఎం శ్రీకారం చుట్టారని తెలిపారు. రికార్డుల ప్రక్షాళన, రైతులకు గిట్టుబాటు ధర లాంటి ప్రధాన సమస్యలను అధిగమించి రైతును రాజు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్ 1 నుంచి రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా కామారెడ్డి నియోజకవర్గంలో 85 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయన్నారు. కమిటీలో ఒక సమన్వయకర్తతో పాటు 15 మంది సభ్యులు ఉంటారన్నారు. వీరిలో నలుగురు మహిళా రైతులు మిగతా వారు అన్ని కులాలకు చెందిన వారు సభ్యులవుతారన్నారు. సమన్వయ కమిటీలు, రెవెన్యూ, వ్యవసాయశాఖ సిబ్బందితో సెప్టెంబర్ 15 నుంచి అన్ని గ్రామాల్లోనూ రెవెన్యూ రికార్డులను సరిచేసేందుకు, అసలైన పట్టాదారులను గుర్తించేందుకు రైతు సమగ్ర సర్వే నిర్వహిస్తారన్నారు. వచ్చే నెల 8 వరకు జిల్లా కమిటీలు ఎన్నుకోవడం పూర్తవుతుందన్నారు. 11 నుంచి 14వ తేదీ వరకు మండలస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. గ్రామరైతు సమన్వయ కమిటీలు రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేసి ధర చెల్లిస్తారని తెలిపారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆయా కమిటీల అకౌంట్లలో డబ్బులు అందుబాటులో ఉండేలా రూ. 500 కోట్లను రాష్ట్ర వ్యాప్తంగా కేటాయిస్తుందన్నారు.

పార్టీలో చేరిక

సమావేశంలో ప్రభుత్వవిప్ సమక్షంలో దోమకొండ మండలం అంబారీపేటకు చెందిన గౌడ కులస్తులు పార్టీలో చేరారు. ప్రభుత్వవిప్ టీఆర్‌ఎస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ముజీబొద్దీన్, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నిట్టు వేణుగోపాల్‌రావు, డీసీసీబీ వైస్ చైర్మన్ ప్రేంకుమార్, ఎంపీపీ లద్దూరి మంగమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ పిప్పిరి సుష్మ, వైస్ చైర్మన్ మసూద్‌అలీ, సీనియర్ నాయకులు పున్న రాజేశ్వర్, గోపిగౌడ్, జెడ్పీటీసీ సభ్యులు గండ్ర మధుసూదన్, నంద రమేశ్, గ్యారలక్ష్మి, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు ముస్తాక్, ఎంపీపీలు మంగమ్మ, తొగరి సుదర్శన్, బాల్‌రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవ స్వామి సేవలో టీవీ ఆర్టిస్టు ప్రభాకర్


ప్రభాకర్‌ను సన్మానిస్తున్న ఆలయ సిబ్బంది

రామారెడ్డి(ఎల్లారెడ్డి): ఇసన్నపల్లి(రామారెడ్డి) కాలభైరవ స్వామిని ప్రముఖ టీవీ ఆర్టిస్టు ప్రభాకర్ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గర్భగుడిలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధి కోసం రూ. 25 వేలను ఆలయ ఈవో శ్రీరాం రవీందర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సురేందర్, నాగరాజు, అర్చకులు శ్రీనివాసశర్మ, టీఆర్‌ఎస్ నాయకులు పడిగెల శ్రీనివాస్, రంగు రవీందర్‌గౌడ్, మెడికల్ శ్రీనివాస్, బాల్‌దేవ్ అంజయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో రికార్డుస్థాయిలో కాన్పులు

కామారెడ్డి అర్బన్: ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి, కేసీఆర్ కిట్ పథకాలను అమలు చేయడంతో కామారెడ్డి ఏరియా ఆస్పత్రిలో రికార్డుస్థాయిలో కాన్పులు జరుగుతున్నాయి. గత నెల 30 నాటికి 360 కాన్పులు జరగగా, ఈ నెల 30వ తేదీ బుధవారం నాటికి 387 కాన్పులు జరిగాయి. వీటిలో 315 మందికి ఆపరేషన్లు చేయగా 72 సాధారణ కాన్పులు అయ్యాయని వైద్యులు తెలిపారు.

గణేశ్ శోభాయాత్ర రూట్ మ్యాప్ పరిశీలన


కామారెడ్డిలో గణేశ్ శోభాయాత్ర రూట్‌మ్యాప్‌ను పరిశీలిస్తున్న డీఎస్పీ

కామారెడ్డి క్రైం: జిల్లా కేంద్రంలో గణేశ్ నిమజ్జనం సందర్భంగా నిర్వహించే శోభాయాత్ర రూట్ మ్యాప్‌ను బుధవారం కామారెడ్డి ఆర్డీవో శ్రీను, డీఎస్పీ ప్రసన్నరాణిలు పరిశీలించారు. ఆయా కాలనీల గుండా తిరుగుతూ ఎక్కడైనా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయా అని తెలుసుకున్నారు. శోభాయాత్ర సందర్భంగా ఏర్పాటు చేయాల్సిన బందోబస్తు, కల్పించాల్సిన సౌకర్యాలపై పర్యవేక్షించారు. వారి వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ పిప్పిరి సుష్మ, పట్టణ ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్, తహసీల్దార్ రవీందర్, సిబ్బంది ఉన్నారు.

బీడీ కార్మికులకు డబుల్‌బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలి

కామారెడ్డి అర్బన్: జిల్లాలోని బీడీ కార్మికులకు డబుల్‌బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలని నూతన బీడీ కార్మికుల సంఘం నాయకులు బుధవారం కామారెడ్డి ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం కార్యదర్శి శివంది సత్యం మాట్లాడుతూ బీడీ కార్మికులు చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీడీ కార్మికులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని, అలాగే షరతులు లేకుండా జీవనభృతి మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎస్‌కే అసాం, సంజీవ్, నర్సింలు, రాధ, మణెమ్మ, విజయ, జ్యోతి, బాలమణి, లలిత, లక్ష్మి పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలని

చేతులెత్తి దండాలు


ఇంటింటికి వెళ్లి దండం పెడుతున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

లింగంపేట(ఎల్లారెడ్డి): లింగంపేట మండలంలోని భవానిపేటలో బుధవారం మరుగుదొడ్లు నిర్మించుకోవాలని గ్రామ పంచాయతీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి దండాలు పెట్టారు. గ్రామంలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరి నిర్మించుకోవాలని సర్పంచ్ పండరి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి చేతులెత్తి నమస్కరించారు. మరుగుదొడ్ల నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేశ్, మహేందర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బస్సుల కోసం రోడ్డెక్కిన విద్యార్థులు

తుక్కుపల్లిగేటు వద్ద రాస్తారోకో


తుక్కుపల్లి గేటు వద్ద రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

నిజాంసాగర్(జుక్కల్): ఆర్టీసీ అధికారులు సరైన సమయానికి బస్సులు నడపకపోవడానికి నిరసిస్తూ విద్యార్థులు రోడ్డెక్కారు. బుధవారం నిజాంసాగర్ మండలం తుక్కుపల్లి గేటు వద్ద కళాశాలలు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఆర్టీసీ బస్సుల కోసం రాస్తారోకో నిర్వహించారు. బాన్సువాడ, బోధన్, నిజామాబాద్ పట్టణాల్లోని కళాశాలలకు వెళ్లడానికి ఉదయం 8 గంటల నుంచి 9 గంటల సమయంలో ఆర్డినరీ బస్సులు లేవని విద్యార్థులు ఆందోళనకు దిగారు. కళాశాలల సమయానికి ఆర్డినరీ బస్సులు లేకపోవడంతో ప్రతిరోజూ క్లాసులు మిస్సవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పాసుల కోసం ప్రతినెలా వందల రూపాయలు ఖర్చు చేస్తున్నా, బస్సులు లేక ప్రైవేటు వాహనాల్లో కళాశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. విద్యార్థుల ఆందోళన విషయాన్ని ప్రయాణికులు, స్థానికులు బాన్సువాడ ఆర్టీసీ డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. కళాశాల సమయంలో ఆర్డినరీ బస్సులు వేస్తానని డీఎం హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

గౌడ వైన్స్ అండ్ బార్, బేవరేజెస్ సమితి కార్యవర్గం


నియామక పత్రాలను అందజేస్తున్న నాయకులు

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి): తెలంగాణ రాష్ట్ర గౌడ వైన్స్ అండ్ బార్, బేవరేజెస్ రిజర్వేషన్ సాధన సమితి కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. కామారెడ్డి గీతా పారిశ్రామిక రేణుక ఎల్లమ్మ ఆలయంలో సాధన సమితి రాష్ట్ర చైర్మన్ జైహింద్‌గౌడ్ సమక్షంలో సభ్యుల నియామకం చేశారు. సాధన సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఆర్.హరికిషన్‌గౌడ్‌ను నియమించగా రాష్ట్ర వైస్ చైర్మన్‌గా మోతె బాల్‌రాజ్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శిగా ఉప్పల్‌వాయి వేణుగోపాల్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బీబీపేట చంద్రాగౌడ్, సీసల నారాగౌడ్‌ను నియమించారు.

టీసాట్ ప్రసారాలకు ఏర్పాట్లు చేయాలి


సమావేశంలో పాల్గొన్న గ్రంథపాలకులు

కామారెడ్డి అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం టీసాట్ టీవీ ప్రోగ్రామ్ ద్వారా నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే కార్యక్రమాలను ప్రసారం చేయనున్నందున, ప్రసారాల కోసం గ్రంథాలయాల్లో తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.సురేష్‌బాబు సూచించారు. బుధవారం కామారెడ్డి జిల్లా గ్రంథాలయంలో జిల్లాలోని గ్రంథపాలకులు, సిబ్బంది సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లాలోని లైబ్రేరీల అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లో శుభ్రమైన వాతావరణం ఏర్పాటు చేయాలని, విద్యార్థులు, నిరుద్యోగులు, వయోవృద్ధులు, మహిళలు పిల్లలకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రంథాలయాల్లో సిబ్బంది బోర్డు, పత్రికల బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలకు ప్రతినెలా 50 పుస్తకాలను అందించాలన్నారు. నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.నర్సింలు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు.

విద్యార్థులను కేజీబీవీలో చేర్పించిన అధికారులు


విద్యార్థులను కేజీబీవీలో చేర్పిస్తున్న అధికారులు


లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని పర్మళ్ల తండాకు చెందిన మాలోత్ అంజలి 6వ తరగతి, మాలోత్ శైలజ 7వ తరగతి విద్యార్థినులను ఎంఈవో రామస్వామి ఆధ్వర్యంలో బుధవారం లింగంపేట కేజీబీవీ గురుకుల పాఠశాలలో చేర్పించారు. ఇరువురు విద్యార్థులు తండ్రులను కోల్పోవడంతో నిరుపేదలుగా మారారు. సదరు విద్యార్థులు కూలీ పనులకు వెళ్తుండడంతో అధికారులు వారి తల్లులకు అవగాహన కల్పించి కేజీబీవీలో చేర్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సుమన్, సీఆర్పీ రాజు, ఎస్‌వో మధురేఖ తదితరులు పాల్గొన్నారు.

కొత్త మండలాల్లో పాత సమస్యలే

- ఏర్పాటై 11 నెలలవుతున్నా సౌకర్యాలు అంతంతే
- విభజన పూర్తయినా ఏర్పాటు కాని విద్యాశాఖ, ఐకేపీ కార్యాలయాలు
- పోలీసు, రెవెన్యూ కార్యాలయాల్లో సిబ్బంది కొరత
- పాత మండలాలకు పరుగులు తీస్తున్న ప్రజలు, అధికారులు

నిజామాబాద్ జిల్లాలో ఏర్పడిన కొత్త మండలాలు **8**

కామారెడ్డి జిల్లాలో.. **5**



కొత్తగా ఏర్పాటైన మండలాల్లో ... పడకేసింది. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అధికారుల కొ... నీరుగారుతోంది. గతేడాది అక్టోబర్ 11న జిల్లాల పునర్విభజనలో భా... నిజామాబాద్ జిల్లాలో ఏర్గట్ల, మెండోరా, ముప్కాల్, ఇందల్వా... మోపాల్, రుద్రూర్, నిజామాబా... ఉత్తర, దక్షిణ మండలాలు ఏర్ప... కామారెడ్డి జిల్లాలో రాజంపేట్, రామారెడ్డి, పెద్దకొడప్‌గల్, నస్రు... బాద్, బీబీపేట్ మండలాలు ఏర్ప... అయితే కొత్తగా ఏర్పడిన మండ... పూర్తిస్థాయిలో పోస్టులను భర్తీ చే... పోవడంతో ప్రభుత్వం అమలు చే... కార్యక్రమాలు క్షేత్రస్థాయిలోకి తీ... డంలో అధికార యంత్రాంగం ఇ... దులను ఎదుర్కొంటోంది.

లక్షా 50వేల మందికి ఇద్దరు వీఆర్వోలు..!



ఇందూరు(నిజామాబాద్ అర్బన్) : నగరంలో కొత్తగా ఉత్తర మండలం (కంఠేశ్వర్) ఏర్పడి ఏడాది కావస్తున్నా ఇంకా పాత సమస్యలే వేధిస్తున్నాయి. రెగ్యులర్ తహసీల్దార్ లేకపోవడంతో ఇన్‌చార్జి పాలనతోనే కొనసాగుతోంది. కార్యాలయంలో సిబ్బంది కొరత కూడా ఉండడంతో ఉన్న సిబ్బందిపై పని భారం పడుతోంది. ఉత్తర మండల తహసీల్ పరిధిలో మొత్తం 25 డివిజన్‌లుండగా, ఈ డివిజన్‌ల పరిధిలో లక్షా 53వేల మందికి ఇద్దరు వీఆర్వోలు మాత్రమే ఉన్నారు. దీంతో కుల ధ్రువీకరణ పత్రాలు, భూముల సర్వే, కల్యాణలక్ష్మి దరఖాస్తుల విచారణ, తదితర పనులన్నీ వీరే చేస్తుండడంతో పనిఒత్తిడి పెరిగి, సకాలంలో పనులు పూర్తి కావడం లేదు. వాస్తవానికి మూడు వీఆర్వో పోస్టులు మంజూరు కాగా ప్రస్తుతం ఇద్దరు పని చేస్తున్నారు. కంప్యూటర్ ఆపరేటర్ లేకపోవడంతో వీఆర్ఏలు ఆ విధులను నిర్వహిస్తున్నారు. వీఆర్ఏల కొరత కూడా ఉంది. దక్షిణ మండల తహసీల్ కార్యాలయంలో 30 మంది వీఆర్ఏలు ఉండగా, ఉత్తర మండలంలో ఏడుగురు మాత్రమే ఉన్నారు. జూనియర్, సీనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

రెగ్యులర్ తహసీల్దార్ లేక..

గతంలో ఉత్తర మండల తహసీల్దార్‌గా పనిచేసిన శ్రీనివాస్‌రావు బదిలీపై వెళ్లడంతో మూడునెలలుగా నిజామాబాద్ రూరల్ మండల తహసీల్దార్ సుదర్శన్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. రెగ్యులర్ తహసీల్దార్ లేకపోవడంతో తహసీల్దార్‌ను కలిసేందుకు ప్రజలు, కార్యాలయ సిబ్బంది నిజామాబాద్ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరో పక్క కార్యాలయంలో సిబ్బంది కొతర, వీఆర్ఏల కొరత ఉన్నప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రస్తుత ఇన్‌చార్జి తహసీల్దార్ చెప్పడం గమనార్హం.

రామారెడ్డిలో వేధిస్తోన్న సిబ్బంది కొరత



రామారెడ్డి(ఎల్లారెడ్డి) : రామారెడ్డి మండల రెవెన్యూ కార్యాలయాన్ని తాత్కాలికంగా సొసైటీ భవనంలో ఏర్పాటు చేయగా, సదాశివనగర్ తహసీల్దార్ అమీన్‌సింగ్ ఆరునెలల పాటు ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టారు. రెండునెలల క్రితం రామారెడ్డి రెగ్యులర్ తహసీల్దార్‌గా ప్రతాప్‌రెడ్డిని నియమించినా.. పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించలేదు. రామారెడ్డి రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, సీనియర్ అసిస్టెంట్, తాత్కాలిక కంప్యూటర్ ఆపరేటర్ మాత్రమే ఉన్నారు. గిర్దావర్, సర్వేయర్, జూనియర్ అసిస్టెంట్, అటెండర్, కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంతేగాకుండా పాత రాజంపేట,రామారెడ్డి,బీబీపేట,నస్రుల్లాబాద్,పెద్ద కొడప్‌గల్ మండలాల్లో రెవెన్యూ, పోలీసు శాఖల్లో అధికారుల కొరత, వసతుల లేమి వేధిసోంది. దీనికి తోడు మండలశాఖలో కీలకమైన మండల అభివృద్ధి శాఖను పాత మండలంలోనే కొనసాగిస్తుండడంతో ప్రజలు పాత మండలం వైపు పరుగులు తీస్తున్నారు.


అధికారులను నియమించాలి..



రామారెడ్డి రెవెన్యూ కార్యాలయంలో పూర్తి స్థాయిలో అధికారులు లేకపోవడంతో ఇబ్బందిగా ఉంది. ప్రభుత్వం అధికారులను నియమించాలి.

– బండి ప్రవీణ్, మద్దికుంట

సేవలు అందడం లేదు..



రామారెడ్డిని మండలకేంద్రం చేయడం సంతోషకరం. అలాగే తగినంత మంది అధికారులను కూడా నియమిస్తే సమస్యలు తీరుతాయి. అధికారుల కొరతతో సేవలు అందడం లేదు.

– నామాల గంగాధర్, రామారెడ్డి

మోర్తాడ్(బాల్కొండ): కొత్త మండలాలు ఏర్పాటై 11 నెలలు గడిచినా సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం విఫలమైంది. జిల్లాలు, రెవెన్యూ డివిజన్‌లు, మండలాల పునర్విభజనతో జిల్లా పరిషత్, మండల పరిషత్‌లు మినహా మిగతా అన్ని ప్రభుత్వ శాఖల విభజన పూర్తయింది. అయితే పునర్విభజన అనంతరం చేపట్టాల్సిన కార్యక్రమాలను ప్రభుత్వం సక్రమంగా నిర్వహించకపోవడంతో ప్రజలకు సౌకర్యాలు మెరుగుపడలేదు. కొత్త మండలాల్లో ఏర్పడిన కార్యాలయాల్లోనూ సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించకపోవడంతో సమస్యలు సకాలంలో పరిష్కారానికి నోచుకోవడం లేదు.

పథకాల అమలులో రెవెన్యూ అధికారులే కీలకం

ప్రభుత్వం ప్రవేశపెట్టిన, పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే రెవెన్యూ అధికారులదే కీలకపాత్ర. కలాణ్యలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తుల పరిశీలన, లబ్ధిదారుల విచారణ, రైతు సమగ్ర సర్వే, హరితహారం, గ్రామాల్లో భూ సమస్యల ఫిర్యాదులు.. ఇలా ఎన్... బాధ్యతలు రెవెన్యూ సిబ్బంది పై ఉంటుంది. ఇవేకాకుండా ప్రజవాణి ఫిర్యాదులు, అధికారులతో సమీక్షలతో ఈ శాఖ ఉద్యోగులు నిత్యం బిజీగా ఉంటారు.




రైల్వేస్టేషన్ ఆవరణలో చార్మినార్ సెట్టింగ్




తిలక్‌రోడ్డులో పేపర్ కప్పలతో ..



శాస్త్రీ ఆదర్శ సంఘం ఆధ్వర్యంలో..



వివేకానంద కాలనీలో..



కామారెడ్డి ...

రెవెన్యూ సేవలు అంతంతే..

కొత్త మండలాలను ఏర్పాటు చేయడంతోనే రెవెన్యూ శాఖను పూర్తిగా విభజించారు. ప్రతి కొత్త మండలంలో తహ సీల్దార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. తహ శీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, డిప్యూటీ తహ సీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సీనియర్, జూనియర్ అసి స్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, ఇద్దరు అటెండర్లు ఉండాలి. తహసీల్దార్ పోస్టులను భర్తీ చేయగా, డిప్యూటీ తహసీల్దార్ పోస్టులను భర్తీ చేయలేదు. కాగా కొన్ని మండ లాల్లో సీనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేసి సీనియర్ అసిస్టెంట్‌లకే రెవెన్యూ ఇన్ స్పెక్టర్ బాధ్యతలను అప్పగించారు. మరికొన్ని మండలాల్లో జూనియర్ అసిస్టెంట్ పోస్టు లనే భర్తీ చేసి వారితోనే అన్ని పనులు చేయిస్తున్నారు. ప్రత్యేకంగా ఎంఆర్ఐ పోస్టులను భర్తీ చేయలేదు. అలాగే కొత్త మండలాల్లో కంప్యూటర్ ఆపరేటర్‌లను నియమించలేదు. కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వీఆర్ఏతోనే పనులు చేయిస్తున్నారు. తహసీల్దార్ కార్యా లయాలకు బీఎస్ఎన్ఎల్ బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం కల్పించకపోవడంతో డాటా కార్డు లను ఉపయోగిస్తున్నారు. ఒక్కో సందర్భంలో ఆన్‌లైన్ సేవలు సక్రమంగా అందకపోవడంతో అత్యవసర పనుల కోసం పాత మండలాలకు వచ్చి పనులు చేసుకుంటున్నారు. వీడియో కాన్ఫరెన్స్ కోసం కూడా పాత మండలాల కార్యాలయాలకే వస్తున్నారు.

ఏర్పాటు కాని ఎమ్మార్సీ కార్యాలయాలు..

సర్వశిక్షా అభియాన్ కింద 2017–18 విద్యా సంవ త్సరానికి ఎమ్మార్సీ నిర్వహణ కోసం పాత, కొత్త మండలాలకు రూ.40 వేల చొప్పున గ్రాంటును కేటాయించారు. మండలాల ఆవిర్భావ సమయంలో ఎంఈవోలుగా కొంతమందికి అదనపు బాధ్యతలను అప్పగించినా.. సరైన మార్గదర్శ కాలు లేక పాత మండలాల ఎంఈవోలే కొత్త మండలాల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎమ్మార్సీల ఏర్పాటుపై ఇంకా స్పష్టత రాలేదు.

ఇరిగేషన్‌కు ఇన్‌చార్జిలే దిక్కు

కొత్త మండలాల్లో నీటిపారుదల శాఖకు పాత మండలాల్లో పని చేస్తున్న ఏఈఈ, జేఈలకే ఇన్‌చార్జి బాధ్యత లను అప్పగించారు. కొత్త మండ లాలకు ప్రత్యేకంగా సిబ్బందిని నియ మించకపోవడంతో సెక్షన్ కార్యాలయం ఏర్పాటు కాలేదు. మిషన్ కాకతీయ పథకం కింద చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ తరు ణంలో అన్ని మండలాలకు నీటిపారు దల శాఖ బాధ్యులు విధులు నిర్వర్తిం చాల్సి ఉంది.

పీఎస్‌లలో సిబ్బంది కొరత..

కొత్త మండ లాల్లో ఏర్పాటు చేసిన పోలీస్‌స్టేషన్‌లకు ఎస్ఐ పోస్టు లను భర్తీ చేసినా కిందిస్థాయి సిబ్బందిని తగినంతగా నియమించ లేదు. ఒక్కో స్టేషన్‌లో అన్ని విభాగాల్లో కలిపి 21 మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా, 11 మంది ఉద్యోగులే విధులు నిర్వహిస్తున్నారు. దీంతో ఏ ఒక్క ఉద్యోగికి విశ్రాంతి దొరకడం లేదు. ఏఎస్ఐ పోస్టులను భర్తీ చేయ లేదు. హెడ్ కానిస్టేబుళ్లను ఇద్దరినే నియమించడంతో ఒక్కరు విధులు నిర్వహి స్తుండగా మరొకరు రిలీవర్‌గా ఉంటున్నారు. పాత పోలీస్‌స్టేషన్‌లలో మాత్రం 21 మంది సిబ్బంది ఉన్నారు. పాత స్టేషన్‌ల నుంచి ఒక్కో ఉద్యోగిని డిప్యూటే షన్‌పైనే కొత్త స్టేషన్‌లలో కొనసాగిస్తున్నారు. ఒక్క బీబీపేట్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ గతంలోనే ఏర్పాటు చేసింది కావడంతో అక్కడ సరిపడేంత సిబ్బంది ఉన్నారు. మిగిలిన అన్ని కొత్త మండలాలకు ఇబ్బందికర పరిస్థితులే ఉన్నాయి. అలాగే కొత్త పోలీసు స్టేషన్‌లకు వాహనాలను కూడా కేటాయించలేదు. దీంతో సిబ్బంది సొంత వాహనాలు, ఆటోలపైనే పెట్రోలింగ్ నిర్వ హిస్తున్నారు.

తహసీల్ కార్యాలయంలోనే వ్యవసాయ శాఖ ఉద్యోగులు..

కొత్త మండలాలకు వ్యవసాయ శాఖ అధికారులను నియమించినా.. కార్యా లయం ఏర్పాటుకు విధి విధానాలను ఖరారు చేయకపోవడంతో తహ సీల్దార్ కార్యాలయంలోనే వ్యవ సాయ శాఖ ఉద్యోగులు విధు లు నిర్వహిస్తున్నారు. కొత్త మండలాల్లో ఎక్కడ కూడా ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోవడం తో అద్దె భవనాల్లోనే కార్యాల యాలను ఏర్పాటు చేశారు. వ్యవసాయ శాఖ అధికారులను కొత్త మండలాలకు నియ మించినా కార్యాలయం నిర్వహ ణకు అద్దె భవనం తీసుకోవడం, ఫర్నిచర్ కేటాయింపు జరుపకపోవడం తో పరిస్థితి ఇబ్బందిగా ఉంది.

అనివార్యంగా 3 మండలాల్లో పీహెచ్‌సీల ఏర్పాటు

ప్రతి మండలానికి లేదా 30వేల నుంచి 50వేల జనాభా ఉన్న ప్రాంతానికి ఒక ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని గతంలోనే తీర్మా నించారు. అయితే కొత్త మండ లాలు ఏర్పడిన తరువాత పీహెచ్ సీల ఏర్పాటు అంశం చర్చకు వచ్చినా.. రెండు జిల్లాల్లోని మూడు కొత్త మండలాలకే పీహెచ్‌సీల ఏర్పాటు అనివార్యంగా ఉంది. మండలాల ఆవిర్భావానికి ముందే మెండోరా, ఇందల్వాయి, రుద్రూర్, రాజంపేట్, రామా రెడ్డి, బీబీపేట్, పెద్దకొడప్‌గల్ మండలాల్లో పీహెచ్‌సీలు కొనసా గుతున్నాయి. కాగా మోపాల్ మండలానికి సంబంధించి ముదక్‌ప ల్లి పీహెచ్‌సీ, నిజామాబాద్ దక్షిణ మండలానికి అర్బన్ పీహెచ్‌సీ, నిజామాబాద్ ఉత్తర మండలానికి బోర్గాం పీహెచ్‌సీలు ఉన్నాయి. ఏర్గ ట్ల, ముప్కాల్, నస్రూల్లాబాద్ మండలాలకు కొత్త పీహెచ్‌సీల ఏర్పాటు అనివార్యమైంది. ఏర్గట్ల మండల కేంద్రంలో పీహె చ్‌సీ కోసం భవనం నిర్మించారు. వైద్యులు, సిబ్బందిని కేటాయించాల్సి ఉంది.

దాతల సహకారంతోనే సామగ్రి..

కొత్త మండలాల్లో కార్యాలయాలకు ఫర్నిచ ర్‌ను ప్రభుత్వం కేటాయించకపోవడంతో వీడీసీలు, దాతల సహకారంతోనే కొత్త మండ లాల్లో ప్రారంభమైన కార్యాలయాలకు ఫర్నిచర్‌ను కొనుగోలు చేశారు. కంప్యూటర్‌లు, ఇతర పరికరాలను మాత్రమే ప్రభుత్వం కొత్త మండలాలకు కేటాయించింది.

మహిళా సమాఖ్యలకు కార్యాలయం కరువు..

కొత్త మండలాల్లో మహిళా సమాఖ్యను ఏర్పాటు చేశారు. కానీ ఐకేపీ మండల కార్యాలయ నిర్వహణకు అద్దె భవనం కూడా ఇంకా తీసు కోలేదు. ఏపీఎం పోస్టులను భర్తీ చేయకపోవడంతో పాత మండ లాల ఏపీఎంలే ఇన్‌చార్జీ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. సమావేశాల నిర్వహణకు స్థలం లేక ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు.

రైతులకు 'ఆన్‌లైన్' తిప్పలు

ఇందల్వాయి (నిజామాబాద్ రూరల్) : కొత్త మండలాలు ఏర్ప డక ముందు ఒక్కో మండల పరిధిలో 20కి పైగా గ్రామాలు ఉండటంతో ప్రజలకు ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం జరిగేది. కొత్త మండలాలు ఏర్పడడంతో అన్నిరకాల సమస్యల పరిష్కారం త్వరితగతిన పూర్తవుతుందనుకున్న ప్రజలకు నిరాశే ఎదురవు తోంది. ముఖ్యంగా రెవెన్యు శాఖలో రైతులకు సం బంధించి భూవివరాల నమోదు ప్రక్రియ కీలకం. కొత్తగా ఏర్పడిన ఇందల్వాయి మండలంలో చాలా మంది రైతుల భూవివరాలు ఆన్‌లైన్లో నమోదు కాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. వివరాల నమోదు కోసం కొంతకాలం పాత మండలాల చుట్టూ తిరిగిన రైతులు ప్రస్తుతం కొత్త మం డలాల చుట్టూ తిరుగుతు న్నా రు. తమ భూముల వివరాలు పహణీలో ఉన్నా.. ఆన్‌లైన్లో లేకపోవడంతో ఆందోళన చెందుతున్నా రు. ఎక రానికి రూ.4వేల సాయంతోపాటు, దీర్ఘకాలిక రుణాలకు ఆన్‌లైన్లో నమోదైన 1బి పత్రాలు కీలకం గా మారాయి. అంతేగాకుండా ప్రభుత్వం అందించే రాయితీ డ్రిప్ పరికరాలు కూడా రైతుల భూవివ రాలు ఆన్‌లైన్లో ఉంటే నే మంజూరు చేస్తామని ప్రక టించడంతో చాలా మంది రైతుల భూవివరాలు ఆన్‌లైన్లో లేకపోవడం తో ఆందోళనం చెందుతు న్నారు. ఇప్పటికే ధర్పల్లి, డిచ్‌పల్లి మండలాల నుంచి రెవెన్యూ రికార్డులు ఇందల్వాయి మండ లానికి చేరుకున్నా భూవివరాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ మొదలు కాలేదు. తహసీల్దార్ సంతకంతో కూడిన 1బి మాన్యువల్ రికార్డును అందించిన రెవెన్యూ సిబ్బంది ప్యూరిఫికేషన్ సమయంలో అవి కూడా ఇవ్వకపోవడంతో కొత్త రుణాలు అవసర మున్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

దరఖాస్తును తిరస్కరించారు..



– జీవన్ రెడ్డి, గన్నారం

నేను గతేడాది సూక్ష్మబిందు పరిక రాల కోసం దరఖాస్తు చేసుకు న్నాను. అయితే నా భూమికి సంబంధించిన 1బి, పహణీ వివ రాలు ఆన్‌లైన్లో లేవని అధికారు లు నా దరఖాస్తును తిరస్కరించారు. దీంతో నాకు సూక్ష్మ బిందు పరికరాలు రావడం ఆలస్యమైంది. రెవెన్యూ అధికారులు రైతుల భూముల వివరాలను ఆన్‌లైన్లో నమోదు చేయాలి

బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదు..



– కుంట ఆశన్న, రైతు, నల్లవెల్లి

మా భూముల వివరాలు ఆన్ లైన్లో నమోదు కాకపోవడంతో ప్రభుత్వం ఎరువుల కోసం రైతు లకు ఇవ్వనున్న డబ్బులు వస్తాయో రావోనన్న అను మానం ఉంది. ఆన్‌లైన్‌లో భూ వివరాలు లేకుంటే బ్యాంకుల్లో రుణాలు కూడా ఇవ్వడం లేదు. అధికారులు రైతుల భూముల వివ రాలను ఆన్‌లైన్లో నమోదు చేస్తే బాగుంటుంది.

ఆన్‌లైన్ ప్రక్రియ మొదలు పెట్టాం..



– సుధాకర్ రావు, తహసీల్దార్, ఇందల్వాయి

మొన్నటి వరకు సరైన సిబ్బంది లేక, కొత్త మండలం కావటంతో భూముల వివరాలను ఆన్‌లైన్లో పొందుపర్చడం కుదర్లేదు. ఇప్పుడు సిబ్బంది కొరత లేదు. భూముల వివరాలను ఆన్‌లైన్లో నమోదు చేస్తున్నాం. రైతులు తమ పాస్‌బుక్కు, టైటిల్ డీడ్ జిరాక్సులు, పహణీ, ఆర్వోఆర్, ఆధార్‌కార్డు లాంటి ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి భూవివ రాలను ఆన్‌లైన్లో నమోదు చేస్తాం.

అన్ని సౌకర్యాలను కల్పించాలి



– ఊషన్న, ఏర్గట్ల

కొత్త మండలాల్లో ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పించాలి. సౌకర్యాలు లేక ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదు. ప్రభుత్వం స్పందించాలి.

11 నెలలు గడచినా నిర్లక్ష్యమా...?



– నాగరాజుగౌడ్, ఏర్గట్ల

ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమా లను దగ్గర చేయడం కోసమే కొత్త మండలాలను ఏర్పాటు చేశారు. కానీ సౌకర్యాలను కల్పించకపోవడంతో ప్రజలకు ఫలాలు అందడం లేదు.

సెట్టింగులు అదరహో..

సాక్షి, కామారెడ్డి : విభిన్న ఆకృతుల తో, భారీ సెట్టింగులతో వినాయక మండపాలు ప్రజలను ఆకర్శిస్తున్నా యి. వినాయక నవరాత్రి ఉత్సవాలు ఏటా కామారెడ్డిలో ఘనంగా నిర్వహి స్తారు. గాంధీగంజ్‌లో ఆదిత్య యూత్ ఆధ్వర్యంలో బృందావనంను పోలిన సెట్టింగు ఏర్పాటు చేయగా, రైల్వేస్టేషన్‌లో యువజన సమాఖ్య వారు చార్‌మినార్ ఆకారంలో ఏర్పాటు చేశారు. తిలక్‌రోడ్డులో హిందూసేన ఆధ్వర్యంలో పేపర్ కప్పు లతో సెట్టింగును రూపొందించారు.



ాంధీ గంజ్‌లో ఆదిత్య యూత్ ఫెడరేషన్ మండపం..



ఆదిత్య యూత్ ఫెడరేషన్ మండపంలో సెట్టింగులు..



నాగిరెడ్డిపేటలో వినాయక మండపం..

ఈవారం వ్యవసాయ సూచనలు

ఆగస్టు నెల మొదటి పక్షంలో నెలకొన్న బెట్ట వాతావరణ పరిస్థితులు మరియు తదుపరి మూడవ వారంలో అకస్మాత్తుగా కురిసిన అధిక వర్షాలకు రాష్ట్రంలో చాలా చోట్ల పత్తి పంటలో ఎండు తెగులు లేదా వడలు తెగులు ఆశించి మొక్కలు అక్కడక్కడ గుంపులుగా వడలిపోయి ఎండిపోవడం, ఆకు రాల్చటం మరియు కొన్ని చోట్ల చనిపోవడం జరగుతుంది. చాలా సార్లు వేరు వ్యవస్థ బాగున్నప్పటికీ ఇలా వడలి పోవడం జరుగుతుంది. దీనిని పారావిల్ట్ అంటారు. ఇది సాధారణంగా దీర్ఘకాలం బెట్టవున్నప్పుడు, ఎక్కువ కాలం అధిక వర్షాలు కురిసినప్పుడు మరియు ముఖ్యంగా దీర్ఘకాలిక బెట్ట తర్వాత అకస్మాత్తుగా అధిక వర్షాలు కురిసినప్పుడు ఇలా జరుగుతుంది. కావున చేనులో అక్కడక్కడ మొక్కలు వడలటం గమనించిన వెంటనే ఈ చర్యలు చేపట్టాలి.

- వడలిన మొక్కల చుట్టూ మరియు వాటి చుట్టువున్న మంచి మొక్కల చుట్టూ మొక్కల వేరు వ్యవస్థ తడి చేలా భూమిని ముందు ద్రావనంతో (అనగా 30 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ , 1 గ్రా. స్ట్రెప్టొసైక్లిన్ 10 లీటర్ల నీటికి కలిపి) బాగా తడపాలి. వారం రోజుల వ్యవధిలో మరల బావిస్టిన్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి మొక్కల చుట్టూ తడపాలి.
- పాక్షింకంగా వడలినవి మరల తిరిగి కొంత వరకు మంచిగా అయ్యే అవకాశం, ఎండు తెగులు ఇంకా ఎక్కువ వ్యాప్తి చెందకుండా వుండేందుకు ఈ చర్య ఉపయోగపడుతుంది. పై విధంగా భూమిని తడపడంతో పాటు చేనుపై లీటరు నీటికి 2.5 గ్రా. సాఫ్/కాంపానియన్ (కార్బండిజమ్ + మ్యాంకోజెబ్ కలిసివున్న మందు) మరియు 10 గ్రా. మల్టి కె./పాలీఫీడ్ కూడా పిచికారి చేస్తే బాగుంటుంది.
- అనుకూల వాతావరణ పరిస్థితులు రాగానే చేనులో గొర్రు, గుంటుకల ద్వారా అంతరకృషి చేసి మొక్కల వేరు వ్యవస్థకు గాలి సోకేలా చేయాలి. దీని వలన చేను త్వరగా కోలుకొని అభివృద్ధి చెందుతుంది.

సోయా చిక్కుడు..

పెంకు పురుగు (స్టెమ్‌గర్డ్లర్) : ఈ పురుగు కాండమును, ప్రక్క కొమ్మల లోపలి పదార్థమును తిని నష్టపరచడం వలన కొమ్మల చివర్లు ఎండిపోతాయి. ఈ పురుగు నష్టపరిచే లక్షణాన్ని గుర్తించాలంటే కాండంపై రెండు పాము గాట్లు లాంటి గీతలు ఉంటాయి. దీని నివారణకు లీటరు నీటికి క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా ట్రైజోఫాస్ 1.5 మి.లీ. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.3మి.లీ. ఏదైనా ఒక మందును పిచికారి చేయాలి. ఉధృతి ఎక్కువగా వున్న ప్రాంతాలలో ఫోరేట్ 10 జి. గుళికలు ఎకరానికి 4 కిలోలు లేదా కార్బోఫ్యూరాన్ 3జి. గుళికలు 10–12 కిలోలు వేసుకోవాలి.

వరి..

- ప్రస్తుతం కురిసే వర్షాల వలన రైతులు ముదురు నాట్లు వేయడానికి సంసిద్ధమవుతున్నారు. వారు కొన్ని మెళకువలు తప్పనిసరిగా పాటించాలి.
- నారుమడిలో కాండం తొలుచు పురుగు ఉధృతి పెరిగే సూచనలు ఉన్నాయి. నివారణకు నారు విత్తిన నారు పీకే వారం రోజుల ముందు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు సెంటు నారుమడికి 160 గ్రాముల చొప్పున ఇసుకలో కలిపి వేయాలి.
- ముదురు నారు వేసేవారు కొనలు త్రుంచి నాటాలి.
- ముదురు నారు నాటిన పరిస్థితులలో నత్రజని ఎరువును సిఫార్సు చేసినదానికి 25 శాతం అదనంగా వాడాలి. నత్రజని ఎరువుని 70 శాతం నాటిన వారం రోజులలో మరియు మిగిలిన 30 శాతం అంకురం ఏర్పడే దశలో వేయాలి.

విస్తరణ సంచాలకులు,
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ
రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్

అన్నదాతకు ఊరట

- సాగు అభివృద్ధికి మరింత కృషి
- 'ఫసల్'కు ఢోకాలేదు
- 14 రకాల పంటలకు మద్దతు ధర పెంచుతూ కేంద్రప్రభుత్వ నిర్ణయం
- జిల్లాలో అత్యధికంగా సాగవుతున్న పత్తి పంట
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

సదాశివనగర్(ఎల్లారెడ్డి):

ప్రకృతి వైపరీత్యాలు, కరువు పరిస్థితులో అతలాకుతలం అవుతున్న రైతన్నలకు కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలు కాస్త ఊరట నిచ్చాయి. 14 రకాల వ్యవసాయ ఉత్పత్తులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో జిల్లా రైతాంగానికి కొంత ప్రయోజనం చేకూరనుంది. పెరిగిన మద్ధతు ధరలు ఈ యేడు ఖరీఫ్, రబీ పంటలకు వర్తించనున్నాయి. కామారెడ్డి జిల్లాలో ఖరీఫ్‌లో సాగు విస్తీర్ణం 1,94,924 హెక్టార్లు కాగా ఇప్పటికి సాగు అయిన భూమి1,27,632 హెక్టార్లలో వివిధ రకాల పంటలను సాగు చేపినట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు.

ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర దక్కక పోవడంతో రైతులకు ఏటా నష్టాలే మిగులుతున్నాయి. రోజు రోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచిన ఈ ధరలు సరిపోవని రైతులు పేర్కొంటున్నారు. జిల్లాలో ప్రధానంగా పత్తి, సోయ, వరి పంటలు సాగవుతున్నాయి. గత సంవత్సరం పత్తికి బదులు ప్రత్యామ్నాయ పంటలు పంటలను సాగు చేసుకోవాలని ప్రభుత్వం చేసిన ప్రచారంతో పత్తి పంట సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోయింది. దీనికి తోడు ఆశించిన స్థాయిలో మద్దతు ధర లేకపోవడంతో చివరికి నష్టాలే మిగిలాయి. మొత్తనికి పెరిగిన మద్ధతు ధరలతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


సదాశివనగర్‌లో వరినాట్లు వేస్తున్న దృశ్యం

జిల్లా రైతులకు కొంత ఊరట...

కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంట ఉత్పత్తులకు మద్ధతు ధర ప్రకటించడంతో జిల్లాలోని రైతులకు కొంత ఊరట లభించినట్లయింది. కామారెడ్డి జిల్లా పరిధిలో 2,34,338 మంది రైతులు ఉన్నారు. పంటలు సాగు చేసిన రైతులకు ఈ మద్ధతు ధరలు ఖరీఫ్ నుంచి వర్తించనున్నాయి.

పంట	సాగు విస్తీర్ణం	పాత ధర (క్వింటాల్‌కు)	కొత్త ధర (రూ.లలో)
సోయ	39,720	2700	3050
పతి	19,912	4160	4320
వరి	22,561	1470	1550
కందులు	3,592	5050	5450
మొక్కజొన్న	25,290	1365	1425

గిట్టుబాటు ధర కల్పించాలి



ఈ ఖరీఫ్‌లో ఆశించిన మేరకు వర్షాలు కురవక పోవడంతో పంటలు ఎండు ముఖం పడుతున్నాయి. ప్రభుత్వం కనీస మద్దతు ధర చెల్లించాలి. ప్రభుత్వం పంటకు బీమా వర్తింప జేసి రైతులను ఆదుకోవాలి.

– దత్తారెడ్డి, పద్మాజీవాడి

మద్దతు ధర సరిపోదు...



పంట సాగు చేసినప్పటి నుంచి రైతుకు అన్నీ కష్టాలు వస్తాయి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ మద్దతు ధరలు సరిపోవు. మరింత పెంచాలే. పంటకు సరైన మద్దతు ధర లభించాలంటే న్యాయమైన ధరను ప్రకటించాల్సిన అవసరం ఉంది.

– దౌడగిరి భూంరెడ్డి, రైతు, సదాశివనగర్

మెండోరాలో విజయవాడ పసుపు

బాల్కొండ: మెండోరా మండల కేంద్రం లో విజయవాడలో సాగు చేసే ఏసీసీ– 79 రకం పసుపును ప్రస్తుతం అధికంగా సాగు చేస్తున్నారు. గతేడాది గ్రామానికి చెందిన 9 మంది రైతులు వి జయవాడ నుంచి దిగుమతి చేసుకుని పంటను సాగు చేశారు. ప్రతి రైతు 10 గుంటలకు సరిపడ విత్తనాన్ని మాత్రమే దిగుమతి చేసుకున్నారు. క్వింటాల్ విత్తన పసుపు రూ.9 వేల వరకు ఖర్చు చేసి దిగుమతి చేసుకున్నారు. ఆ పసుపులో కురుకుమిన్ శాతం ఎక్కువగా ఉండటంతో రైతులు ఆసక్తి కనబరిచి దిగుమతి చేసి సాగు చేశారు. గతేడాది ప్రయోగం ఫ లించడంతో ప్రస్తుత సంవత్సరంలో గ్రా మంలోని 80 శాతం రైతులు విజయవా డ పసపును సాగు చేశారు. సాగు చేసిన పసుపులో నుంచే విత్తనోత్పత్తి చేశా రు. గ్రామంలోనే కాకుండ ఇతర గ్రామాలకు రై తులనే విత్తనంగా కడాయికి రూ.7 వేలకు విక్రయించారు. గ్రామంలోని రైతులు రెండు కడాయిల పసుపును కొనుగోలు చేసి ప్రస్తుత సంవత్సరం 10 గుంటల భూమిలో సాగు చేశారు. పసుపు పంట ను ప్రధానంగా నాశనం చేసేవి దుంపకుళ్లు, మర్రాకు తెగుళు. ఈ రెండు తెగుళ్ల నుంచి ఈ రకం తట్టుకుంటుం దని వ్యవసాయ శాస్త్ర వేత్తలు కూడ చెపుతున్నారు. దీంతో గ్రామంలో విజయవా డ పసుపు ఎక్కువగా సాగు చేస్తున్నారు. సాధరణంగా జిల్లాలో ఎర్ర గుంటూరు, తెల్ల గుంటూరు, ప్రతిభ రకం పసుపును సాగు చేస్తారు. కాని గత రెం డేళ్ల నుంచి మెండోరాలో ఏసీసీ–79 ర కం పసుపును సాగు చేస్తు మ ంచి దిగుబడిని సాధిస్తున్నారు. ఈఏడాది కూడ మంచి దిగుబడి వస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


మెండోరాలో సాగవుతున్న విజయవాడ పసుపు

నూతన ప్రయోగానికి కేరాఫ్ మెండోరా..

మెండోరా మండల కేంద్ర రైతులు నూతన వంగడాలతో పంటలను సాగుచేసే ప్రయోగానికి కేరాఫ్‌గా నిలుస్తున్నారు. జిల్లాలో గత పదేళ్ల క్రితం సోయా పంటను సాగు చేయడం ప్రారంభించినప్పుడు , ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తున్న సోయాలను కాదని పొట్టి రకం సోయాలను సాగు చేశారు. పొట్టి రకం సోయా సాధరణ రకం సోయా కంటే ఎక్కువ దిగబడి వస్తుంది. ప్రస్తుతం పొట్టి సోయాకు కూడా మెండోరా కేరాఫ్‌గా నిలిచింది.

14 గుంటల్లో సాగు చేస్తున్నాను



మా గ్రామంలో రైతులు సాగు చేసిన రకం పసుపులో నుంచే విత్తనాన్ని కడాయికి రూ.7 వేలు పెట్టి కొనుగోలు చేశాను. 14 గుంటల్లో విజయవాడ పసుపు పంటను సాగు చేస్తున్నాను. సాధరణ పసుపు కంటే బాగుంది.

– కొప్పెల రమేశ్, రైతు

ఎక్కువ మంది కొనుగోలు చేశారు



విజయవాడ విత్తనాన్ని గ్రామంలో ఎక్కువ మంది రైతులు కొనుగోలు చేశారు. పసుపు పంటకు అడుగు రోగం వస్తే పసుపు పంట చేతికి రాదు. ఈ రకం పసుపుకు అడుగు రోగం లేదు. దీంతో ఈ పసుపు పంటను ఎక్కువగా సాగు చేస్తున్నాం.

– సూదుల రాజేశ్వర్, రైతు

ఎస్సారెస్పీలో.. జల విద్యుదుత్పత్తి ప్రారంభం

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ దిగువన గల జల విద్యుదుత్పత్తి కేంద్రంలో బుధవారం జెన్‌కో ఎస్ఈ చంద్రయ్య విద్యుదుత్పత్తి ప్రారంభించారు. కాకతీయ కాలువ ద్వారా 1000 క్యూసెక్కుల నీటివిడుదలను మంగళవారం సాయంత్రం ప్రాజెక్ట్ అధికారులు ప్రారంభిం చారు. నీటి విడుదలను బుధవారం ఉదయానికి 3 వేల క్యూసెక్కులకు పెంచారు. దీంతో స్థానిక జల విద్యుతుత్పత్తి కేంద్రంలో రెండు టర్బయిన్ల ద్వారా 4.5 మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్రారంభించారు. ప్రాజెక్ట్ హెడ్ లెవల్ తక్కువగా ఉండటం వలన పూర్తి స్థాయి విద్యుదుత్పత్తి కావడం లేదని అధికారులు తెలిపారు.


కాకతీయ కాలువకు పెరిగిన నీటి విడుదల..

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి కాకతీయ కాలువ ద్వారా వెయ్యి క్యూసెక్కుల నీటి విడుదలను గణేశ్ నిమజ్జనం కోసం వదిలారు. ఎగువ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లో కొనసాగుతుండటంతో ప్రాజెక్ట్ నుంచి 3 వేల క్యూసెక్కుల నీటి విడుదలను చేపడుతున్నారు. ప్రాజెక్ట్ లోకి ఎగువ ప్రాంతాల నుంచి 30 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 1091(90 టీఎంసీలు) అడుగులు కాగా బుధవారం సాయంత్రానికి ప్రాజెక్ట్‌లో 1072.20(33.30 టీఎంసీలు) అడుగుల నీరు నిల్వ ఉందని ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.


విద్యుదుత్పత్తి ప్రారంభిస్తున్న ఎస్ఈ


> ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో కేవలం తొమ్మిది నెలల్లోనే పూర్తిచేసిన భక్తరామదాసు ప్రాజెక్టు సైతం పాలేరు రిజర్వాయర్‌పై నిర్మించిందే. దీన్ని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా నాలుగు మండలాల పరిధిలోని 70 వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది.

పాలేరు నిండాలంటే కావాల్సిన నీరు: 0.7 టీఎంసీలు



పాలేరు.. పరవళ్లు

ఖమ్మం జిల్లాలోని 16 మండలాల పరిధి ఆయకట్టుకు జీవం



ఖమ్మం జిల్లా నుంచి వాకెపల్లి హన్మంతరెడ్డి :

పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఖమ్మం జిల్లాలోని 16 మండలాల ప్రజలకు జీవనాధారం. మత్స్యసంపదకు నెలవు. నాగార్జునసాగర్ ఎడమ కాలువను పాలేరుతోనే అనుసంధానం చేశారు. జిల్లాలో సాగర్ రెండో జోన్ ఇక్కడి నుంచే ప్రారంభమవుతుంది. ఖమ్మం నగర ప్రజలతోపాటు వందలాది గ్రామాల ప్రజల దాహార్తిని పాలేరు రిజర్వాయర్ తీరుస్తున్నది.

లక్షలాది ఎకరాలకు సాగునీరు



పాలేరు రిజర్వాయర్ నుంచి ఎడమ కాలువ ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు. జిల్లాలో 16 మండలాల్లో 80 కిలోమీటర్ల మేర కాలువను నిర్మించారు. దీని ఆయకట్టు పరిధిలో 2.80 లక్షల ఎకరాల్లో వరి, మరో 3 లక్షల ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగవుతున్నాయి. పాలేరు పాతకాలువ ద్వారా కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో వరి, చెరకు పంటలకు నీరిస్తున్నారు.


గేట్లు ప్రత్యేకం




ఇక రిజర్వాయర్‌కు ఏర్పాటు చేసిన గేట్లు ప్రత్యేకం. రిజర్వాయర్ నిండితే దానికి ఎటువంటి ప్రమాదం లేకుండా వాటంతట అవే పడిపోయేలా ఫాలింగ్ గేట్లు అమర్చారు.

కొన్నాళ్లుగా కష్టాలు: సాగర్ ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌కు కొన్నేళ్లుగా సాగర్ జలాలు సకాలంలో చేరకపోవడంతో జిల్లాలోని సాగర్ ఆయకట్టు రైతాంగం ఇబ్బంది పడుతోంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగర్ పూర్తిస్థాయిలో నిండక పాలేరుకు నీళ్లు రావడం లేదు. దీంతో రబీకి క్రాప్ హాలీడే ప్రకటించిన సందర్భాలున్నాయి.


గంజాయ్ ఎక్స్‌ప్రెస్..



పట్టుబడిన గంజాయి కేజీల్లో..



జీఆర్‌పీ పరిధిలో కేసుల నమోదు





గాడి మే గంజాయ్..

- ఒడిశా నుంచి తెలుగు రాష్ట్రాలకు రవాణా
- రైళ్లలో నిరంతర తరలింపు
- రవాణాకు ప్రొఫెషనల్స్‌ను వినియోగిస్తున్న వైనం
- వరుస పట్టివేతలు.. నార్కొటిక్స్ విభాగం ఆరా!



కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి తరలిస్తూ వరంగల్ జీఆర్‌పీకి పట్టుబడిన ఒడిశాకు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు

> భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్లే కోణార్క్, సంబల్‌పూర్, నాగావళి, లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు నిత్యం ప్రయాణిస్తున్నారు. సాధారణ ప్రయాణికుల తరహాలో రైళ్లలో ఎక్కుతూ ట్రావెల్ బ్యాగుల్లో కేజీల కొద్దీ గంజాయిని తరలిస్తున్నారు. ఒక్క ట్రిప్పు గంజాయి సరఫరా చేస్తే రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు ట్రాన్స్‌పోర్టర్లకు గంజాయి వ్యాపారులు ఇస్తున్నారు. దీంతో ఒడిశాలో ఈ తరహా ట్రాన్స్‌పోర్టర్లు ఎక్కువయ్యారు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన వస్తుండడంతో వరంగల్ నగరానికి చెందిన కొందరు కూడా ట్రాన్స్‌పోర్టర్ అవతారం ఎత్తారు.

ఇటీవల తెలంగాణ సర్కార్ గంజాయి, డ్రగ్స్ అక్రమ వ్యాపారంపై కన్నెర్ర చేయడంతో రైళ్లలో గంజాయి రవాణా చేస్తున్న వారు వరుసగా అరెస్టు అవుతున్నారు.



వరంగల్ నుంచి అలువాల సదాశివుడు:

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం జోరుగా సాగుతోంది. హైదరాబాద్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ద్వితీయ శ్రేణి పట్టణాలకు సైతం గంజాయి, డ్రగ్స్ వంటివి ఈజీగా చేరిపోతున్నాయి. ఇప్పటికే వేల సంఖ్యలో యువత మత్తుకు బానిస కావడంతో అక్రమార్కులు వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నారు. అయితే ముఖ్యంగా ఒడిశా నుంచి నిత్యం వందల కేజీల గంజాయి తెలుగు రాష్ట్రాలకు చేరిపోతున్నట్టు ఇటీవల పట్టివేతలను చూస్తే తెలుస్తోంది. ఒడిశా రాష్ట్రంతోపాటు, ఆంధ్రప్రదేశ్ విశాఖ ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో పండించిన గంజాయి పంటను శుద్ధి చేసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ముంబైలకు తరలిస్తున్నారు. ఒడిశా నుంచి విశాఖపట్నం, విజయవాడ, కాజీపేట మీదుగా వచ్చే రైళ్లలో గంజాయి రవాణా నిత్యకృత్యమైంది.

పెరుగుతున్న పట్టివేతలు: జనవరి నుంచి ఇప్పటివరకు 14 కేసులు నమోదవగా 386 కిలోల గంజాయి పట్టుపడింది. జూలైలో నాలుగు కేసుల్లో వంద కిలోలకుపైగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడుతున్నందున ఈ మార్గం గుండా సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న రైళ్లలో తనిఖీలు నిర్వహిస్తే మేలు.

ఏసీ బోగీల్లోనూ..

గంజాయి రవాణా చేసే ట్రాన్స్‌పోర్టర్లు మొదట్లో జనరల్ బోగీల్లో ఎక్కువగా ప్రయాణించే వారు. జీఆర్‌పీ తనిఖీల్లోనూ జనరల్ బోగీల్లోనే గంజాయి ఆనవాళ్లు కనిపించేవి. కానీ గత కొద్ది రోజులుగా స్లీపర్‌క్లాస్, ఏసీ తరగతుల్లోనూ గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతుండటంతో రైల్వే వర్గాలు కలవరపడుతున్నాయి. తప్పని పరిస్థితిలో అన్ని బోగీల్లోనూ క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.

'కోణార్క్ 'లో నిత్యం!

వరంగల్‌కు చెందిన గంజాయి ట్రాన్స్‌పోర్టర్లను విచారించడం ద్వారా రవాణా తీరుతెన్నులు వెలుగుచూశాయి. ఉత్తర, దక్షిణ భారతదేశానికి సెంటర్ పాయింట్‌గా కాజీపేట రైల్వే సబ్ డివిజన్ ఉంది. ఒడిశా, ఏపీ, తమిళనాడు రాష్ట్రాల మీదుగా నార్త్ ఇండియాకు వెళ్లే రైళ్లు ఈ మార్గం ద్వారానే వెళ్లాలి. దీంతో ఈ మార్గాన్నే గంజాయి స్మగ్లర్లు ఎన్నుకొని సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. ఈ మార్గంలో ఒడిశా నుంచి విజయవాడ, వరంగల్, హైదరాబాద్ మీదుగా ముంబై వెళ్లే రైళ్లలో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఒక్కటే ప్రతీరోజు ప్రయాణిస్తుంది. మిగిలిన రైళ్లు వీక్లీ, బైవీక్లీగా ఉన్నాయి. దీంతో స్మగ్లర్లు గంజాయి రవాణాకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌ను అధికంగా ఉపయోగించుకుంటున్నారు.

కుటుంబ సభ్యులుగా నటిస్తూ..



విశాఖపట్నం– విజయవాడ– కాజీపేట– బల్లార్షా రైల్వే మార్గం గంజాయి అక్రమ రవాణాకు కారిడార్‌గా మారింది. సాధారణ ప్రయాణికుల మాదిరిగా రైలెక్కి బ్యాగుల్లో గంజాయి సరఫరా చేస్తున్నారు. తరలించాల్సిన గంజాయి ఎక్కువగా ఉంటే స్త్రీ, పురుషులు కుటుంబ సభ్యుల్లా నటిస్తూ నాలుగైదు బ్యాగుల్లో తరలిస్తున్నారు. గంజాయి రవాణా వ్యవస్థీకృతం కావడంతో జీఆర్‌పీ సిబ్బంది విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఫలితంగా కోణార్క్‌లో నిత్యం ట్రాన్స్‌పోర్టర్లు పట్టుబడుతున్నారు.

గంజాయి ట్రాన్స్‌పోర్టర్లు ఉపయోగిస్తున్న రైళ్లు : కోణార్క్, లోకమాన్య తిలక్, సంబల్‌పూర్, నాగావళి ఎక్స్‌ప్రెస్ రైళ్లు..



వెండితెర



అర్జున్‌రెడ్డి
ప్రియా 70ఎంఎం(కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

ఫిదా
ప్రియాఏసియన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక
దర్శన్ డీలక్స్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

వివేకం
శాంతి (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

గణమైన పూజలు

నైవేద్యం..



బీబీపేటలో వినాయకుడికి 42 రకాల నైవేద్యాలు సమర్పిస్తున్న మహిళలు

వాడవాడలా కొలువుదీరిన ఏకదంతుడు ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు. కామారెడ్డి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మండపాల్లో నిత్యం ప్రత్యేక పూజలు, హోమాలు చేస్తున్నారు. అన్నదానం, దాండియా, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొన్నిచోట్లు వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రారంభమైంది.



పెద్దమల్లారెడ్డిలో 41 రకాల నైవేద్యాలు సమర్పిస్తున్న పూజారులు

అన్నదానం..



దేవునిపల్లి గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో..



కామారెడ్డిలో..



మాచారెడ్డి చౌరస్తాలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో



కామారెడ్డిలో..

42 రకాల నైవేద్యం సమర్పణ

దోమకొండ: బీబీపేట మండల కేంద్రంలోని వాసవి క్లబ్ వినాయక మండపం వద్ద బుధవారం 42 రకాల ప్రసాదాలతో స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. ఐదు రోజులుగా ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు వినూత్నంగా వివిధ రకాల నైవేద్యాలను స్వామి వారికి సమర్పించారు. వాసవి క్లబ్ ప్రతినిధులు విశ్వమోహన్, సాయినాథ్, బాశెట్టి నాగేశ్వర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు: మండలంలోని పెద్దమల్లారెడ్డిలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడికి బుధవారం 41 రకాల నైవేద్యాలను సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు నైవేద్యాలను పంపిణీ చేశారు. రామేశ్వర్‌పల్లి గ్రామంలో పెర్క సంఘం ప్రతిష్ఠించిన వినాయకవిగ్రహం వద్ద భక్తులకు అన్నదానం చేశారు.

నిమజ్జనం..



కామారెడ్డిలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు

కుంకుమ పూజలు



దోమకొండలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మహిళలు



కామారెడ్డిలో కుంకుమ పూజలు

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

రామారెడ్డి: ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులను సమకూర్చి పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని కామారెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ప్రతిభ రమేశ్ అన్నారు. ఇసన్నపల్లి ప్రాథమిక పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రీగార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో యోసెఫ్, ఎస్సై వినయ్‌కుమార్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు దామోదర్‌రెడ్డి, కైలాస్ లక్ష్మణ్, సర్పంచ్ ముచ్చుమణెమ్మ, హెచ్‌ఎంలు బాలయ్య, ఉప్పల్ హెచ్‌ఎం గోవర్ధన్‌రెడ్డి, కాలభైరవ స్వామి ఆలయ చైర్మన్ గంజిసతీశ్, ఎస్‌ఎంసీ చైర్మన్ రాజేందర్ పాల్గొన్నారు.

పిల్లలను బడికి పంపించే బాధ్యత తల్లిదండ్రులదే

సదాశివనగర్: పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపించాల్సిన కనీస బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఎంఈవో యోసెఫ్ సూచించారు. మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో బుధవారం పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వరికెల కమలాకర్‌రావు ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.

ఇంటర్వ్యూ

చంద్రశేఖర్
సాక్షరభారత్ మండల కో-ఆర్డినేటర్



అంశం : అక్షరాస్యత పెంపు

దోమకొండ:

- మండలంలో సాక్షరభారత్ కేంద్రాలెన్ని? వాటి పని తీరు ఎలా ఉంది?
- ఉమ్మడి దోమకొండ మండలంలో 17 సాక్షరభారత్ కేంద్రాలు ఉన్నాయి. ప్రతి కేంద్రంలో రెండు దినపత్రికలతో పాటు 1500 కథల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఉదయం 6 నుంచి 10, తిరిగి సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు కేంద్రాలు పని చేస్తున్నాయి.
- నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి మీ ప్రణాళికలు?
- మండలంలో 19,862 మంది నిరక్షరాస్యులు ఉన్నారు. వారిలో 6843 పురుషులు కాగా, 13,019 మహిళలు ఉన్నారు. గ్రామాల్లో వంద శాతం అక్షరాస్యత లక్ష్యంగా పని చేస్తున్నాం. ముందుగా లింగుపల్లి గ్రామంలో 100 శాతం అక్షరాస్యత కోసం ప్రణాళిక రూపొందించుకున్నాం.

'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. 'కవిరాజ మార్గం'ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
   1) బెంగాలీ 2) సంస్కృతం
   3) కన్నడం 4) మరాఠి
2. 'దిల్వారా జైనాలయం' ఎక్కడ ఉంది?
   1) రాజస్థాన్ 2) గుజరాత్
   3) బెంగాల్ 4) కర్ణాటక
3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
   1) కనోజ్ 2) త్రిపురి
   3) మౌంట్ అబూ 4) ఢిల్లీ
4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
   1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
   3) పొయ్యి సుంకం
   4) తురుష్క దండన సుంకం
5. కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?
   1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
   3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ
6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
   1) సోలంకీలు 2) చౌహాన్‌లు
   3) చందేలులు 4) గహద్వాలులు
7. కింది వాటిలో సరైన జత ఏది?
   1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
   2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
   3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
   4) పైవన్నీ సరైనవే
8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?
   1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
   3) ఫిరదౌసి 4) లేన్‌పూల్
9. జతపరచండి.

రాజవంశం	రాజధాని
i) చౌహాన్‌లు	a) అన్హిల్‌వాడ్
ii) పరమారులు	b) ఖజురహో
iii) సోలంకీలు	c) గౌర్
iv) చందేలులు	d) ధారానగరం
v) సేన	e) అజ్మీర్

   1) i-a, ii-b, iii-c, iv-d, v-e
   2) i-e, ii-d, iii-a, iv-b, v-c
   3) i-a, ii-d, iii-c, iv-b, v-e
   4) i-e, ii-d, iii-a, iv-b, v-c
10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
   1) శీలమహాదేవి 2) సంయుక్త
   3) మాచల్దేవి 4) పద్మిని
11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
   1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
   3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194
12. కింది వాటిలో సరికాని జత ఏది?
   1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
   2) షానామా – ఫిరదౌసి
   3) జగన్నాథాలయం – భువనేశ్వర్
   4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్
13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
   1) గజనీ మహమ్మద్
   2) మహమ్మద్ ఘోరి
   3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు
14. 'ముంజేశ్వర' చెరువు ఎక్కడ నిర్మించారు?
   1) ధారానగరం 2) ఢిల్లీ
   3) అజ్మీర్ 4) జోధ్‌పూర్
15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
   1) జనానా 2) జిజియా
   3) జౌహార్ 4) సల్లేఖన
16. 'సమరాంగణ సూత్రధార' గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
   1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
   3) యోగా అంశాలు
   4) అలంకారశాస్త్ర అంశాలు
17. 'పంచరత్నాలు' అనే కవులను పోషించిన వారెవరు?
   1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
   3) విజయసేనుడు 4) జయసింహుడు
18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
   1) సూర్యాలయం (మెండోరా)
   2) సూర్యాలయం (అల్మోరా)
   3) సూర్యాలయం (కోణార్క్)
   4) కైలాసనాథాలయం (ఎల్లోరా)
19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
   1) మహాయానం 2) హీనయానం
   3) తాంత్రికయానం 4) వజ్రయానం
20. 'జ్ఞానమే మోక్షానికి మార్గం' అని ప్రబోధించిందెవరు?
   1) ఆదిశంకరాచార్యులు
   2) రామానుజాచార్యులు
   3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు
21. 'ప్రతీహారులు' అంటే..?
   1) శిల్పులు 2) వ్యాపారులు
   3) నావికులు 4) ద్వార పాలకులు
22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
   1) రాయచూర్ 2) కనోజ్
   3) ఢిల్లీ 4) నవద్వీపం
23. కింది వాటిలో సరికాని జత ఏది?
   1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
   2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
   3) ఉడిపి – కర్ణాటక
   4) విఠలాలయం – హంపీ
24. 'రాజతరంగిణి' గ్రంథం ఎవరికి సంబంధించింది?
   1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
   3) సోలంకీలు 4) పరమారులు
25. 'భారత చరిత్ర పితామహుడు' ఎవరు?
   1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
   3) కల్హణుడు
   4) మామిడిపూడి వెంకటరంగయ్య
26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
   1) స్వయంవర వివాహం
   2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
   4) ప్రజాపత్య వివాహం
27. మహమ్మద్ బిన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
   1) రాణీబాయి 2) పరిమళదేవి
   3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని
28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?
   1) జిమ్మీలు 2) త్రైవైఫలు
   3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు
29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
   1) కనోజ్ 2) మధుర
   3) ముల్తాన్ 4) స్థానేశ్వరం
30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
   1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
   3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025
31. కింది వాటిలో సరైంది ఏది?
   1) కితాబ్–ఉల్–యామ్ని గ్రంథం – ఉత్బి
   2) కితాబ్–ఉల్–హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
   3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
   4) పైవన్నీ సరైనవే
32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హింద్‌షాహీ రాజు ఎవరు?
   1) జయపాలుడు 2) ఆనందపాలుడు
   3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు
33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
   1) ఇండో–గ్రీక్ 2) ఇండో–ఆర్యన్
   3) ద్రావిడ 4) గోథిక్
34. జతపరచండి.

i) జయనకుడు	a) కుమారపాల చరిత్ర
ii) రాజశేఖరుడు	b) మాలతీ మాధవం
iii) హేమచంద్రుడు	c) ప్రబోధ చంద్రోదయం
iv) భవభూతి	d) పృథ్వీరాజ విజయం
v) ఆనందవర్ధనుడు	e) కర్పూర మంజరీ



   1) i-e, ii-a, iii-d, iv-c, v-b
   2) i-c, ii-e, iii-b, iv-a, v-d
   3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
   4) i-b, ii-c, iii-a, iv-e, v-d
35. కశ్మీర్‌లోని 'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?
   1) హరిసింగ్
   2) లలితాదిత్య ముక్తాపీడుడు
   3) బాలాదిత్య 4) జయపాలుడు
36. 'శిలా నిర్మిత సుందరనగరం' అని దేన్ని పిలిచేవారు?
   1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
   3) జైపూర్ 4) జోధ్‌పూర్
37. 'ఖండన ఖండఖాద్యం' గ్రంథకర్త ఎవరు?
   1) శ్రీహర్షుడు 2) దండి
   3) పద్మగుప్తుడు 4) కల్హణుడు
38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
   1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
   3) వరుణుడు 4) బ్రహ్మ
39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
   1) ఛంధేల 2) సోలంకీ
   3) పాల 4) పరమార
40. 'అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం' అని అన్నదెవరు?
   1) జె.ఎన్. సర్కార్
   2) రాధాకుముద్ ముఖర్జీ
   3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్
41. హర్షుడి పాలనాకాలం ఏది?
   1) క్రీ.శ. 606 - 647
   2) క్రీ.శ. 606 - 656
   3) క్రీ.శ. 606 - 666
   4) క్రీ.శ. 600 - 647
42. 'సూర్య శతకం' రాసిందెవరు?
   1) బాణుడు 2) మతంగ దివాకరుడు
   3) భర్తృహరి 4) మయూరుడు
43. కింది వాటిలో సరికాని జత?
   1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
   2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
   3) నలంద విశ్వవిదాలయం – రాజ్‌గిర్
   4) కాదంబరి గ్రంథం – బాణుడు
44. హర్షుడి తొలి రాజధాని ఏది?
   1) కనోజ్ 2) ఉజ్జయిని
   3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం
45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
   1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
   3) సి–యూ–కి 4) ఫో–కో–కి
46. 'సకలోత్తరాపథేశ్వరుడు' అనేది ఎవరి బిరుదు?
   1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
   3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు
47. హర్షుడి వంశం ఏది?
   1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
   3) ప్రతీహార 4) గహద్వాల
48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
   1) నాగానందం 2) చండీ శతకం
   3) రత్నావళి 4) ప్రియదర్శిక
49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
   1) యమున 2) గోమతి
   3) నర్మద 4) కావేరి
50. 'రాజశ్రీ' ఎవరు?
   1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
   3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి
51. కింది వాటిలో సరైన జత ఏది?
   1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
   2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
   3) గృహవర్మ – మౌఖరి వంశం
   4) పైవన్నీ సరైనవే
52. జతపరచండి.

పదజాలం
i) రాజస్థానీయ
ii) మహాబలాధీకృత
iii) భాండాగారాధీకృత
iv) తుల్యమేయ
v) ధ్రువాధికరణ

అర్థం
a) కోశాధికారి
b) అమ్మకం పన్ను
c) పన్ను వసూలు చేసే అధికారి
d) సేనాపతి
e) విదేశీ వ్యవహారాలు

   1) i-e, ii-d, iii-c, iv-b, v-a
   2) i-e, ii-b, iii-c, iv-d, v-a
   3) i-c, ii-d, iii-a, iv-b, v-e
   4) i-e, ii-d, iii-a, iv-b, v-c
53. సి–యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
   1) ఉల్లి, వెల్లుల్లి
   2) మిరపకాయ, కందిపప్పు
   3) అల్లం, మెంతులు
   4) పెసరపప్పు, మినప పప్పు
54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
   1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
   3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు
55. 'దానధర్మ క్షేత్రం' అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
   1) కనోజ్ 2) అజ్మీర్
   3) ప్రయాగ 4) శ్రీనగర్
56. హర్షుడి తండ్రి ఎవరు?
   1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
   3) ప్రభాకర వర్ధనుడు
   4) భాస్కర వర్మ
57. కింది వాటిలో సరైన జత ఏది?
   1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
   2) కామరూప – అసోం
   3) సోమోద్భవ – నర్మదా నది
   4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			

మౌలికాంశాలపై పట్టు సాధిస్తే సమాధానాలు సులువే!



సూర సత్యనారాయణ
ప్రిన్సిపల్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, శేరిలింగంపల్లి.

'నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని సమర్థంగా అమలు చేసేలా పదో తరగతి జీవ శాస్త్రంలో అధ్యాయాలను పొందుపర్చారు. విద్యార్థులు ప్రతి పాఠ్య భాగంలోని మౌలికాంశాలపై పట్టు సాధిస్తే, ప్రశ్నలను ఏ రూపంలో ఇచ్చినా సులభంగా సమాధానాలు రాయొచ్చు.

పదో తరగతి బయాలజీ ప్రత్యేకం

అధ్యాయాల విశ్లేషణ

జీవశాస్త్రంలో మొత్తం పది అధ్యాయాలున్నాయి. అవి

1) పోషణ – ఆహార సరఫరా వ్యవస్థ
2) శ్వాసక్రియ – శక్తి ఉత్పాదక వ్యవస్థ
3) ప్రసరణ – పదార్థ రవాణా వ్యవస్థ
4) విసర్జన – వ్యర్థాల తొలగింపు వ్యవస్థ
5) నియంత్రణ – సమన్వయ వ్యవస్థ
6) ప్రత్యుత్పత్తి – పునరుత్పాదక వ్యవస్థ
7) జీవక్రియలో సమన్వయం
8) అనువంశికత
9) మన పర్యావరణం – మన బాధ్యత
10) సహజ వనరులు

సీసీఈ విధానంలో అధ్యాయాల వారీగా వెయిటేజీ ఉండదు. పబ్లిక్ పరీక్షల్లో విద్యా ప్రమాణాలకు మాత్రమే వెయిటేజీ ఉంటుంది.

విద్యా ప్రమాణాలు

విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పన చేయడం	10%	04
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	06
సమాచార సేకరణ, నైపుణ్యాలు, ప్రాజెక్ట్ పనులు	15%	06
బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం	10%	04
అభినందించడం, సౌందర్యాత్మక స్పృహ కలిగి ఉండటం, విలువలు పాటించడం, నిజ జీవిత వినియోగం, జీవ వైవిధ్యంపై సానుభూతి కలిగి ఉండటం	10%	04
మొత్తం	**100%**	**40**

- విద్యార్థులు విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజీని దృష్టిలో ఉంచుకొని పాఠ్యాంశాలను అధ్యయనం చేయాలి.
- ప్రతి పాఠం చివర ఇచ్చిన కీలక పదాలను నిర్వచన రూపంలో చదవాలి.
- ప్రతి టాపిక్‌ను మైండ్ మ్యాపింగ్ విధానంలో చదివితే బాగా గుర్తుంటుంది.
- ప్రతి యూనిట్‌ను క్షుణ్నంగా చదవాలి, బట్టీపట్టే విధానాన్ని పూర్తిగా మానుకోవాలి.
- ప్రయోగాలు సొంతంగా చేయాలి. వాటికి సంబంధించిన అంశాలను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించి వివరంగా నమోదు చేసుకోవాలి.
- ప్రతి పాఠం చివర ఉన్న ప్రశ్నలను మాదిరి ప్రశ్నలుగా తీసుకొని అధ్యయనం చేయాలి.
- ఫ్లో చార్ట్‌లు, రేఖా చిత్రాలు, పటాలు, సరిపోల్చుకునే టేబుళ్లు, ప్యాసేజ్‌లకు సంబంధించినవి బాగా సాధన చేయాలి.
- పాఠ్యాంశంలోని విషయాల ఆధారంగా సొంతంగా నోట్స్ రూపొందించుకోవాలి.
- పాఠంలో ఇచ్చిన విషయాల గురించి ఆలోచించాలి, చర్చించాలి. ఆ విషయాలను నిత్య జీవిత అంశాలతో అన్వయించుకుంటూ చదవాలి.
- పాఠ్య పుస్తకంలోని సమాచారంతోపాటు గ్రంథాలయం, ప్రయోగశాల, ఇంటర్నెట్, క్షేత్ర పర్యటనలు, వృత్తి నిపుణులను కలవడం ద్వారా కావాల్సినంత సమాచారాన్ని సేకరించాలి.
- మూల్యాంకనానికి సంబంధించి నిర్దిష్ట నమూనాలో 'కీ' ఉండదు. కాబట్టి ప్రశ్నకు సంబంధించిన జవాబులు కచ్చితంగా ఇలానే రాయాలి అనే నియమం లేదు. అందువల్ల విద్యార్థులు స్వేచ్ఛగా, విశ్లేషణాత్మకంగా జవాబులు రాయొచ్చు.

ప్రశ్నపత్రం - ప్రశ్నల సరళి

టెన్త్ పబ్లిక్ పరీక్షలో జీవశాస్త్ర ప్రశ్నపత్రం 40 మార్కులకు ఉంటుంది. సమయం 2 గంటల 45 నిమిషాలు. ప్రశ్నపత్రం చదవడానికి 15 నిమిషాల సమయాన్ని అదనంగా ఇస్తున్నారు.

సెక్షన్-1

క్రమసంఖ్య 1 నుంచి 4 వరకు వ్యాస రూప ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు 4 మార్కులు 4×4=16. ఈ నాలుగు ప్రశ్నలకు ఇంటర్నల్ చాయిస్ ఉంటుంది.

సెక్షన్-2

క్రమసంఖ్య 5 నుంచి 10 వరకు స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. వీటికి నాలుగు లేదా ఐదు వాక్యాల్లో జవాబులు రాయాలి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు 2×6=12 వీటికి చాయిస్ ఉండదు.

సెక్షన్-3

క్రమ సంఖ్య 11 నుంచి 17 వరకు అతి స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు 1×7=7. ఈ ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయాలి.

సెక్షన్-4

క్రమసంఖ్య 18 నుంచి 27 వరకు బహుళైచ్ఛిక సమాధాన తరహా (మల్టిపుల్ చాయిస్) ప్రశ్నలుంటాయి. ఒక్కో ప్రశ్నకు అరమార్కు కేటాయించారు. ½×10=5.

పరీక్ష విధానం - ఉత్తీర్ణత లక్ష్యం

వార్షిక పబ్లిక్ పరీక్షలో భౌతిక, రసాయన శాస్త్రం 40 మార్కులకు, జీవశాస్త్రం 40 మార్కులకు ఉంటాయి. రెండు పేపర్లు కలిపి 80 మార్కుల్లో ప్రతి విద్యార్థి కనీసం 28 మార్కులు (35 శాతం) సాధిస్తే ఉత్తీర్ణులుగా పరిగణిస్తారు.

నిర్మాణాత్మక మూల్యాంకనం

భౌతిక రసాయన, జీవశాస్త్రాలకు సంబంధించి 20 మార్కులను నిర్మాణాత్మక మూల్యాంకనానికి (Formative Assesment) కేటాయించారు. ఈ నిర్మాణాత్మక మూల్యాంకనంలో కనీస మార్కులు సాధించాలనే నియమం లేదు.

The validity of the GST registration?



K.V. Gnana Kumar
Director, DBS, Hyderabad

BANK POs, Clerks — Banking Awareness Special

Model Questions

1. The Banking Ombudsman may reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
   a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
   b) If it requires consideration of elaborate documentary and oral evidence
   c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
   d) If the complaint is without any sufficient cause
   e) All the above
2. Who among the following set up the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)?
   a) GOI b) Ministry of MSME
   c) SIDBI d) a & c
   e) Reserve Bank of India
3. Who among the following can issue Commercial Paper(CP)?
   a) Corporates
   b) Primary Dealers
   c) All India Financial Institutions
   d) a, b, & c e) a & b only
4. As per the latest audited balance sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate would be eligible to issue CP.
   a) 4 b) 3 c) 2
   d) 5 e) None of these
5. Compensation amount not exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
   a) 1 b) 2 c) 3
   d) 5 e) None of these
6. As per the existing Priority Sector guidelines Which of the following categories are there?
   a) Export Credit b) Agriculture
   c) Social Infrastructure
   d) Renewable Energy
   e) All of these
7. Currency note of Rs. 500 will have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
   a) 3 b) 4 c) 6 d) 7 e) 8
8. Which of the following forms are used for Acknowledgement of registration for GST?
   a) Form GSTR -1
   b) Form GSTR -2
   c) Form GST REG-02
   d) Form GST REG
   e) None of these
9. If the fourth letter in PAN CARD is 'P' then it denotes _____:
   a) Company b) Firm
   c) Person d) Trust
   e) HUF
10. The validity of the GST registration certificate is:
    a) One year b) Two years
    c) Five years
    d) Valid till it is canceled
    e) None of these
11. The Headquarters of TransUnion CIBIL is located in _________ :
    a) Chennai b) Kolkatta
    c) Mumbai d) Bengaluru
    e) None of these
12. Net Owned Funds of a Non-Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
    a) 100 Lakh b) 150 Lakh
    c) 200 Lakh d) 250 Lakh
    e) None of these
13. In NRE account "R" stands for:
    a) Residential b) Recoverable
    c) Resident d) Residual
    e) None of these
14. Bharat Nirman is a four-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
    a) Irrigation & water supply
    b) Electrification c) Housing
    d) Telecommunication & connectivity
    e) All the above
15. NIXI stands for:
    a) National & International Exchange of India
    b) National Internet Exchange of India
    c) National Inter Exchange Interest
    d) None of the above
    e) National Industrial Exchange of India
16. The present chairman of the US Federal Reserve is:
    a) Alan Greenspan
    b) Gordon Brounes
    c) Janet Yellen d) George Bush
    e) Ben Bernanke
17. The name of Microsoft Corporation India's IT initiative for setting up IT kiosks in rural areas is named:
    a) Aadhar b) Saksham
    c) Swadhan d) Shakthi
    e) Pradhan
18. The Demutualisation Ordinance amending the Securities Contracts (Regulation) Act, 1956 deals with:
    a) Operations of foreign mutual funds in India
    b) Rules and regulations for issue of different securities in the capital market
    c) Compulsory corporatisation of stock exchanges to bring about transparency and efficiency in their operations
    d) Process of converting paper based securities into electronic form
    e) Only a & b

KEY

1) e	2) d	3) d	4) a
5) a	6) e	7) d	8) c
9) c	10) d	11) c	12) c
13) c	14) e	15) b	16) c
17) b	18) c		

గుర్తించండి

raft	b	p	b	i	h	t	h	b	b
hike	r	g	r	k	w	n	i	w	r
kiwi	e	l	a	z	m	f	k	j	a
branch	h	o	n	a	v	o	e	o	f
sweater	c	g	c	p	b	n	u	p	t
teacher	a	v	h	j	g	q	z	t	u
lolipop	e	c	n	z	t	i	w	i	k
log	t	r	e	t	a	e	w	s	t
	i	l	o	l	i	p	o	p	j



పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి



ఔనా!




డచ్ దేశస్థులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం

కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



ఆహార శాస్త్ర సాంకేతిక విద్యార్థులకు

ఉజ్వల భవిష్యత్

వర్ని (బాన్సువాడ): ఆహార శాస్త్ర సాంకేతిక కోర్సు చేసే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రుద్రూర్ మండలంలో అక్బర్‌నగర్ శివారులో గల పరిశోధన కేంద్రంలో రూ.16కోట్ల వ్యయంతో నిర్మించిన ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ భవనాన్ని బుధవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంతో పాటు వ్యవసాయ అనుబంధ విద్యకు ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ దేశంలో ఫుడ్ సైన్స్ టెక్నాలజీ కళాశాలలు 13 మాత్రమే ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలో ఇది ఏకైక కళాశాల అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత రెండు వ్యవసాయ కళాశాలలు, నాలుగు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలు మంజూరు చేశామన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ఇటీవల సంగారెడ్డి, జోగిపేట్, బసంత్ పూర్‌లో అన్ని వసతులతో కూడిన వ్యవసాయ కళాశాల భవనాలను ప్రారంభించామన్నారు. ప్రభుత్వం అన్ని వసతులను కల్పిస్తుందని, విద్యార్థులు ప్రశాంత వాతవరణంలో శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు.

ఫుడ్ టెక్నాలజీ కళాశాలకు అవసరమైన బోధన, బోధనేతర సిబ్బందని శాశ్వత ప్రాతిపదికన నియమిస్తామన్నారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమల స్థాపనలో అసక్తి ఉన్న వారికి ప్రభుత్వం రెడ్ కార్పెట్ వేస్తుందన్నారు. విద్యుత్‌కు, నీటికి కొరత లేదని, రూ.ఐదు కోట్లకు పైబడిన పరిశ్రమలు స్థాపించాలకునే వారికి ప్రభుత్వం 15 రోజుల్లోనే అనుమతి ఇస్తుందన్నారు. రైతులు కోరితే వచ్చే యాసంగి నుంచి 24 గంటల విద్యుత్ సరాఫరా చేస్తామన్నారు. జూన్ నాటికి కాళేశ్వరం జలాలను నిజాంసాగర్ ప్రాజెక్టులోకి తెస్తామన్నారు. ఎంపీ బీబీ పాటిల్, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రవీణ్‌రావ్, జెడ్పీ చైర్మన్ దఫేదర్ రాజు, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎంపీపీ చింగ్లీబాయి, జెడ్పీటీసీ సభ్యుడు విజయభాస్కర్ రెడ్డి, పరిశోధన కేంద్రం అధిపతి శ్రీనివాస్, కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త పద్మావేణి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

అర్హులకే పథకాలు అందేలా చూడాలి

వర్ని (బాన్సువాడ): ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాల్సిన బాధ్యత టీఆర్‌ఎస్ కార్యకర్తలదేనని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం వర్నిలో నిర్వహించిన బాన్సువాడ నియోజకవర్గ టీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. సెప్టెంబర్ 9 లోపు రెవెన్యూ గ్రామాల వారీగా గ్రామ స్థాయిలో 15 మందితో, మండల, జిల్లా స్థాయిలో 24 మందితో, రాష్ట్ర స్థాయిలో 42 మంది రైతులతో సమన్వయ సమితిలను ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి వెల్లడించారు. కమిటీల్లో మహిళలకు, అన్ని కులాల వారికి అవకాశం కల్పించాలన్నారు. ఈ ప్రక్రియ పూర్తి చేసి 10 నుంచి 14 వ తేదీ వరకు వర్క్ షాపు ఏర్పాటు చేస్తామన్నారు. దీనికోసం రిసోర్సు పర్సన్‌ల నియామకం చేస్తున్నామన్నారు. అసంఘటితంగా ఉన్న రైతులను సంఘటితం చేసి వారు పండించిన పంటకు వారే మద్దతు ధర చెప్పడానికి అధికారికంగా రైతు సమన్వయ సమితిలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్ని, కోటగిరి, రుద్రూర్, బాన్సువాడ, నస్రుల్లబాద్, బీర్కూర్ మండలాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

కామారెడ్డి అర్బన్: శ్యామ్ ప్రసాద్ ముఖర్జి రూర్బన్ పథకం కింద అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి క్షేత్ర స్థాయిలో అధికారులందరూ పని చేయాలని జాయింట్ కలెక్టర్ సత్తయ్య సూచించారు. రూర్బన్ పథకం కింద ఎంపికైన జుక్కల్ మండల అధికారులు, సర్పంచ్‌లు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన బుధవారం కామారెడ్డి జనహితలో సమావేశమయ్యారు. ఈ పథకం కింద జుక్కల్‌కు మూడేళ్లలో రూ.150 కోట్ల నిధులు వస్తాయని చెప్పారు. తొలి విడతలో పాఠశాలలకు ప్రహరీల నిర్మాణం, మార్కెట్ యార్డు, గిడ్డంగుల నిర్మాణం, ధాన్యం ఆరబెట్టే ప్లాట్‌ఫారాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, బస్ షెల్టర్ల నిర్మాణం చేపట్టనున్నట్లు జేసీ వివరించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం వంద శాతం పూర్తి కావాలని, మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేసిన స్వచ్ఛదూత్‌లకు రూ.2వేల చొప్పున ఇవ్వనున్నట్లు చెప్పారు. గ్రామ సర్పంచ్, రేషన్ డీలర్, ఉపాధి హామీ సిబ్బంది ఒక స్వచ్ఛ గ్రూప్‌గా ఏర్పడి బహిరంగ మల విసర్జనకు వెళ్లే వారికి అవగాహన కల్పించి, మరుగుదొడ్లు నిర్మించుకునేలా చూడాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం నుంచి జీనవభృతి, పెన్షన్ పొందే కుటుంబాలు కచ్చితంగా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, లేకుంటే పెన్షన్లు నిలిపి వేయాలని ఆదేశించారు. అలాగే రేషన్ బియ్యాన్ని కూడా నిలిపి వేయాలని సూచించారు. డీఆర్‌డీవో పీడీ చంద్రమోహన్‌రెడ్డి, బాన్సువాడ ఆర్డీవో రాజేశ్వర్, పంచాయతీరాజ్ ఈఈ తిరుపతి, ఉద్యాన శాఖ ఏడీ శేఖర్, జుక్కల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జేసీ సత్తయ్య


హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

ఉన్నత విలువలతో కూడినది ఉపాధ్యాయ వృత్తి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్‌గా ఆర్థికశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ.పున్నయ్య నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం వీసీ ప్రొఫెసర్ పి.సాంబయ్య పున్నయ్యకు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉన్నత విలువలతో కూడుకున్నదని, మంచి ఉపాధ్యాయులతోనే మంచి పౌరులు తయారవుతారన్నారు. మంచి పౌరులతోనే మంచి సమాజం రూపుదిద్దుకుంటుందన్నారు. ఆధునిక సమాజానికి అవసరమయ్యే మెళకువలతో సిలబస్ తయారీలో మార్పులు తేవాలని సూచించారు. సారంగపూర్‌లోని ఎడ్యుకేషన్ కళాశాలకు మంచి గుర్తింపు తేవాలని పున్నయ్యను ఆదేశించారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన వీసీ సాంబయ్యకు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విద్యావర్ధిని లకు పున్నయ్య కృతజ్ఞతలు తెలిపారు.

ఇన్‌చార్జి బీవోఎస్‌గా సంపత్

తెలంగాణ యూనివర్సిటీ అప్లయిడ్ ఎకనామిక్స్ ఇన్‌చార్జి బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బీవోఎస్) చైర్‌పర్సన్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ సంపత్ నియమితులయ్యారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి


ర్యాలీలో పాల్గొన్న ఉద్యోగులు

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిజామాబాద్, కా మారెడ్డి జిల్లాలకు చెందిన ఉద్యోగులు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు టీఎ న్జీవోస్ భవన్ నుంచి కలెక్టరేట్‌కు ర్యాలీ గా వచ్చి ధర్నా చేశారు. గెజిటెడ్ అధికా రుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎ దుట ధర్నా నిర్వహించి ఇన్‌చార్జి ఆర్డీవో వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే రెవెన్యూ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో అన్ని క్యాడర్‌ల ఉ ద్యోగులు కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగ సం ఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ విధానం అమలు పట్ల అనుసరిస్తున్న విధానాలకు ఉద్యోగులు వ్యతిరేకమన్నారు. సాధారణ పెన్షన్‌కు స్వస్తి పలికి, 2004 సెప్టెంబర్ 1 నుంచి సీపీఎస్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తెరపైకి తెచ్చి ఉద్యోగులకు అన్యాయం చేసిందన్నారు. నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులకు తీవ్ర నష్ట వాటిల్లుతుందని, కష్టపడిన సొమ్మును కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. కేంద్రం ఈ విషయంలో దిగి వచ్చే వరకు రోజుకో రీతిలో ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు చేస్తామన్నారు. నిరసన, ధర్నా కార్యక్రమాల్లో ఉద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, కృపాల్‌సింగ్, గజిటెడ్ అధికా రుల సం ఘం జిల్లా అధ్యక్షుడు బాబు రాం, గం గాకిషన్, రెవెన్యూ ఉద్యోగుల సం ఘం జిల్లా నాయకుడు రమణ్ రె డ్డి, వైద్యులు విశాల్, హరికృష్ణ, బన్సీలాల్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'వైఎస్' స్మారక క్రీడలు


పాఠశాల స్థాయి విన్నర్, రన్నర్ జట్లు

నిజామాబాద్ స్పోర్ట్స్(నిజామాబాద్ అర్బన్): దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని నగరంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. వైఎస్సార్ టోర్నీ కన్వీనర్ జయప్రసాద్ నేతృత్వంలో బుధవారం రాత్రి కలెక్టరేట్ మైదానంలో బాస్కెట్‌బాల్ టోర్నీ నిర్వహించారు. ఈ సందర్భంగా జయప్రసాద్ మాట్లాడుతూ మహానేత స్మారకార్థం ప్రతి ఏడాది క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామని, విజేతలకు సెప్టెంబర్ 2న వైఎస్ వర్ధంతి కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో బాస్కెట్ బాల్ కోచ్ నరేశ్, మేనేజర్ బెనర్జీ, సీనియర్ పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే..

సీనియర్ విభాగం: వైల్డ్‌హార్సెస్ – 1 (విన్నర్), వైల్డ్‌హార్సెస్ – 2 (రన్నర్)

పాఠశాల స్థాయిలో..

ఎస్ఆర్ ప్రైమ్ (విన్నర్), వేల్పూరు జిల్లా పరిషత్ స్కూల్ (రన్నర్)

నేడు ఫుట్‌బాల్ వన్‌డే టోర్నీ

వైఎస్సార్ స్మారక టోర్నీలో భాగంగా గురువారం వన్‌డే ఫుట్‌బాల్ టోర్నీ నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు జయప్రసాద్ తెలిపారు. ఉదయం 7.30 గంటలకు టోర్నీ ప్రారంభమవుతుందన్నారు.

హలో సాక్షి..
బాన్సువాడ : 99519 07862,
బాన్సువాడ టౌన్ : 94402 11363,
బీర్కూర్ : 97053 46569

సాక్షి కామారెడ్డి
గురువారం । ఆగస్టు । 31 । 2017

మన బాన్సువాడ





బిచ్కుంద: మండల కేంద్రంలోని 15వ వార్డులో మురికి కాలువలు సక్రమంగా లేక సీసీ రోడ్డుపై మురికి నీరు నిలువ ఉంటోంది. ప్రజలు నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతి అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని కాల నీవాసులు అంటున్నారు. అధికారులు మురికి నిలువ ఉండకుండా చూడాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9951907862
9705346578

గణపతి బప్పా మోరియా..





పిట్లం: దుబ్బతండాలో ఎడ్లబండిపై వినాయక శోభాయాత్ర, **నిజాంసాగర్:** నవోదయ విద్యాలయంలో నిమజ్జనోత్సవం..



బాన్సువాడటౌన్ : గాంధీచౌక్ వద్ద అన్నదానం



బీర్కూర్ : నృత్యాలు చేస్తున్న చిన్నారులు

నిజాంసాగర్/బాన్సువాడ టౌన్/పిట్లం/బీర్కూర్: వినాయక నిమజ్జనోత్సవాలు అప్పుడే ఆరంభమయ్యాయి. పలుచోట్ల గణనాథుడి నిమజ్జనోత్సవం ఘనంగా సాగింది. నిజాంసాగర్‌లోని జవహర్ నవోదయ, నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో చిన్నారులు ప్రతిష్ఠించిన బాలగణేష్, పిట్లం జీపీ పరిధిలోని దుబ్బ తండాలో నిమజ్జనోత్సవం ఆటపాటలతో సాగింది. విద్యార్థులు, చిన్నారులు, యువకులు ఉత్సాహంగా ముందుకు సాగారు. దుబ్బతండాలో గణపయ్యను ఎడ్లబండిపై శోభాయాత్ర నిర్వహించారు. బాన్సువాడ పట్టణంలోని గాంధీచౌక్‌లో ప్రతిష్ఠించిన గణేష్ మండపం వద్ద బుధవారం శాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం చేపట్టారు.

న్యూస్ బాక్స్

'ఉర్దూ అధ్యాపక పోస్టుల భర్తీకి సీఎం హామీ'

బాన్సువాడ టౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉర్దూ మీడియం శాశ్వత అధ్యాపకుల భర్తీకి సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని ఎంఐఎం మండల అధ్యక్షుడు సయిద్‌ఖాన్ అన్నారు. బుధవారం బాన్సువాడ ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 10 ఏళ్ల క్రితం ఉర్దూ మీడియం కళాశాలను ఏర్పాటు చేశారన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఔట్ సోర్సింగ్ నియామకాలపై లెక్చరర్లను నియమించారన్నారు. ప్రస్తుతం వారు కూడా వేతనాలు పెంచాలని సమ్మె చేస్తున్నారన్నారు. ప్రస్తుతం ఉర్దూ మీడియంలో 300 విద్యార్థులు చదువుతున్నారన్నారు. సమస్యను సీఎంకు చెప్పగా స్పందించి త్వరలో శాశ్వత అధ్యాపకుల భర్తీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎంఐఎం నాయకులు అర్బస్, అంజాద్‌ఖాన్, ముఖీంహైమద్, ఉస్సేన్‌ఖాన్ ఉన్నారు.

తాటిపత్రుల పంపిణీపై రైతుల ఆందోళన

జుక్కల్: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన తాటిపత్రుల పంపిణీ ఆందోళనకు దారి తీసింది. రెండు రోజులుగా ఏవో కార్యాలయంలో తాటిపత్రులు పంపిణీ చేస్తున్నారు. మండలానికి కేవలం 150 మాత్రమే వచ్చాయి. దీంతో రైతులు తాటిపత్రుల కోసం అధిక సంఖ్యలో వచ్చారు. బ్యాంకు నుంచి డీడీలు తెచ్చిన రైతులు తాటిపత్రుల కోసం వ్యవసాయ కార్యాలయం ఎదుట బారులు తీరారు. ఒక్కోటి రూ.1250కు అందిస్తున్నారు. ఆన్‌లైన్ చార్జీల పేరిట రూ.వంద అదనంగా తీసుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. సరిపడ పంపిణీ చేయాలని కోరుతున్నారు.

ఆటపాటల ద్వారా విద్యనందించాలి

బీర్కూర్: అంగన్‌వాడీ కార్యకర్తలు చిన్నారులకు ఆటపాటల ద్వారా పూర్వప్రాథమిక విద్య అందించాలని స్త్రీశిశు సంక్షేమశాఖ మండల సూపర్‌వైజర్ వాణి అన్నారు. బుధవారం ఆమె మండలంలోని దామరంచ గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. గ్రామ సర్పంచ్ శంకర్‌తో కలిసి 18 మంది చిన్నారులకు ఐడెంటిటీ కార్డులు, బెల్టు, టైలను అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్త చుక్కమ్మ ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

పట్టణ రూపు రేఖలు మార్చుతాం

- ప్రణాళికా బద్ధంగా నిర్మాణాలు చేపట్టాలి
- మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి

బాన్సువాడ: పట్టణ రూపు రేఖలను పూర్తిగా మార్చివేస్తున్నామని, అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం చేయకుండా అధికారులు, కాంట్రాక్టర్లు ప్రణాళికా బద్ధంగా పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నివాసంలో ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, మిషన్ భగీరథకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, డిప్యూటీ ఈఈలు, ఏఈఈలతో సమావేశమయ్యారు. మంత్రి మాట్లాడుతూ పట్టణంలో సుమారు రూ.7 కోట్లతో డ్రెయినేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. 50 ఫీట్ల వెడల్పుతో రోడ్లను వేయడం ద్వారా సువిశాలంగా మారుతాయన్నారు. డ్రెయినేజీల నిర్మాణంలో జాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ఎత్తు పల్లాలను సెట్ చేసి, నీరు సునాయసంగా వెళ్ళేలా



అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి పోచారం

నిర్మాణం చేయాలన్నారు. సీసీ రోడ్లలో నాణ్యత ఉండాలని, లోపిస్తే కాంట్రాక్టర్‌పై చర్యలు తప్పవన్నారు. విద్యుత్‌శాఖ వారు ఎప్పటికప్పుడు స్తంభాలను తొలగించి పనులకు సహకరించాలన్నారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తే త్వరగా బాన్సువాడ పట్టణం అందంగా తయారవుతుందన్నారు. జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్, టీఆర్ఎస్ నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి, ఎజాస్, అంజిరెడ్డి, ఎర్వల కృష్ణారెడ్డి, నార్ల సురేష్, అధికారులు పాల్గొన్నారు.

ఒంటికాలిపై నిలబడి నిరసన

బాన్సువాడ టౌన్: పట్టణంలోని డిపో కండక్టర్లకు, డ్రైవర్లకు పని భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష బుధవారంతో తొమ్మిదో రోజుకు చేరింది. దీక్షలో కార్మికులు ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దుబాస్ రాములు మాట్లాడుతూ కార్మికులు అడుగుతున్న విషయాలపై సంస్థ యాజమాన్యం, అధికారులు స్పందించి న్యాయం చేయాలన్నారు. గతంలో ఉండే మాదిరిగానే స్పెషల్ లీవ్‌లు ఇవ్వాలని ఆయన సూచించారు. దీక్ష చేస్తున్న కార్మికులకు సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. దీక్షలో కార్మిక సంఘం నాయకులు



మల్లయ్య, గిరిధర్, నారాయణ, హుస్సేన్, కార్మికులు శంకర్ గౌడ్, గంగాధర్, నరేందర్, విశ్వేశ్వర్, బలరాం, హన్మంతు, యాదవ్‌రావు, కృష్ణమోహన్, సుభాష్, నందకిషోర్ ఉన్నారు.

గణపయ్యకు ఘనమైన పూజలు



బిచ్కుంద: గణపతి భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో మండపాలకు వెళ్లి ప్రతినిత్యం పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటున్నారు. అన్నదాన కార్యక్రమాలు, పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేసి మొక్కోలు తీర్చుకొని ప్రసాదాలు పంచుతున్నారు.

లోకల్ వాయిస్

ఉపాధ్యాయులను నియమించాలి



బిచ్కుంద: మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో రెగ్యూలర్ ఉపాధ్యాయులను నియమించాలి. ఒక్క ఉపాధ్యాయుడు కూడా లేక పిల్లల చదువులు సాగడం లేదు. సంవత్సరం నుంచి ఉపాధ్యాయులు లేరు. ధికారులు స్పందించి కనీసం డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయుడిని నియమించాలి.

–శేక్ హుస్సేన్, బిచ్కుంద.



సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాటం





బాన్సువాడటౌన్: పట్టణంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు, నిజాంసాగర్: వినతి పత్రమిస్తూ.., బీర్కూర్: తహసీల్దార్‌కు సెలవు పత్రాలు..

బాన్సువాడ టౌన్: సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎస్టీ, ఎస్సీ ఉపాధ్యాయులందరూ సాముహిక సెలవు పెట్టనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లచ్చిరాంనాయక్ అన్నారు. బుధవారం బాన్సువాడ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 1న సామూహిక సెలవు పెట్టి కలెక్టర్‌కు మెమోరాండం సమర్పిస్తామన్నారు. ఉపాధ్యాయులకు సీపీఎస్ పెనుభూతంలా మారిందన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసే వరకు ఉపాధ్యాయుల సంఘాలతో కలిసి పోరాటం చేస్తామన్నారు. సంఘం నాయకులు విఠల్, ప్రతాప్‌సింగ్, చంద్రశేఖర్, హిరాలాల్, శంకర్‌నాయక్, గోపి, లక్ష్మణ్ ఉన్నారు.

సామూహిక సెలువుకు సహకరించాలి

నిజాంసాగర్: సెప్టెంబర్ ఒకటిన నిర్వహించనున్న 'కిలాఫత్ దివస్' సందర్భంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు సామూహిక సెలువు పెట్టి నిరసనకు సహకరించాలని సీపీఎస్ మండల అధ్యక్షుడు సురేందర్ కోరారు. ఈ మేరకు బుధవారం మండలంలోని అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు, ఉద్యోగులను కలిసి వారు వినతి పత్రం అందించారు. 1న జిల్లా కేంద్రంలో చేపట్టే మహాధర్నా, ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, కార్యదర్శి సంతోష్, పండరి, కృష్ణాగౌడ్ ఉన్నారు.

ఖిలాఫత్ దివస్‌ను విజయవంతం చేస్తాం

బీర్కూర్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ ఒకటిన నిర్వహించే ఖిలాఫత్ దివస్‌లో తాము పాల్గొని విజయవంతం చేస్తామని బీర్కూర్ మండల వీఆర్వోలు, సిబ్బంది అన్నారు. బుధవారం వారు బీర్కూర్ తహసీల్దార్ కిష్టానాయక్‌కు సామూహిక సెలవు పత్రాలను అందించి మాట్లాడారు. సీపీఎస్‌తో 2004 తర్వాత ఉద్యోగాలకు ఎంపికైన వారు తీవ్రంగా నష్ట పోతున్నారన్నారు. గిర్దావర్ రాజేష్, జూనియర్ అసిస్టెంట్ ప్రియాంక, వీఆర్వోలు, సిబ్బంది ఉన్నారు.

నెలరోజుల్లో మరుగుదొడ్లు పూర్తి చేయాలి



గాలీపూర్‌లో మాట్లాడుతున్న ఎంపీడీవో

నిజాంసాగర్: ఇంటింటా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి పారిశుధ్యానికి సహకరించాలని ఎంపీడీవో రాములునాయక్ సూచించారు. బుధవారం మండలంలోని గాలీపూర్‌లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై గ్రామస్తులతో ఆయన సమావేశమయ్యారు. ఇంటింటా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టిన వారికి ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. మరుగుదొడ్డి లేని కుటుంబాలవారు వారం రోజుల్లో నిర్మాణాలు ప్రారంభించాలన్నారు. అక్టోబర్ 2 నాటికి ఇంటింటా వ్యక్తిగత మరుగుదొడ్డితో పాటు వాటిని ఉపయోగించాలని తెలిపారు. సమావేశంలో ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు జయశ్రీ, బాల్‌సింగ్, క్షేత్ర సహాయకుడు రాములు ఉన్నారు.

గడువులోగా నిర్మించుకోవాలి..

బీర్కూర్: సెప్టెంబర్ 25లోపు ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో భరత్‌కుమార్ సూచించారు. బుధవారం ఆయన మండలంలోని దామరంచలో మరుగుదొడ్ల పురోగతిపై గ్రామస్తులతో మాట్లాడారు. మహిళల ఆత్మగౌరవం కాపాడాలంటే ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. వారంతా ప్రభుత్వ సాయంతో మరుగుదొడ్లు కట్టుకునేలా ప్రోత్సహించాలన్నారు. గ్రామసర్పంచ్ బోయిని శంకర్, ఎంపీటీసీ గంగారాం, ఏపీవో మనోహర్, ఈసీ హలీం అక్మల్, ఐకేపీ ఏపీఎం గంగాధర్ ఉన్నారు.

వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడికి సన్మానం



కైలాస్ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న సంఘ సభ్యులు

పిట్లం: మండల కేంద్రంలోని ఆర్య వైశ్య భవనంలో గణేష్ మండపానికి విచ్చేసిన వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కై లాస్ శ్రీనివాస్‌కు బుధవారం పిట్లం మండల అధ్యక్షుడు పత్తి సతీష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య భవనంలో గణేష్ మండపం 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి నిత్యం అన్నదానం, రాత్రి అల్పాహారం నిర్వహిస్తున్నారు. మహా గణపతి వద్ద ప్రతి నిత్యం మహిళలతో సామూహిక పుజలు, గణపతి హోమం, గర్భాభిషేకం, కనకాభిషేకం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో వైశ్య సంఘం సభ్యులు బోడ్లరాజు, మండలి శ్రీను, ఉప్పు ప్రేమ్, రామకృష్ణ, విజయ్‌కుమార్, చంద్ర శేఖర్, సుభాష్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీపై అవగాహన



డీలర్లతో మాట్లాడుతున్న తహసీల్దార్ గోవర్ధన్

బిచ్కుంద: ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ చేయనున్నందున బుధవారం రేషన్ డీలర్లకు తహసీల్దార్ గోవర్ధన్ అవగాహన కల్పించారు. రేషన్ కార్డులలో 18 ఏళ్లు నిండిన యువతి, మహిళలను గుర్తించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న చీరలను ప్రజాప్రతినిధులతో కలిసి మహిళలకు పంపిణీ చేయాలన్నారు. డాటా ఎంట్రీలు వేగవంతంగా చేయాలని నిర్లక్ష్యం చేయరాదన్నారు. సరుకులు అందరికీ అందేలా చూడాలని 15వ తేదీ వరకు షాపులు తెరిచి ఉంచాలని, రికార్డులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు.

ఎమ్మార్ వ్యాక్సినేషన్ పరిశీలన

నిజాంసాగర్: మండలంలోని హసన్‌పల్లి, సుల్తాన్‌నగర్, మాగిల్లో బుధవారం నిర్వహించిన మీజిల్స్, రూబెల్లా టీకాలను బుధవారం పరిశీలకుడు కృష్ణ పరిశీలించారు. గ్రామాల్లో తొమ్మిది నెలల నుంచి 16 ఏళ్లలోపు పిల్లలకు ఎమ్మార్ టీకాలను తప్పనిసరిగా వేయించాలని ఆయన కోరారు. వైద్యుడు నాగయ్య, సిబ్బంది సునీత, సుభాష్, సవిత, ఫర్హానా ఉన్నారు.

ప్రతి చిన్నారికి వ్యాక్సిన్ ఇప్పించాలి

బీర్కూర్: పదిహేనేళ్ళలోపు పిల్లలందరికీ మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌ను తల్లిదండ్రులు తప్పకుండా ఇప్పించాలని బీర్కూర్ పీహెచ్‌సీ సీహెచ్‌వో సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో చిన్నారులకు టీకాలు వేయించారు. సూపర్‌వైజర్ నీలవేణి, ఆరోగ్య, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

రూర్బన్ సమీక్షకు తరలిన అధికారులు

జుక్కల్: మండలంలోని వివిధ శాఖల అధికారులు బుధవారం జిల్లా కేంద్రానికి వెళ్లారు. గత నెలలో కలెక్టర్ రూర్బన్‌పై సమీక్షను బిచ్కుందలో నిర్వహించారు. ఈసారి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేశారు. మండలంలో రూర్బన్‌పై చేపడుతున్న అభివృద్ధి పనులపై ప్రజాప్రతినిధులకు సమాచారం లేకుండా అధికారులతో సమీక్ష నిర్వహించడంపై ప్రజాప్రతినిధులు ఆగ్రహిస్తున్నారు. తాము లేకుండా అధికారులతోనే సమీక్షలు ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు.

ట్యాంక్ పనులు ప్రారంభం

పిట్లం: మండలంలోని కారెగాం, కారెగాంతండా, మండల కేంద్రంలో బుధవారం మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌ల నిర్మాణానికి టీఆర్‌ఎస్ నాయకులు భూమిపూజ చేశారు. అనంతరం జెడ్పీటీసీ ప్రతాప్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ పథకం ప్రారంభించిందన్నారు. మండలంలో 40 నూతన వాటర్ ట్యాంక్‌లను నిర్మించి డిసెంబర్ 30 నాటికి ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీరు ప్రభుత్వం అందించేందుకు ఏర్పాటు చేస్తుందన్నారు. సర్పంచ్‌లు గంగారాం, చౌళిబాయి, వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకట్‌రాం రెడ్డి, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు జగదీశ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవళిక, తహసీల్దార్ నర్సింహరావ్, ఎంపీడీవో పర్బన్న, ఎంపీటీసీ శోభ, కోఆప్షన్ సభ్యుడు కరీం, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

దుర్కిలో పోలీసుల పల్లెనిద్ర

బీర్కూర్: నస్రుల్లాబాద్ మండలంలోని దుర్కిలో మంగళవారం రాత్రి బాన్సువాడ రూరల్ సీఐ శ్రీనివాస్‌రావు, ఎస్‌ఐ గోపి పల్లెనిద్ర చేశారు. గ్రామస్తులతో సమావేశమై సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కులమతాలకు అతీతంగా జీవించాలన్నారు. నిమజ్జనం, బక్రీద్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.

Zone Guide

నేడు గొర్రెల పెంపకందారులకు అవగాహన

మద్నూర్: మండల కేంద్రంలోని పశువైద్యశాలలో గురువారం గొర్రెల పెంపకందారులకు అవగాహన కల్పించనున్నట్లు పశువైద్యాధికారి వినీత్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం అందించిన గొర్రెలు అనారోగ్యంతో మృతి చెందుతున్నాయన్నారు. అనారోగ్యమైన గొర్రెలను ప్రభుత్వం పంపిణీ చేసిందని అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. ఉదయం 10గంటలకు అవగాహన సదస్సు ప్రారంభమవుతుందని ఆయన చెప్పారు.

నేడు మండల కేంద్రంలో ఎమ్మార్ టీకాలు

మద్నూర్: మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, ఆస్పత్రుల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం ఎమ్మార్ టీకాలు వేయనున్నట్లు వైద్యశాఖ సిబ్బంది తెలిపారు. తట్టు, రూబెల్లా వ్యాధుల నుంచి చిన్నారులను కాపాడుకునేందుకు ప్రభుత్వం టీకాలను వేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ టీకాలు వేయించుకోవాలని కోరారు.

నేడు గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

నిజాంసాగర్: మండలంలోని తున్కిపల్లి గ్రామంలో నిర్మించిన గ్రామ పంచాయతి భవన ప్రారంభోత్సవానికి గురువారం ఎమ్మెల్యే హన్మంత్ సింధే, జిల్లా పరిషత్ చైర్మన్ దఫేదార్ రాజు హాజరవుతున్నట్లు గ్రామసర్పంచ్ పుప్పాల లచ్చవ్వ తెలిపారు. ఉపాధి నిధులు రూ.10 లక్షలతో చేపట్టిన భవనాన్ని ప్రారంభిస్తారన్నారు. గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీసభ్యులు, నాయకులు తరలిరావాలని ఆమె కోరారు.

ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి కృషి

నిజాంసాగర్: ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తామని కమిటీ సభ్యులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న రెండో ఏఎన్‌ఎంలను కొనసాగించాలని తీర్మానించారు. అంతేకాకుండా ఆరోగ్య కేంద్రంలో ఫర్నిచర్, రక్షిత నీటిట్యాంకు నిర్మాణంతో పాటు పరికరాల కొనుగోలు చేపట్టాలని తీర్మానించారు. సమావేశంలో ఎంపీపీ బుర్జు కింది సునంద, సర్పంచ్ బేగరిరాజు, వైద్యులు శివకుమార్, నాగయ్య ఉన్నారు.

ఇంటర్వ్యూ




రాజేశ్వర్
ఏఈ,
విద్యుత్‌శాఖ

అంశం : విద్యుత్ కనెక్షన్లు

బిచ్కుంద:

- వ్యవసాయ కనెక్షన్ కోసం ఎంత మంది డీడీ కట్టారు, ట్రాన్స్‌ఫార్మర్లు ఎప్పటి వరకు వస్తాయి?
- వ్యవసాయ కనెక్షన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. 140 డీడీలు పెండింగ్‌లో ఉన్నాయి. 6 నెలల్లో ట్రాన్స్‌ఫార్మర్లు వస్తాయి. వెంటనే కనెక్షన్లు ఇస్తాం.
- వ్యవసాయానికి ఎన్ని గంటలు కరెంటు ఇస్తున్నారు?
- పంటల సాగుకు అవసరాల ఆధారంగా వరి ఎక్కుగా ఉన్న గ్రామ ఫీడర్లకు 12 గంటలు, ఆరుతడి పంటల ఫీడర్లకు 9 గంటలు ఇస్తున్నాం.
- విద్యుత్ బకాయలు మండలంలో ఎన్ని ఉన్నాయి?
- మండలంలో రూ.5 కోట్లు విద్యుత్ బకాయలు ఉన్నాయి. ప్రతి నెల రూ.50 లక్షల బిల్లులు వసూలు అవుతున్నాయి. గ్రామాల్లో స్పషన్ డ్రైవ్ ద్వారా బకాయిలు వసూలు చేస్తున్నాం.
- కనెక్షన్ కావాలంటే ఎన్ని రోజుల్లో ఇస్తారు?
- మీసేవా కేంద్రంలో దరఖాస్తు చేసి 1 కేటరిగి అయితే రూ.1,460 కేటగిరి- 2 అయితే రూ.2,085 డీడీ కట్టాలి. 7 రోజుల్లో కనెక్షన్ ఇస్తాం.

ఘనంగా శోభాయాత్ర



గణపతిని నిమజ్జనానికి తరలిస్తున్న యువకులు

నాగిరెడ్డిపేట: బొల్లారంలో బుధవారం వినాయకుడి శోభాయాత్రను నిర్వహించారు. గౌడసంఘం ఆధ్వర్యంలో చేపట్టిన గణేశ్ శోభాయాత్ర ప్రధానవీధుల గుండా సాగింది. అనంతరం గ్రామసమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, ఎంపీటీసీ సభ్యుడు ప్రభుగౌడ్, గౌడ సంఘం యూత్‌సభ్యులు మల్లిఖార్జున్‌గౌడ్, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

ధర్మారావుపేట్‌లో..

సదాశివనగర్: ధర్మారావుపేట్‌లో రెడ్డిపరివార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహాన్ని బుధవారం నిమజ్జనానికి తరలించారు. రెడ్డియువజన సభ్యులు నృత్యాలు చేస్తూ గణనాథుడిని తరలించారు.

గ్రామస్తులంతా సోదరభావంతో కలిసి ఉండాలి



పల్లె నిద్ర చేస్తున్న ఎస్సై వినయ్‌కుమార్

రామారెడ్డి: గ్రామస్తులందరూ సోదరభావంతో కలిసి మెలిసి ఉండి సహకరించుకోవాలని ఎస్సై వినయ్‌కుమార్ సూచించారు. ఉప్పల్‌వాయిలో మంగళవారం పల్లె నిద్ర చేసి గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను సర్పంచ్ అరవింద్‌గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీసులు ప్రజల రక్షణ కోసమే ఉన్నారని, ఎవరైనా సమస్యలుంటే నేరుగా పోలీసు స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ అరవింద్‌గౌడ్, ఉపసర్పంచ్ నారాయణరెడ్డి, ఉపసర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



సదాశివనగర్: ఈతరం యూత్ గణపతి



రెడ్డి యూత్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో..



అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో..



అంబేద్కర్ దళిత యువజన సంఘం..

మూషిక వాహన గజాననా..

గణనాథులకు భక్తులు ఆరో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సదాశివనగర్, రామారెడ్డి, తాడ్వాయి మండలాల్లో పూజలు చేశారు. ఈ సందర్భంగా మండపాల వద్ద యవతీయువకులు దాండియా ఆడుతూ అలరిస్తున్నారు. -సదాశివనగర్/రామారెడ్డి/తాడ్వాయి



తిర్మన్‌పల్లిలో..



మర్కల్‌లో..



రామారెడ్డి: నవయుగ యూత్ ఆధ్వర్యంలో..



తాడ్వాయిలో పూజలు చేస్తున్న ఎస్సై



లింగంపేట: మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో మురికి కాల్వలు సరిగ్గా లేక మురికి నీరు రోడ్లపైకి చేరుతోంది. దీంతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. అధికారులు, పాలకులు స్పందించి మురికి కాల్వలు బాగుచేయించాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9705346576

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తాం



ట్రీగార్డులను అందజేస్తున్న క్లబ్ సభ్యులు

రామారెడ్డి: ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులను సమకూర్చి పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని కామారెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ప్రతిభ రమేశ్ అన్నారు. ఇసన్నపల్లి ప్రాథమిక పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రీగార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో యోసెఫ్, ఎస్సై వినయ్‌కుమార్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు దామోదర్‌రెడ్డి, కైలాస్ లక్ష్మణ్, సర్పంచ్ ముచ్చమణెమ్మ, హెచ్‌ఎంలు బాలయ్య, ఉప్పల్ హెచ్‌ఎం గోవర్ధన్‌రెడ్డి, కాలభైరవ స్వామి ఆలయ చెర్మన్ గంజిసతీశ్, ఎస్‌ఎంసీ చెర్మన్ రాజేందర్ పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

నాగిరెడ్డిపేట: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ బీజేపీ నాయకులు బుధవారం నాగిరెడ్డిపేట తహసీల్దార్ మంత్రునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం తన ధోరణిని మార్చుకొని తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్రనాయకులు గుండ బాలకిషన్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రవిగౌడ్, మండలాధ్యక్షుడు శ్రీనివాస్, బీజేపీ మండలాధ్యక్షుడు హన్మాండ్లు, నాయకులు శ్రీకాంత్, సత్యనారాయణ, దుర్గేశ్, ఇమామ్ పాల్గొన్నారు.

పిల్లలను బడికి పంపించే బాధ్యత తల్లిదండ్రులదే



మాట్లాడుతున్న ఎంఈవో యోసెఫ్

సదాశివనగర్: పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపించాల్సిన కనీస బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఎంఈవో యోసెఫ్ సూచించారు. మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో బుధవారం పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వరికెల కమలాకర్‌రావు ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భానుమతి, ఉపాధ్యాయులు రాజశేఖర్, రాజేందర్, లింగమయ్య పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

తిర్మన్‌పల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈవో యోసెఫ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. త్రీఆర్స్ కార్యక్రమం గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఆయన వెంట హెచ్‌ఎం రాజు, ఉపాధ్యాయులు ఉన్నారు.

వరి పంట పరిశీలన



వరి పంటను పరిశీలిస్తున్న ఏవో

లింగంపేట: మండలంలోని శెట్పల్లి శివారులో బుధవారం ఏవో సాయి రమేశ్ వరి పంటలను పరిశీలించారు. వరి పంటకు సోకుతున్న ఉల్లి కోడు, అగ్గితెగుళ్ల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. వరి పంటకు రసాయన ఎరువులు అధికంగా వాడవద్దని సూచించారు. ఆయన వెంట ఏఈవో సాయిరమేశ్, రైతులు దుర్గయ్య, సాయిలు, సిద్ధయ్య తదితరులున్నారు.

లోకల్ వాయిస్

సీసీ రోడ్డును బాగుచేయాలి



లింగంపేట: మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి మెంగారం గైని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు ప్రధాన రోడ్డు బాగు చేయాలి. సీసీ రోడ్డు వేసి ఏడాది కాకముందే ధ్వంసమై అధ్వానంగా మారింది. రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సీసీ రోడ్డును బాగుచేయాలి.

– గడ్డం గంగాధర్, లింగంపేట



వెండితెర



ఎల్లారెడ్డి

లక్ష్మి టాకీస్:

నేనేరాజు నేనే మంత్రి

11.00, 2.00, 6.00, 9.00

మూడుచోట్ల గ్రామసభలు



రికార్డులను పరిశీలిస్తున్న రెవెన్యూ సిబ్బంది

లింగంపేట: నల్లమడుగు, పర్మళ్ల, బాణాపూర్ గ్రామాల్లో బుధవారం రైతు సమగ్ర సర్వేలో భాగంగా రెవెన్యూ సిబ్బంది రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల పట్టాపాసు బుక్కులోని భూముల వివరాలు, సర్వే నంబర్లు రికార్డుల్లో నమోదయ్యాయా లేదా అని పరిశీలించారు. భూముల క్రయవిక్రయాలు చేసిన వారి పేర్లపై రెవెన్యూ రికార్డుల్లో మార్పులు, చేర్పులు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు నారాయణ, గంగయ్య, సుజాత, ఆర్‌ఐ గణేశ్ సాయిలు పాల్గొన్నారు.

ఎస్సీ వాడ పాఠశాల తనిఖీ



వివరాలు తెలుసుకుంటున్న జెడ్పీటీసీ సభ్యుడు

గాంధారి: మండల కేంద్రంలోని ఎస్సీవాడ ప్రాథమిక పాఠశాలను బుధవారం జెడ్పీటీసీ సభ్యుడు తానాజీరావు, సర్పంచ్ సత్యం, ఎంపీడీవో సాయాగౌడ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని కాలనీ వాసులు, ఉపాధ్యాయులు కోరగా జెడ్పీటీసీ సభ్యుడు సానుకూలంగా స్పందించారు. ఆయన వెంట ఎంపీటీసీ సభ్యుడు రాంకిషన్ రావు, బెజుగం సంతోష్ ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

గాంధారి: మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో జెడ్పీటీసీ సభ్యుడు తానాజీరావు, సర్పంచ్ సత్యం, ఎంపీడీవో సాయాగౌడ్ బుధవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు రాంకిషన్‌రావు, మాజీ ఉప సర్పంచ్ బెజుగం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఆనవాయితీ కోసమేనా సభలు

- సమస్యలు పరిష్కారం కావడం లేదు
- గాంధారి మండల సమావేశంలో సభ్యుల ఆవేదన

గాంధారి: ఆనవాయితీ కోసమే మూడు నెలలకోసారి మండల సర్వసభ్యసమావేశం నిర్వహిస్తున్నారని, సమస్యలు మాత్రం పరిష్కారం కావడంలేదని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. గాంధారి పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వజీర్ యశోదా బాయి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు తానాజీరావు శాఖల వారీగా సమీక్షించారు. రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ డబ్బులు అందలేదని, రైతులందరికీ డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలో నిర్వహించిన రైతు సమగ్ర సర్వేలో భూరికార్డులు, రెవెన్యూ రికార్డులకు సరిపోలడం లేదని ఏవో యాదగిరి సభ దృష్టికి తెచ్చారు. వివిధ సాంకేతిక కారణాల వల్ల రికార్డులు సరిపోలడంలేదని మళ్లీ సర్వే చేస్తున్నామని తహసీల్దార్ తెలిపారు. సమగ్ర సర్వే పూర్తయిన తరువాత రికార్డులు సరిచేస్తామన్నారు. మండల పరిధిలో పలు గ్రామాల్లో బీటీ, సీసీ రోడ్లు, అంగన్‌వాడీ, గ్రామ పంచాయతీ భవనాల పనులు కొనసాగుతున్నాయని పీఆర్ ఏఈ తెలిపారు. మిషన్ భగీరథలో భాగంగా మండలానికి వాటర్ ట్యాంకులు మంజూరయ్యాయని, గ్రామాల్లో పైపులైన్ల కోసం ప్రతిపాదనలు పంపించామని మంజూరు రాగానే పనులు ప్రారంభిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అమూల్య తెలిపారు. మండల పరిధిలోని చెరువు, కుంటలు నిండి అలుగులు పారుతున్నాయని, మండల కేంద్రం సమీపంలో గల కోనాయిపల్లి చెరువు తూమును కొందరు రైతులు ధ్వంసం చేస్తున్నారని గ్రామస్తులు చర్యలు తీసుకోవాలని ఐబీ ఏఈ కోరారు. ముదెల్లి చెరువులో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తున్నారని, మిషన్ కాకతీయ పనులు ఇంతవరకు ప్రారంభించలేదన్నారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ చందానాయక్, ఎంపీడీవో సాయాగౌడ్, తహసీల్దార్ ఎస్వీ లక్ష్మణ్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వజీర్ యశోదాబాయి

సీపీఎస్ ఉద్యోగుల సామూహిక సెలవు

ఎల్లారెడ్డి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెడుతున్నట్లు మండలంలోని ఉపాధ్యాయులు బుధవారం ఎంఈవో వెంకటేశంకు సామూహిక సెలవు పత్రాన్ని అందజేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు పెట్టి నిరసన తెలపనున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డి: ఎంఈవోకు వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

సెప్టెంబర్ 1న నిర్వహించనున్న సామూహిక సెలవుకు సంబంధించిన వాల్‌పోస్టర్లను టీఎన్జీవోస్ నాయకులు బుధవారం ఎల్లారెడ్డిలోని సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎన్‌జీవో సంఘం నాయకులు వెంకటేశం, ముఖీద్, సంతోష్ తదితరులు ఉన్నారు.

సామూహిక సెలవు పోస్టర్ల ఆవిష్కరణ

సదాశివనగర్: పాత పెన్షన్ విధానం అమలు కోసం సెప్టెంబర్ 1న నిర్వహించనున్న సామూహిక సెలవు పోస్టర్లను బుధవారం వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దేవుల, టీటీఎఫ్ మండలాధ్యక్షుడు చింతల లింగం, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా బాధ్యులు పుల్యా నాయక్, బాలయ్య, టీఎస్‌టీటీఎఫ్ సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ సింగ్ రాథోడ్ పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న సామూహిక సెలవు

లింగంపేట: సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెడుతున్నట్లు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఎంఈవోకు, సంబంధిత హెచ్‌ఎంలకు సెలవు పత్రాలు అందజేశారు.

ఘనంగా బలరాముడి జయంతి

తాడ్వాయి: మండల కేంద్రంలో బలరాముని జయంతిని బుధవారం కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బలరాముడి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. మిఠాయిలు, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కిసాన్ సంఘ్ మండలాధ్యక్షుడు బాలకిషన్ రావు, జిల్లా కార్యదర్శి విఠల్ రెడ్డి, ప్రతినిధులు రాఘవరెడ్డి, మహిపాల్ రెడ్డి, శంకర్‌రావు, ప్రతాప్ రెడ్డి, భాస్కర్‌రావు పాల్గొన్నారు.



బలరాముడి జయంతి వేడుకలను నిర్వహిస్తున్న రైతులు

కేసీఆర్ రైతు బాంధవుడు

సదాశివనగర్: సీఎం కేసీఆర్ రైతు బాంధవుడని వైస్ ఎంపీపీ రూపేందర్‌రెడ్డి అన్నారు. పద్మాజివాడి చౌరస్తా వద్ద బుధవారం టీఆర్‌ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు కె.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు రీ డిజైన్ చేయడం వల్ల మెట్టప్రాంతమైన సదాశివనగర్ మండలం అభివృద్ధిని సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగారెడ్డి, ఉప సర్పంచ్ ఎల్లాగౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఎల్పీ రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భూంరెడ్డి, బంజ శివకుమార్ పాల్గొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

పెస్టిసైడ్స్ దుకాణాల తనిఖీ

సదాశివనగర్: మండల కేంద్రంతో పాటు పద్మాజివాడి చౌరస్తాలో గల పురుగుమందుల దుకాణాలను బుధవారం ఏవో నదీం ఉద్దీన్ తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన పురుగు మందులను అందించాలన్నారు. పంటలకు సోకుతున్న పలురకాల వ్యాధుల గురించి కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, దుకాణ నిర్వాహకులు ధర్మారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

సదాశివనగర్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తోందని జెడ్పీటీసీ సభ్యుడు రాజేశ్వర్ రావు సూచించారు. బుధవారం భూంపల్లిలో గల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగేశ్వర్, వార్డుసభ్యుడు కిషన్‌రావు, భాస్కర్, రమేశ్, అజ్మీర్, ఉపాధ్యాయులు సత్యనారాయణ పాల్గొన్నారు.



దుస్తులను పంపిణీ చేస్తున్న రాజేశ్వర్‌రావు

కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం చేయవద్దు

సదాశివనగర్: అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం చేయవద్దని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాధురి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు.

గ్రామ సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలి

సదాశివనగర్: గ్రామ సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలని ఏపీడీవో మోహన్‌రావు పేర్కొన్నారు. బుధవారం సదాశివనగర్ మండల సమాఖ్య కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సంఘాలు ముందంజలో ఉండాలంటే సంఘంలోని సభ్యులు ఐక్యంగా ఉండాలన్నారు. పుస్తక నిర్వహణతీరుపై కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం సాయిలు, మండల సమాఖ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

వెంకటేశం

ఈవోపీఆర్డీ, లింగంపేట



అంశం : జీపీల్లో పన్ను వసూలు

లింగంపేట:

- మండలంలో ఎన్ని గ్రామ పంచాయతీలు ఉన్నాయి?
- మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.
- 16 గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో ఇంటి పన్నులు ఎన్ని బకాయిలు ఉన్నాయి? వసూలైనవి ఎన్ని?
- రూ. 59లక్షల 02వేల 945 బకాయిలకు గాను రూ. 47లక్షల 3వేల 407 వసూలయ్యాయి.
- మండలంలోని గ్రామాల్లో ఎన్ని నల్లాలు ఉన్నాయి? నీటి పన్నులు ఎన్ని బకాయిలు ఉన్నాయి?
- మండలంలోని గ్రామాల్లో 3150 నల్లాలు ఉన్నాయి. వాటిలో రూ. 10లక్షల 08వేల బకాయిలకు గాను, రూ. 3లక్షల 36వేలు వసూలయ్యాయి.
- పన్నుల వసూలుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
- పన్నుల వసూలు కోసం స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నాం.
- మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు 14వ ఆర్థిక సంఘం నిధులు ఎన్ని వచ్చాయి? ఇప్పటి వరకు ఎంత ఖర్చు చేశారు?
- మండలంలోని 16 జీపీలకు గాను రూ. 99లక్షల నిధులు వచ్చాయి. ఇప్పటి వరకు రూ. 35లక్షలు ఖర్చు చేశాం.

కొత్త మండలాల్లో పాత సమస్యలే..



నిజామాబాద్ జిల్లాలో ఏర్పడిన కొత్త మండలాలు 8

కామారెడ్డి జిల్లాలో.. 5

- ఏర్పాటై 11 నెలలవుతున్నా సౌకర్యాలు అంతంతే
- విభజన పూర్తయినా ఏర్పాటు కాని విద్యాశాఖ, ఐకేపీ కార్యాలయాలు
- పోలీసు, రెవెన్యూ కార్యాలయాల్లో సిబ్బంది కొరత
- పాత మండలాలకు పరుగులు తీస్తున్న ప్రజలు, అధికారులు

కొత్తగా ఏర్పాటైన మండలాల్లో పాలన పడకేసింది. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అధికారుల కొరతతో నీరుగారుతోంది. గతేడాది అక్టోబర్ 11న జిల్లాల పునర్విభజనలో భాగంగా నిజామాబాద్ జిల్లాలో ఏర్గట్ల, మెండోరా, ముప్కాల్, ఇందల్వాయి, మోపాల్, రుద్రూర్, నిజామాబాద్ ఉత్తర, దక్షిణ మండలాలు ఏర్పడగా, కామారెడ్డి జిల్లాలో రాజంపేట్, రామారెడ్డి, పెద్దకొడప్‌గల్, నస్రుల్లాబాద్, బీబీపేట్ మండలాలు ఏర్పడ్డాయి. అయితే కొత్తగా ఏర్పడిన మండలాల్లో పూర్తిస్థాయిలో పోస్టులను భర్తీ చేయకపోవడంతో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో అధికార యంత్రాంగం ఇబ్బందులను ఎదుర్కొంటోంది.

లక్షా 50వేల మందికి ఇద్దరు వీఆర్వోలు..!



ఇందూరు(నిజామాబాద్ అర్బన్) : నగరంలో కొత్తగా ఉత్తర మండలం (కంఠేశ్వర్) ఏర్పడి ఏడాది కావస్తున్నా ఇంకా పాత సమస్యలే వేధిస్తున్నాయి. రెగ్యులర్ తహసీల్దార్ లేకపోవడంతో ఇన్‌చార్జి పాలనతోనే కొనసాగుతోంది. కార్యాలయంలో సిబ్బంది కొరత కూడా ఉండడంతో ఉన్న సిబ్బందిపై పని భారం పడుతోంది. ఉత్తర మండల తహసీల్ పరిధిలో మొత్తం 25 డివిజన్‌లుండగా, ఈ డివిజన్‌ల పరిధిలో లక్షా 53వేల మందికి ఇద్దరు వీఆర్వోలు మాత్రమే ఉన్నారు. దీంతో కుల ధ్రువీకరణ పత్రాలు, భూముల సర్వే, కల్యాణలక్ష్మి దరఖాస్తుల విచారణ, తదితర పనులన్నీ వీరే చేస్తుండడంతో పనిఒత్తిడి పెరిగి, సకాలంలో పనులు పూర్తి కావడం లేదు. వాస్తవానికి మూడు వీఆర్వో పోస్టులు మంజూరు కాగా ప్రస్తుతం ఇద్దరు పని చేస్తున్నారు. కంప్యూటర్ ఆపరేటర్ లేకపోవడంతో వీఆర్ఏలు ఆ విధులను నిర్వహిస్తున్నారు. వీఆర్ఏల కొరత కూడా ఉంది. దక్షిణ మండల తహసీల్ కార్యాలయంలో 30 మంది వీఆర్ఏలు ఉండగా, ఉత్తర మండలంలో ఏడుగురు మాత్రమే ఉన్నారు. జూనియర్, సీనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

రెగ్యులర్ తహసీల్దార్ లేక..

గతంలో ఉత్తర మండల తహసీల్దార్‌గా పనిచేసిన శ్రీనివాస్‌రావు బదిలీపై వెళ్లడంతో మూడునెలలుగా నిజామాబాద్ రూరల్ మండల తహసీల్దార్ సుదర్శన్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. రెగ్యులర్ తహసీల్దార్ లేకపోవడంతో తహసీల్దార్‌ను కలిసేందుకు ప్రజలు, కార్యాలయ సిబ్బంది నిజామాబాద్ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరో పక్క కార్యాలయంలో సిబ్బంది కొతర, వీఆర్ఏల కొరత ఉన్నప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రస్తుత ఇన్‌చార్జి తహసీల్దార్ చెప్పడం గమనార్హం.

రామారెడ్డిలో వేధిస్తోన్న సిబ్బంది కొరత



రామారెడ్డి(ఎల్లారెడ్డి) : రామారెడ్డి మండల రెవెన్యూ కార్యాలయాన్ని తాత్కాలికంగా సొసైటీ భవనంలో ఏర్పాటు చేయగా, సదాశివనగర్ తహసీల్దార్ అమీన్‌సింగ్ ఆరునెలల పాటు ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టారు. రెండునెలల క్రితం రామారెడ్డి రెగ్యులర్ తహసీల్దార్‌గా ప్రతాప్‌రెడ్డిని నియమించినా.. పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించలేదు. రామారెడ్డి రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, సీనియర్ అసిస్టెంట్, తాత్కాలిక కంప్యూటర్ ఆపరేటర్ మాత్రమే ఉన్నారు. గిర్దావర్, సర్వేయర్, జూనియర్ అసిస్టెంట్, అటెండర్, కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంతేగాకుండా పాత రాజంపేట,రామారెడ్డి,బీబీపేట,నస్రుల్లాబాద్,పెద్ద కొడప్‌గల్ మండలాల్లో రెవెన్యూ, పోలీసు శాఖల్లో అధికారుల కొరత, వసతుల లేమి వేధిసోంది. దీనికి తోడు మండలశాఖలో కీలకమైన మండల అభివృద్ధి శాఖను పాత మండలంలోనే కొనసాగిస్తుండడంతో ప్రజలు పాత మండలం వైపు పరుగులు తీస్తున్నారు.

అధికారులను నియమించాలి..



రామారెడ్డి రెవెన్యూ కార్యాలయంలో పూర్తిస్థాయిలో అధికారులు లేకపోవడంతో ఇబ్బందిగా ఉంది. ప్రభుత్వం అధికారులను నియమించాలి.

– బండి ప్రవీణ్, మద్దికుంట

సేవలు అందడం లేదు..



రామారెడ్డిని మండలకేంద్రం చేయడం సంతోషకరం. అలాగే తగినంత మంది అధికారులను కూడా నియమిస్తే సమస్యలు తీరుతాయి. అధికారుల కొరతతో సేవలు అందడం లేదు.

– నామాల గంగాధర్, రామారెడ్డి

మోర్తాడ్(బాల్కొండ): కొత్త మండలాలు ఏర్పాటై 11 నెలలు గడిచినా సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం విఫలమైంది. జిల్లాలు, రెవెన్యూ డివిజన్‌లు, మండలాల పునర్విభజనతో జిల్లా పరిషత్, మండల పరిషత్‌లు మినహా మిగతా అన్ని ప్రభుత్వ శాఖల విభజన పూర్తయింది. అయితే పునర్విభజన అనంతరం చేపట్టాల్సిన కార్యక్రమాలను ప్రభుత్వం సక్రమంగా నిర్వహించకపోవడంతో ప్రజలకు సౌకర్యాలు మెరుగుపడలేదు. కొత్త మండలాల్లో ఏర్పడిన కార్యాలయాల్లోనూ సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించకపోవడంతో సమస్యలు సకాలంలో పరిష్కారానికి నోచుకోవడం లేదు.

పథకాల అమలులో రెవెన్యూ అధికారులే కీలకం

ప్రభుత్వం ప్రవేశపెట్టిన, పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే రెవెన్యూ అధికారులదే కీలకపాత్ర. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తుల పరిశీలన, లబ్ధిదారుల విచారణ, రైతు సమగ్ర సర్వే, హరితహారం, గ్రామాల్లో భూ సమస్యల ఫిర్యాదులు.. ఇలా ఎన్నో బాధ్యతలు రెవెన్యూ సిబ్బంది పై ఉంటుంది. ఇవేకాకుండా ప్రజావాణి ఫిర్యాదులు, అధికారులతో సమీక్షలతో ఈ శాఖ ఉద్యోగులు నిత్యం బిజీగా ఉంటారు.

రెవెన్యూ సేవలు అంతంతే..

కొత్త మండలాలను ఏర్పాటు చేయడంతోనే రెవెన్యూ శాఖను పూర్తిగా విభజించారు. ప్రతి కొత్త మండలంలో తహసీల్దార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, ఇద్దరు అటెండర్లు ఉండాలి. తహసీల్దార్ పోస్టులను భర్తీ చేయగా, డిప్యూటీ తహసీల్దార్ పోస్టులను భర్తీ చేయలేదు. కాగా కొన్ని మండలాల్లో సీనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేసి సీనియర్ అసిస్టెంట్‌లకే రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాధ్యతలను అప్పగించారు. మరికొన్ని మండలాల్లో జూనియర్ అసిస్టెంట్ పోస్టులనే భర్తీ చేసి వారితోనే అన్ని పనులు చేయిస్తున్నారు. ప్రత్యేకంగా ఎంఆర్ఐ పోస్టులను భర్తీ చేయలేదు. అలాగే కొత్త మండలాల్లో కంప్యూటర్ ఆపరేటర్‌లను నియమించలేదు. కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వీఆర్ఏతోనే పనులు చేయిస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయాలకు బీఎస్ఎన్ఎల్ బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం కల్పించకపోవడంతో డాటా కార్డులను ఉపయోగిస్తున్నారు. ఒక్కో సందర్భంలో ఆన్‌లైన్ సేవలు సక్రమంగా అందకపోవడంతో అత్యవసర పనుల కోసం పాత మండలాలకు వచ్చి పనులు చేసుకుంటున్నారు. వీడియో కాన్ఫరెన్స్ కోసం కూడా పాత మండలాల కార్యాలయాలకే వస్తున్నారు.

అనివార్యంగా 3 మండలాల్లో పీహెచ్‌సీల ఏర్పాటు

ప్రతి మండలానికి లేదా 30వేల నుంచి 50వేల జనాభా ఉన్న ప్రాంతానికి ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని గతంలోనే తీర్మానించారు. అయితే కొత్త మండలాలు ఏర్పడిన తరువాత పీహెచ్‌సీల ఏర్పాటు అంశం చర్చకు వచ్చినా.. రెండు జిల్లాల్లోని మూడు కొత్త మండలాలకే పీహెచ్‌సీల ఏర్పాటు అనివార్యంగా ఉంది. మండలాల ఆవిర్భావానికి ముందే మెండోరా, ఇందల్వాయి, రుద్రూర్, రాజంపేట్, రామారెడ్డి, బీబీపేట్, పెద్దకొడప్‌గల్ మండలాల్లో పీహెచ్‌సీలు కొనసాగుతున్నాయి. కాగా మోపాల్ మండలానికి సంబంధించి ముదక్‌పల్లి పీహెచ్‌సీ, నిజామాబాద్ దక్షిణ మండలానికి అర్బన్ పీహెచ్‌సీ, నిజామాబాద్ ఉత్తర మండలానికి బోర్గాం పీహెచ్‌సీలు ఉన్నాయి. ఏర్గట్ల, ముప్కాల్, నస్రూల్లాబాద్ మండలాలకు కొత్త పీహెచ్‌సీల ఏర్పాటు అనివార్యమైంది. ఏర్గట్ల మండల కేంద్రంలో పీహెచ్‌సీ కోసం భవనం నిర్మించారు. వైద్యులు, సిబ్బందిని కేటాయించాల్సి ఉంది.

దాతల సహకారంతోనే సామగ్రి..

కొత్త మండలాల్లో కార్యాలయాలకు ఫర్నిచర్‌ను ప్రభుత్వం కేటాయించకపోవడంతో వీడీసీలు, దాతల సహకారంతోనే కొత్త మండలాల్లో ప్రారంభమైన కార్యాలయాలకు ఫర్నిచర్‌ను కొనుగోలు చేశారు. కంప్యూటర్‌లు, ఇతర పరికరాలను మాత్రమే ప్రభుత్వం కొత్త మండలాలకు కేటాయించింది.

మహిళా సమాఖ్యలకు కార్యాలయం కరువు..

కొత్త మండలాల్లో మహిళా సమాఖ్యను ఏర్పాటు చేశారు. కానీ ఐకేపీ మండల కార్యాలయ నిర్వహణకు అద్దె భవనం కూడా ఇంకా తీసుకోలేదు. ఏపీఎం పోస్టులను భర్తీ చేయకపోవడంతో పాత మండలాల ఏపీఎంలే ఇన్‌చార్జీ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. సమావేశాల నిర్వహణకు స్థలం లేక ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు.

పీఎస్‌లలో సిబ్బంది కొరత..

కొత్త మండలాల్లో ఏర్పాటు చేసిన పోలీస్‌స్టేషన్‌లకు ఎస్ఐ పోస్టులను భర్తీ చేసినా కిందిస్థాయి సిబ్బందిని తగినంతగా నియమించలేదు. ఒక్కో స్టేషన్‌లో అన్ని విభాగాల్లో కలిపి 21 మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా, 11 మంది ఉద్యోగులే విధులు నిర్వహిస్తున్నారు. దీంతో ఏ ఒక్క ఉద్యోగికి విశ్రాంతి దొరకడం లేదు. ఏఎస్ఐ పోస్టులను భర్తీ చేయలేదు. హెడ్ కానిస్టేబుళ్లను ఇద్దరినే నియమించడంతో ఒక్కరు విధులు నిర్వహిస్తుండగా మరొకరు రిలీవర్‌గా ఉంటున్నారు. పాత పోలీస్‌స్టేషన్‌లలో మాత్రం 21 మంది సిబ్బంది ఉన్నారు. పాత స్టేషన్‌ల నుంచి ఒక్కో ఉద్యోగిని డిప్యూటేషన్‌పైనే కొత్త స్టేషన్‌లలో కొనసాగిస్తున్నారు. ఒక్క బీబీపేట్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ గతంలోనే ఏర్పాటు చేసింది కావడంతో అక్కడ సరిపడేంత సిబ్బంది ఉన్నారు. మిగిలిన అన్ని కొత్త మండలాలకు ఇబ్బందికర పరిస్థితులే ఉన్నాయి. అలాగే కొత్త పోలీసు స్టేషన్‌లకు వాహనాలను కూడా కేటాయించలేదు. దీంతో సిబ్బంది సొంత వాహనాలు, ఆటోలపైనే పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు.

ఏర్పాటు కాని ఎమ్మార్సీ కార్యాలయాలు..

సర్వశిక్షా అభియాన్ కింద 2017–18 విద్యా సంవత్సరానికి ఎమ్మార్సీ నిర్వహణ కోసం పాత, కొత్త మండలాలకు రూ.40 వేల చొప్పున గ్రాంటును కేటాయించారు. మండలాల ఆవిర్భావ సమయంలో ఎంఈవోలుగా కొంతమందికి అదనపు బాధ్యతలను అప్పగించినా.. సరైన మార్గదర్శకాలు లేక పాత మండలాల ఎంఈవోలే కొత్త మండలాల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎమ్మార్సీల ఏర్పాటుపై ఇంకా స్పష్టత రాలేదు.

ఇరిగేషన్‌కు ఇన్‌చార్జిలే దిక్కు

కొత్త మండలాల్లో నీటిపారుదల శాఖకు పాత మండలాల్లో పని చేస్తున్న ఏఈఈ, జేఈలకే ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించారు. కొత్త మండలాలకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించకపోవడంతో సెక్షన్ కార్యాలయం ఏర్పాటు కాలేదు. మిషన్ కాకతీయ పథకం కింద చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ తరుణంలో అన్ని మండలాలకు నీటిపారుదల శాఖ బాధ్యులు విధులు నిర్వర్తించాల్సి ఉంది.


తహసీల్ కార్యాలయంలోనే వ్యవసాయ శాఖ ఉద్యోగులు..

కొత్త మండలాలకు వ్యవసాయ శాఖ అధికారులను నియమించినా.. కార్యాలయం ఏర్పాటుకు విధి విధానాలను ఖరారు చేయకపోవడంతో తహసీల్దార్ కార్యాలయంలోనే వ్యవసాయ శాఖ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. కొత్త మండలాల్లో ఎక్కడ కూడా ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లోనే కార్యాలయాలను ఏర్పాటు చేశారు. వ్యవసాయ శాఖ అధికారులను కొత్త మండలాలకు నియమించినా కార్యాలయం నిర్వహణకు అద్దె భవనం తీసుకోవడం, ఫర్నిచర్ కేటాయింపు జరుపకపోవడంతో పరిస్థితి ఇబ్బందిగా ఉంది.

రైతులకు 'ఆన్‌లైన్' తిప్పలు

ఇందల్వాయి (నిజామాబాద్ రూరల్) : కొత్త మండలాలు ఏర్పడక ముందు ఒక్కో మండల పరిధిలో 20కి పైగా గ్రామాలు ఉండటంతో ప్రజలకు ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం జరిగేది. కొత్త మండలాలు ఏర్పడడంతో అన్నిరకాల సమస్యల పరిష్కారం త్వరితగతిన పూర్తవుతుందనుకున్న ప్రజలకు నిరాశే ఎదురవుతోంది. ముఖ్యంగా రెవెన్యు శాఖలో రైతులకు సంబంధించి భూవివరాల నమోదు ప్రక్రియ కీలకం. కొత్తగా ఏర్పడిన ఇందల్వాయి మండలంలో చాలా మంది రైతుల భూవివరాలు ఆన్‌లైన్లో నమోదు కాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాల నమోదు కోసం కొంతకాలం పాత మండలాల చుట్టూ తిరిగిన రైతులు ప్రస్తుతం కొత్త మం డలాల చుట్టూ తిరుగుతు న్నా రు. తమ భూముల వివరాలు పహణీలో ఉన్నా.. ఆన్‌లైన్లో లేకపోవడంతో ఆందోళన చెందుతున్నా రు. ఎకరానికి రూ.4వేల సాయంతోపాటు, దీర్ఘకాలిక రుణాలకు ఆన్‌లైన్లో నమోదైన 1బి పత్రాలు కీలకంగా మారాయి. అంతేగాకుండా ప్రభుత్వం అందించే రాయితీ డ్రిప్ పరికరాలు కూడా రైతుల భూవివరాలు ఆన్‌లైన్లో ఉంటే నే మంజూరు చేస్తామని ప్రకటించడంతో చాలా మంది రైతుల భూవివరాలు ఆన్‌లైన్లో లేకపోవడం తో ఆందోళనం చెందుతున్నారు. ఇప్పటికే ధర్పల్లి, డిచ్‌పల్లి మండలాల నుంచి రెవెన్యూ రికార్డులు ఇందల్వాయి మండలానికి చేరుకున్నా భూవివరాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ మొదలు కాలేదు. తహసీల్దార్ సంతకంతో కూడిన 1బి మాన్యువల్ రికార్డును అందించిన రెవెన్యూ సిబ్బంది ప్యూరిఫికేషన్ సమయంలో అవి కూడా ఇవ్వకపోవడంతో కొత్త రుణాలు అవసరమున్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

దరఖాస్తును తిరస్కరించారు..



– జీవన్ రెడ్డి, గన్నారం

నేను గతేడాది సూక్ష్మబిందు పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్నాను. అయితే నా భూమికి సంబంధించిన 1బి, పహణీ వివరాలు ఆన్‌లైన్లో లేవని అధికారులు నా దరఖాస్తును తిరస్కరించారు. దీంతో నాకు సూక్ష్మ బిందు పరికరాలు రావడం ఆలస్యమైంది. రెవెన్యూ అధికారులు రైతుల భూముల వివరాలను ఆన్‌లైన్లో నమోదు చేయాలి

బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదు..



– కుంట ఆశన్న, రైతు, నల్లవెల్లి

మా భూముల వివరాలు ఆన్‌లైన్లో నమోదు కాకపోవడంతో ప్రభుత్వం ఎరువుల కోసం రైతులకు ఇవ్వనున్న డబ్బులు వస్తాయో రావోనన్న అనుమానం ఉంది. ఆన్‌లైన్‌లో భూ వివరాలు లేకుంటే బ్యాంకుల్లో రుణాలు కూడా ఇవ్వడం లేదు. అధికారులు రైతుల భూముల వివరాలను ఆన్‌లైన్లో నమోదు చేస్తే బాగుంటుంది.

ఆన్‌లైన్ ప్రక్రియ మొదలు పెట్టాం..



– సుధాకర్ రావు, తహసీల్దార్, ఇందల్వాయి

మొన్నటి వరకు సరైన సిబ్బంది లేక, కొత్త మండలం కావటంతో భూముల వివరాలను ఆన్‌లైన్లో పొందుపర్చడం కుదర్లేదు. ఇప్పుడు సిబ్బంది కొరత లేదు. భూముల వివరాలను ఆన్‌లైన్లో నమోదు చేస్తున్నాం. రైతులు తమ పాస్‌బుక్కు, టైటిల్ డీడ్ జిరాక్సులు, పహణీ, ఆర్వోఆర్, ఆధార్‌కార్డు లాంటి ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి భూవివరాలను ఆన్‌లైన్లో నమోదు చేస్తాం.

అన్ని సౌకర్యాలను కల్పించాలి



– ఊషన్న, ఏర్గట్ల

కొత్త మండలాల్లో ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పించాలి. సౌకర్యాలు లేక ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదు. ప్రభుత్వం స్పందించాలి.

11 నెలలు గడచినా నిర్లక్ష్యమా...?



– నాగరాజుగౌడ్, ఏర్గట్ల


ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను దగ్గర చేయడం కోసమే కొత్త మండలాలను ఏర్పాటు చేశారు. కానీ సౌకర్యాలను కల్పించకపోవడంతో ప్రజలకు ఫలాలు అందడం లేదు.

సెట్టింగులు అదరహో..

సాక్షి, కామారెడ్డి : విభిన్న ఆకృతులతో, భారీ సెట్టింగులతో వినాయక మండపాలు ప్రజలను ఆకర్శిస్తున్నాయి. వినాయక నవరాత్రి ఉత్సవాలు ఏటా కామారెడ్డిలో ఘనంగా నిర్వహిస్తారు. గాంధీగంజ్‌లో ఆదిత్య యూత్ ఆధ్వర్యంలో బృందావనంను పోలిన సెట్టింగు ఏర్పాటు చేయగా, రైల్వేస్టేషన్‌లో యువజన సమాఖ్య వారు చార్‌మినార్ ఆకారంలో ఏర్పాటు చేశారు. తిలక్‌రోడ్డులో హిందూసేన ఆధ్వర్యంలో పేపర్ కప్పలతో సెట్టింగును రూపొందించారు.



రైల్వేస్టేషన్ ఆవరణలో చార్మినార్ సెట్టింగ్




తిలక్‌రోడ్డులో పేపర్ కప్పలతో ..




శాస్త్రీ ఆదర్శ సంఘం ఆధ్వర్యంలో..



వివేకానంద కాలనీలో..



కామారెడ్డి గాంధీ గంజ్‌లో ఆదిత్య యూత్ ఫెడరేషన్ మండపం..



ఆదిత్య యూత్ ఫెడరేషన్ మండపంలో సెట్టింగులు..



నాగిరెడ్డిపేటలో వినాయక మండపం..